జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 09 జూన్ 2025 | సంపుటి: 18 | సంచిక: 93 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:46 PM. దిన ఆనందాది యోగము : మిత్ర యోగము, ఫలితము: మిత్రుల వలన లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## లాస్ ఏంజెలెస్‌లో ఉద్రిక్తత

**ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ దాడులతో ఉద్రిక్తతలు**
**అల్లర్లను అణిచివేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరిక**
**2000 మంది సైనికుల మోహరింపు**

ఫెడరల్ ఇమ్మిగ్రేషన్ దాడుల కారణంగా గత కొన్ని రోజులుగా అట్టుడుకుతున్న లాస్ ఏంజెలెస్‌లో 'అల్లరి మూకలను అణిచివేస్తామని' అమెరికా అధ్యక్షుడు

మిగతా1 2లో..

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపప్రసాదం పంపిణీ

**ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్**

ఏటా మృగశిర కార్తె రోజు ప్రారంభించే చేపప్రసాదం పంపిణీ కార్యక్రమం హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బత్తిని కుటుంబం అస్తమా రోగులకు చేప ప్రసాదాన్ని అందించింది. దాదాపు 170 ఏండ్లకు పైబడి నిస్వార్థంగా

మిగతా 2లో..

## సామాజిక సమీకరణాల కూర్పే లక్ష్యంగా
# తెలంగాణ కేబినెట్

**కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం..**
**విస్తరణలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత**

- ఎస్సీ మాల, ఎస్సీ మాదిగ, బీసీల నుంచి కేబినెట్‌లోకి
- ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మణ్, వివేక్, శ్రీహరి
- ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ అభినందనలు




తెలంగాణ కేబినెట్‌లో ముగ్గురు మంత్రులు చేరారు. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ఆదివారం రాజ్‌భవన్‌లో మధ్యాహ్నం 12.19 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ, సీఎం రేవంత్ తన టీమ్‌ను విస్తరిస్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన మంత్రుల్లో లక్ష్మణ్, వివేక్, శ్రీహరి ఉన్నారు. ఈ ముగ్గురు ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు. ఇదిలా ఉండగా, తెలంగాణ కేబినెట్ విస్తరణలో సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యత కల్పించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎస్సీ మాల, ఎస్సీ మాదిగ,

మిగతా 2 లో..

## రాష్ట్ర మంత్రిగా మక్తల్ బిడ్డ వాకిటి శ్రీహరి

**బీసీ ముదిరాజ్ సామాజిక వర్గాని గుర్తించిన ప్రభుత్వం**
**మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**
**కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి**



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 08 (ప్రజా జ్యోతి):
రాష్ట్ర మంత్రిగా మక్తల్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం

మిగతా 2 లో..



## బండారు దత్తాత్రేయ
# ప్రజల మనిషి
## దత్తన్న అజాత శత్రువు..

**వాజ్ పేయికి ఉన్న గౌరవం ఆయన సొంతం**

- నా స్కూల్ బీజేపీ, టీడీపీలో కాలేజీ
- ఉద్యోగం రాహుల్ గాంధీ వద్ద చేస్తున్నా..
- రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు
- ఘనంగా బండారు దత్తాత్రేయ పుస్తకావిష్కరణ



హైదరాబాద్ లో శిల్పకళా వేదికలో.. గవర్నర్ బండారు దత్తాత్రేయ గారి.. "ప్రజల కథే.. నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో .. బండారు దత్తాత్రేయ సాధారణ కార్యకర్త నుంచి ఒక గవర్నర్ గా ఎదిగిన విధానం గురించి రేవంత్ రెడ్డి తనదైన స్టైల్ లో ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. బండారు దత్తాత్రేయ ప్రజల మనిషి, అజాత శత్రువు అనడంతో ఏమాత్రం సందేహంలేదన్నారు. దత్తన్నను అటల్ బీహారీ వాజ్ పేయ్ తో పోల్చారు. వాజ్ పేయ్ జీ అంటే ఏవిధంగా అందరు గౌరవిస్తారో.. దత్తన్నను కూడా పార్టీలకతీతంగా అందరు గౌరవిస్తారన్నారు. ఆయన ప్రతి ఏట నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నేతలు..

మిగతా 2 లో..

## ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా అల్కరాజ్!

**ఫ్రెంచ్ ఓపెన్ 2025 టైటిల్ సొంతం**
**వన్ జానిక్ సిన్నర్‌పై ఐదు సెట్ల థ్రిల్లర్‌లో విక్టరీ**

టెన్నిస్ అభిమానులకు కనుల పండుగలా సాగిన ఫ్రెంచ్ ఓపెన్ 2025 పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ చారిత్రక విజయాన్ని అందుకున్నాడు. ఆదివారం జరిగిన హెూరాహెూరీ తుది పోరులో వరల్డ్ నంబర్ వన్ ఆటగాడు జానిక్ సిన్నర్‌పై అల్కరాజ్ అద్భుతమైన పోరాట పటిమ కనబరిచి, ఐదు సెట్ల మారథాన్ మ్యాచ్‌లో గెలుపొందాడు. ఈ విజయంతో అల్కరాజ్ తన కెరీర్‌లో ఐదవ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను ముద్దాడాడు. టెన్నిస్ చరిత్రలో చిరస్మరణీయ ఫైనల్స్‌లో ఒకటిగా ఈ మ్యాచ్ నిలిచిపోతుందని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దాదాపు ఐదు గంటల 29 నిమిషాల పాటు సాగిన ఈ ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో 22 ఏళ్ల అల్కరాజ్, సిన్నర్‌పై 4-6, 6-7 (4-7), 6-4, 7-6 (7-3), 7-6 (10-2) తేడాతో విజయం సాధించాడు. ఓటమి అంచున నిలిచినప్పటికీ అల్కరాజ్ చూపిన పట్టుదల, నైపుణ్యం అసాధారణం. ముఖ్యంగా తొలి రెండు సెట్లు కోల్పోయిన తర్వాత కూడా అతను మానసిక స్థైర్యాన్ని కోల్పోకుండా ఆడిన తీరు ప్రశంసనీయం. ఈ మ్యాచ్‌కు ముందు, తొలి రెండు సెట్లు ఓడిపోయిన తర్వాత గ్రాండ్‌స్లామ్ మ్యాచ్ గెలవని (0-8 రికార్డు) అల్కరాజ్, ఈసారి ఆ రికార్డును తిరగరాశాడు. మరోవైపు, తొలి

మిగతా 12 లో..



## హైదరాబాద్‌కు చేరుకున్న ప్రభాకర్ రావు

- సిట్ విచారణకు హాజరయ్యే అవకాశం
- ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు ముమ్మరం

తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏ1, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఎట్టకేలకు హైదరాబాద్‌కు చేరుకున్నారు. అమెరికా నుంచి ఆదివారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. జూన్ 9న సిట్ ఎదుట విచారణకు

మిగతా 12 లో..




## మళ్లీ అగ్నిగుండంగా మారిన మణిపూర్

**రాజధాని ఇంఫాల్‌లో ఘర్షణలు**

మణిపూర్ మళ్లీ అగ్నిగుండంగా మారింది. గత కొన్నిరోజులుగా నివురు గప్పిన నిప్పులా ఉన్న మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. మైతీ తెగకు చెందిన నాయకుల అరెస్ట్‌తో రాజధాని ఇంఫాల్‌లో ఘర్షణ చోటు చేసుకుంది. అరెస్టులకు వ్యతిరేకంగా మైతేయ్ సముదాయం పెద్ద ఎత్తున నిరసనలకు దిగింది. గత సంవత్సరం చెలరేగిన జాతుల మధ్య రగిలిన ఘర్షణలు, హింసాయుత ఘటనల నుంచి రాష్ట్రం ఇంకా పూర్తిగా కోలుకోకముందే మళ్లీ మణిపూర్‌లో హింస రాజుకుంది. మైతీ తెగ రాడికల్ గ్రూప్ అరమ్‌బాయ్ తెన్గోల్-%ూా%కి చెందిన ప్రముఖ నాయకుడు కనన్ సింగ్ సహా ఐదుగురు నాయకులను అరెస్ట్ చేయడంతో రాజధాని ఇంఫాల్ హింసాత్మకంగా మారింది. మైతీ తెగ యువకులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. పలు ప్రాంతాల్లో టైర్లను తగులబెట్టి నిరసన తెలిపారు. నిరసనకారులు తమ నాయకులను వెంటనే విడుదల

మిగతా 2 లో..



## ముగిసిన ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్
# అంత్యక్రియలు

- నివాళులర్పించి కన్నీటిపర్యంతమైన కేసీఆర్
- పాడె మోసిన కేటీఆర్, హరీశ్ రావు



గుండెపోటుతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ కన్నుమూసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంతిమ సంస్కారాల్ని నిర్వహించారు. తుది వీడ్కోలుకు తరలివచ్చిన వివిధ పార్టీల నేతలు, బీఆర్ఎస్ కార్యకర్తలు నివాళులర్పించారు. ఎర్రవల్లి నుంచి మాదాపూర్‌లోని గోపినాథ్ నివాసానికి వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాగంటి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గోపినాథ్ భౌతికకాయాన్ని చూసి కన్నీరు పెట్టుకున్నారు. అక్కడే ఉన్న గోపినాథ్ కుమారుడిని దగ్గరకు తీసుకుని ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. గోపినాథ్ అకాల మరణం తీవ్రంగా కలిచివేసిందన్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మాగంటి మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మాగంటి మృతి పట్ల బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సంతాపం తెలిపారు.ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి సహా ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు మాగంటికి నివాళులర్పించారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత అంతిమయాత్రగా

మిగతా 12 లో..

## రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు

**మాస్కోపైనే డ్రోన్లతో వరుస దాడులు**
**రెండు విమానాశ్రయాల మూసివేత**

ఉక్రెయిన్ ఆదివారం ఏకంగా రష్యా రాజధాని మాస్కోపైనే డ్రోన్లతో దాడి చేసింది. ఈ కారణంగా నగరంలోని రెండు కీలక విమానాశ్రయాలను మూసివేయాల్సి వచ్చింది. భద్రత దృష్ట్యా వునుకోవో, డొమొడేడోవో విమానాశ్రయాల్లో విమానాలను నిలిపివేసినట్టు రష్యా పౌరవిమానయాన సంస్థ

మిగతా 12 లో..

## కాళేశ్వరంపై విచారణ..

**నేడు హాజరుకానున్న హరీష్ రావు**

**కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీపై న్యాయ విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట నీటిపారుదలశాఖ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

మిగతా 12 లో..

## ఉజ్వల యోజన ద్వారా అనేక ఇళ్లకు
# ఫ్రీ సిలిండర్స్

**మన నారీ శక్తి శక్తివంతం చేయడంపై దృష్టి**
**ముద్రా రుణాలు లక్షలాది మంది కలల సాకారం**
**మహిళా సాధికారతపై ప్రధాని మోదీ**



గత 11 సంవత్సరాలుగా.. దేశంలో మహిళల హెూదా, సాధికారతను దగ్గర నుంచి చూసింది. 2014లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో మొదలైన ఈ సంక్షేమ చర్యలు.. ఇప్పుడు యావత్ దేశమంతా ఉద్యమంగా, దేశాభివృద్ధి ప్రయాణంలో మహిళలను కేంద్రబిందువుగా ఉంచే విప్లవంగా మారింది. ఈ విధానం మహిళా అభివృద్ధి నుంచి మహిళా నేతృత్వంలోని అభివృద్ధిగా మారింది. మహిళలను లబ్ధిదారులుగా మాత్రమే కాకుండా, నాయకులుగా, ఆవిష్కర్తలుగా, నిర్ణయాధికారులుగా సాధికారత కల్పిస్తోంది. ఇదిలా ఉంటే మహిళా సాధికారతపై ప్రధాని మోదీ తాజాగా ట్వీట్ చేశారు. 'గత 11 సంవత్సరాలుగా, ఎన్డీఏ ప్రభుత్వం మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని పునర్నిర్వచించింది. స్వచ్ఛ భారత్ ద్వారా గౌరవాన్ని నిర్ధారించడం నుంచి జన్‌ధన్ ఖాతాల ద్వారా ఆర్థిక చేరిక వరకు వివిధ

మిగతా 12 లో..

# సంపాదకీయం

## జ్ఞానోదయం కలగడం లేదు

ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నా....ప్రయోజనాలు, విధ్వంసాల గురించి చర్చించుకుంటున్నా మార్పు మాత్రం కానరావడం లేదు. ఈ భూమి ఏమైతే మనకేంటి అన్న ధోరణిలో పాలకులు, ప్రజలు ఉన్నారు. ప్రకృతికి మనిషే ప్రథమ శత్రువుగా మారాడు. అదే మనలను విధ్వంసం చేస్తోంది. రకరకాల జబ్బులకు కారణమవుతోంది. అయినా మనలను మనం సంస్కరించుకోలేక పోతున్నాం. దుష్పరిణామాలపై మేల్కోవడం లేదు. సంస్కరించుకుని పయనించలేక పోతున్నాం. ఏటా జూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఉపన్యాసాలు ఇవ్వడం,మొక్కలు నాటడంతో పని పూర్తి చేస్తున్నారు. కానీ కార్యాచరణ కానరావడం లేదు. ప్రధానంగా ప్లాస్టిక్ భూతం కలిగిస్తున్న దుష్ఫలితాలపై చర్చించడం లేదు. ప్లాస్టిక్ మన జీవితంలో భగంగా మారింది. దానిని బయటపడేయంతో చేతులు దులుపుకుంటున్నాం. చెట్లను పూర్తిగా నరికేశాం. అసలు అడవులను పూర్తిగా నిర్మూలించాం. కొండలను పిండి చేసి వాటి మనుగడ లేకుండా చేస్తున్నాం. పశువులను కూడా బతకనీయ కుండా మనం ఆహారంగా తీసుకుంటున్నాం. అడవుల నరికివేత వల్ల జంతువులు పూర్తిగా తగ్గిపోయాయి. కొతులు గ్రామాలపై పడి ప్రజలను రక్కుతున్నాయి. పంటలను నాశనం చేస్తున్నాయి. పంటల కోసం విపరీతంగా రసాయన ఎరువులు వాడేస్తున్నాం. ఇవన్నీ మనకు క్యాన్సర్ లాంటి జబ్బులకు కారణం అవుతున్నాయి. ఇవన్నీ తెలిసీ జరుగుతున్న అతిపెద్ద పొరపాట్లు. అయినా మనకు జ్ఞానోదయం కలగడం లేదు. యూరోప్ దేశాల్లో ప్రకృతి పరిరిక్షణకు ప్రాధాన్యం ఇస్తుంటే మనం మాత్రం విధ్వంసం సృష్టిస్తున్నాం. నదులను, చెరువులను మింగేస్తున్నాం. భారీ వర్షాలుకురిసినప్పుడు ఊళ్లకు ఊళ్లు కొట్టుకు పోయాక కానీ మనకు తెలిసి రావడం లేదు. గతేడాది బుడమేరు, ఖమ్మం ఘటనలు ఇంకా మన కళ్లముందే కదలాడుతున్నాయి. ఏటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పడంలేదు. ఉత్తరాదిలో ముఖ్యంగా అసోం తదితరరాష్ట్రాల్లో అప్పుడే వరదలు మొదలయ్యాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో ప్రజలు మృత్యువాత పడ్డారు. వరదనీరు సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. ఏటా కృష్ణా,గోదావరి జలాలు సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఎపి, తెలంగాణలో పలుప్రాంతాలతో పాటు ఉత్తరాదిలో వరదలు ముంచెత్తడం ఆనవాయితీగా మారింది. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగి పోతున్నా మేల్కోవడం లేదు. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోయింది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచెరువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేస్తున్నా పట్టించుకోవడం లేదు. ప్రత్యామ్నాయ ప్రణాళికలు లేవు. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. భారీ వర్షాలు, వరదల వలన కలిగే నష్టాలు విషాదకరం. నదీ ప్రవాహాలను సమర్ధవంతంగా నియంత్రించి నీటిని ఒడిసిపట్టే బదులు పర్యావరణ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘించి వరదనీటి ప్రవాహాలు అదుపు తప్పేందుకు కారణభూతమవుతోంది. దీర్ఘకాలంలో పర్యావరణానికి చేటు కలిగిస్తున్న మానవ తప్పిదాలు ఊహించని ఉత్పాతాలకు కారణం కావడం మిక్కిలి ఆందోళనకరం. పర్యావరణ, సంస్కృతి, జీవ వైవిధ్యాల పరంగా ప్రాశస్త్యం కలిగిన పశ్చిమ కనుమలు రానురాను ప్రమాద భరితంగా తయారవడానికి దోపిడీతో కూడిన మానవ తప్పిదాలే కారణమని పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నారు. గనుల,క్వారీల తవ్వకాలు,అడవుల విధ్వంసం, పట్టణీకరణ, అటవీ భూములను అటవేతర పనులకు మార్పు చేయడం, నదులు, నదీ ప్రవాహ ప్రాంతాలకు అడ్డంగా పక్కా నిర్మాణాల వంటివి పశ్చిమ కనుమలను విధ్వంసం చేస్తున్నాయి. కేరళ, తమిళనాడు, గోవా, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్ పశ్చిమ కనుమల్లో భాగం. గతేడాది నాటి కేరళ మహోగ్ర వరదలతో సహా ప్రస్తుత జలవిపత్తుల వరకు అన్నీ పడమటి కనుమల్లోనే సంభవిస్తుండటాన్ని బట్టి చూస్తే పర్యావరణవేత్తల ఆందోళనలు వాస్తవిక రూపం దాల్చుతున్నాయని భావించాల్సి ఉంటుంది. 2013లో ఉత్తరాఖండ్‌ను అకస్మిక వరదలు ముంచెత్తినప్పుడు నదులపై ఇబ్బడిముబ్బడిగా నెలకొల్పిన జల విద్యుత్ ప్రాజెక్టులు నదుల ప్రవాహాన్ని ఆటంకపర్చి చుట్టుపక్కనున్న ప్రాంతాలను ముంచెత్తాయని కనుగొన్నారు. కానీ నేటికీ ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలూ చేపట్టలేదు. మళ్లీ ఎప్పుడైనా వరదలొచ్చినప్పుడు మాత్రమే అలాంటి అక్రమాలు చర్చకొస్తాయి. ప్రభుత్వాలకు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం అబ్బినందున ప్రజలకు కష్టనష్టాలు తప్పట్లేదు. మొత్తంగా వరదలకు దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. భారీ వర్షాలు, వరదల ఉధృతికి కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్,బీహార్‌లు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నాయి. అత్యధిక వర్షపాతం నమోదయినా నీటి సంరక్షణపై పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో పాటు, అమలు చేయాలన్న లక్ష్యం కానరావడం లేదు. ఇటీవల ఆర్థిక నగరం ముంబయి ముంపునకు గురైంది. ఇవన్నీ పర్యావరణ విధ్వంసానికి కారణంగా చూడాలి. వీటిని నిరోధించేలా మన కార్యాచరణ ఉంటే తప్ప భవిష్యత్ ఉత్పాతాలను తట్టుకోలేమని పర్యావరణవేత్తలు ఆందోళన చెందుతున్నారు.

## మళ్లీ అగ్నిగుండంగా మారిన మణిపూర్

మొదటిపేజీ తరువాయి..



చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకుంటామంటూ కొందరు యువకులు పెట్రోల్ పోసుకుని బెదిరింపులకు దిగారు. ఆందోళనకారుల దాడుల్లో వాహనాలు ధ్వంసం అయ్యాయి. 2024 ఫిబ్రవరిలో పోలీస్ సూపరింటెండెంట్ మోయిరంగ్థెం అమిత్ ఇంటిపై దాడి, ఒక సీనియర్ పోలీస్ అధికారి కిడ్నాప్‌లో కనన్ సింగ్ ప్రధాన నిందితుడుగా ఉన్నాడు. ఆ సమయంలో కనన్ సింగ్ రాష్ట్ర పోలీస్ కమాండో యూనిట్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. విధుల్లో నిర్లక్ష్యం కారణంగా అప్పట్లో కనన్ సింగ్‌ను సస్పెండ్ చేశారు. ఆ తర్వాత కనన్ సింగ్ ఏటీలో నాయకుడిగా మారారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భద్రతా దళాలతో ఆందోళనకారులు ఘర్షణ పడ్డారు. ఖురాయ్ లామ్‌లాండ్ జిల్లాలో ఆందోళనకారులు ఓ బస్సును తగులబెట్టారు. క్వాకెయితెల్ ప్రాంతంలో కాల్పులు శబ్దం విన్పించింది. అయితే కాల్పులు ఎవరు జరిపారన్నది వెల్లడికాలేదు. అరెస్టయిన తమ నాయకుడిని రాష్ట్రం బయటకు తీసుకుపోతున్నారని భావించి ఇంఫాల్ ఎయిర్‌పోర్ట్ రోడ్‌పై పడుకుని బ్లాక్ చేశారు. ఆందోళనకారులపై భద్రతా దళాలు టియర్ గ్లాస్ షెల్ ప్రయోగించాయి. లాఠీ చార్జీలో ఒకరు చనిపోయారు.మణిపూర్‌లోని బిష్ణుపూర్ జిల్లాలో కర్ఫ్యూ విధించారు. ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, తౌబల్, కాక్చింగ్ జిల్లాల్లో 144 సెక్షన్ విధించి అదనపు బలగాలను మోహరించారు. ఆందోళనల నేపథ్యంలో ఈ ఐదు జిల్లాల్లో ఐదురోజులపాటు ఇంటర్నెట్ సేవలను నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందిప్రభుత్వం. మరోవైపు 10రోజుల పాటు బంద్ పాటించాలని అరమ్‌బాయ్ తెన్గోల్-%ూ% గ్రూప్ పిలుపునిచ్చింది.2023 మే నుంచి మణిపూర్‌లో మైతీలు, 'కుకి-జో' తెగల మధ్య చోటుచేసుకున్న హింసాయుత ఘటనల్లో 260 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలకు సంబంధించి కేసులో అరమ్‌బాయ్ తెన్గోల్-%ూ%కి చెందిన నేతలను అరెస్ట్ చేయడంతో మళ్లీ రాష్ట్రంలో హింస ప్రజ్వరిల్లింది. అరమ్‌బాయ్ తెన్గోల్-%ూ% గ్రూప్ మైతీ సంస్కృతి పరిరక్షణకోసం ఏర్పాటై అనంతరం రాడికల్ గ్రూప్‌గా మారింది. ఇటీవల ఈ గ్రూప్ గవర్నర్‌తో చర్చలు జరిపింది. కొంతమంది గ్రూప్ సభ్యులు ఆయుధాలు వీడి సరెండర్ అయ్యారు.మణిపూర్ అల్లర్లపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. రాష్ట్రం రెండేళ్లుగా హింసాయుతమైంది. ప్రజలు హింస, హత్య, అత్యాచారాలకు గురవుతున్నారు. ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. హింసాయుత ఘటనల్లో వందలాది చనిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. రాష్ట్రపతి పాలన సాగిస్తున్నప్పటికీ, మణిపూర్ లో శాంతి పునరుద్ధరించబడకపోవడానికి కారణం ఏమిటి? ప్రధాని మోదీ మణిపూర్‌ను ఎందుకు వెళ్లలేదు? దేశ ప్రజలకు శాంతి భద్రతలను నిర్ధారించడం ప్రధానమంత్రి బాధ్యత. దీని నుండి వెనక్కి తగ్గడం అంటే బాధ్యత నుండి తప్పుకోవడమే అని ట్వీట్ చేశారు.

## రాష్ట్ర మంత్రిగా మఖ్తల్ బిడ్డ వాకిటి శ్రీహరి

మొదటిపేజీ తరువాయి..

చేశారు. ఆదివారం మధ్యాహ్నం రాజ్ భవన్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ డాక్టర్ వాకిటి శ్రీహరి చేత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన వాకిటి శ్రీహరి రాష్ట్రంలో బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధిష్టానం మంత్రివర్గం విస్తరణకు ముహూర్తం నిర్ణయించి వాయిదా వేస్తూ వచ్చింది. ఎట్టకేలకు ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. మఖ్తల్ నియోజకవర్గ నుండి ఇప్పటివరకు రాష్ట్ర క్యాబినెట్లో ముగ్గురు ప్రాతినిధ్యం వహించినట్లు అయింది. మొదట కళ్యాణి రామచంద్రరావు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రిగా పనిచేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఎల్కోటి ఎల్లారెడ్డి మార్కెటింగ్ శాఖ మంత్రిగా పనిచేశారు. ముచ్చటగా మూడవసారి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం విశేషం మఖ్తల్ నియోజకవర్గం నుండి ఇప్పటివరకు ముగ్గురు మంత్రులుగా పని చేయగా నియోజకవర్గ కేంద్రం మఖ్తల్ పట్టణం నుండి మొదటి వ్యక్తిగా వాకిటి రికార్డు సృష్టించారు. వాకిటి శ్రీహరి 2001 సంలో మఖ్తల్ సర్పంచ్ గా ఎన్నికయ్యారు. 1995 నుండి కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం ప్రారంభమై సుదీర్ఘంగా నేటికీ 30 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలోని కొనసాగుతూ ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు,పార్టీకి వీర విధేయులుగా పనిచేస్తూ ఏఐసిసి%డ% పిసిసి అగ్ర నాయకులకు నమ్మిన బంటుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు. 2006-2011 సంవత్సరంలో స్థానిక సంస్థల మండల పరిషత్ ఎన్నికల్లో దాసర్ పల్లి గ్రామం నుండి ఎంపిటిసి పరిధిలో పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో చరిత్రసృష్టించారు. 2014-2018 సంవత్సరంలో మఖ్తల్ మండలం నుండి స్థానిక సంస్థల ఎన్నికల్లో జెడ్పిటిసిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొంది తెలంగాణ రాష్ట్రంలో జడ్పిటిసి అభ్యర్థిగా అత్యధిక మెజార్టీ సాధించిన రికార్డు సృష్టించాడు. వీటన్నిటితో పోల్చుకుంటే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మఖ్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ వాకిటి శ్రీహరి పోటీ చేసి 74,917 ఓట్లు సాధించి సిట్టింగ్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి 17, 525 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించి తొలిసారి ఎమ్మెల్యే గెలుపొంది చరిత్ర సృష్టించారు. డాక్టర్ వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుండి మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతూ తనదైన శైలిలో దూసుకుపోతున్నాడు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులలో గెలుపొందిన ఎమ్మెల్యేలలో డాక్టర్ వాకటి శ్రీహరి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో చోటు కల్పించింది. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా సర్వత్ర హర్షం వ్యక్తం అవుతుంది.

మంత్రిగా వాకిటి శ్రీహరి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. జడ్పిటిసి జడ్పీ ఫ్లోర్ లీడర్ గా పనిచేసిన వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే గెలిచిన తొలిసారి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా గెలుపొందిన రోజున ఏ రకంగా ఉన్నానో జీవితకాలమంతా అదే విధంగా ఉంటానని ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులు అందుకున్నారు.

# బండారు దత్తాత్రేయ ప్రజల మనిషి

మొదటిపేజీ తరువాయి..

ఒకే వేదికమీదకు వచ్చేలా ఎన్నోఏళ్ల నుంచి దత్తన్న ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని.. తెలంగాణను




తీసుకుని రావడంతో అలయ్ బలయ్ ఎంతో కీలక పాత్ర పోషించిదన్నారు. ఆయన జీవితం ఒక తెరచిన పుస్తకం వంటిదన్నారు. ఎంత ఉన్నత స్థానంలో ఎదిగిన కూడా.. గల్లీలో పాన్ షాపు ఓపెనింగ్ కు కూడా దత్తన్న వెళ్తారని రేవంత్ అన్నాడు.జంటనగరాల్లో ఏదైన సమస్యలు వస్తే.. అప్పట్లో పీజేఆర్.. దత్తన్న లను ముందుగా ప్రజలు గుర్తు చేసుకుంటారన్నారు. అదేవిధంగా దత్తన్న జీవితంలో ఎన్ని పదవులు అధిష్టించిన ప్రజలకు మాత్రం దూరం కాలేదన్నారు. ఈ క్రమంలో దత్తన్న గతంలో ఎంపీగా ఉన్నప్పుడు.. టెలిఫోన్ లైన్ కోసం , రైల్వే, గ్యాస్ సిలిండర్, తిరుమలు దర్శనం కోసం ప్రత్యేకంగా ఇచ్చిన లెటర్లను గురించి రేవంత్ మాట్లాడారు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. వారికోసం తపిస్తున్న నేతల్లో బండారు దత్తాత్రేయ ముందు వరసలో ఉంటారని సీఎం రేవంత్ దత్తన్నతో ఉన్న అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ, ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఒడిషా గవర్నర్ హరిబాబు, త్రిపుర గవర్నర్ ఇంద్రాసేనా రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రులు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తన స్కూల్ బీజేపీ అని, కాలేజీ టీడీపీ అని, జాబ్ చేస్తుంది రాహుల్ గాంధీ దగ్గర అంటూ మాట్లాడిన మాటలు ప్రస్తుతం రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి

# సామాజిక సమీకరణాల కూర్పే లక్ష్యంగా తెలంగాణ కేబినెట్

మొదటిపేజీ తరువాయి..

బీసీ ముదిరాజ్ సామాజిక వర్గాల నుంచి కేబినెట్‌లోకి గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి చోటు కల్పించారు. వివేక్, లక్ష్మణ్ చేరికతో కేబినెట్‌లో దళిత మంత్రుల సంఖ్య నాలుగుకి చేరుతుంది. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఏడుగురు బీసీల్లో ముగ్గురికి మంత్రి పదవులు దక్కినట్లయింది. ఇక శాసన సభలో ఉప సభాపతి బాధ్యతలు రామచంద్రు నాయక్ స్వీకరించారు. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతోపాటు కేబినెట్‌లోకి వాకిటి శ్రీహరి కూడా చేరారు. ఎస్టీ లంబాడాలకు డిప్యూటీ స్పీకర్ పదవి లభిస్తోంది. డోర్నకల్ నుంచి తొలిసారి గెలిచిన రామచంద్రునాయక్‌కి డిప్యూటీ స్పీకర్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఎస్టీ ఆదివాసీ నుంచి ఇప్పటికే మంత్రిగా సీతక్క కేబినెట్‌లో ఉన్నారు. అయితే ఈసారి విస్తరణలో రెడ్లకు చోటు దక్కలేదు. కాగా తొలిసారి గెలిచిన ఆ ఎమ్మెల్యే ఆశలు ఫలించాయి. ఇన్నాళ్లు ఊరించిన అమాత్య పదవి ఎట్టకేలకు వరించింది. సామాజిక సమీకరణాలు కూర్పు నాటి సర్పంచ్‌ను కేబినెట్ మంత్రి వరించింది. తోటి ఎమ్మెల్యేలు, మంత్రులు కేబినెట్‌లో చోటు దక్కనుందని చెప్పినప్పటికీ, నెలల తరబడి ఎదురు చూపులు తప్పలేదు. ఏది ఏమైనా ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కడంతో ఆ ఎమ్మెల్యే ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. సామాజిక సమీకరణాల కూర్పే లక్ష్యంగా తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగుతోంది. కొత్తగా ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వాలని అధిష్టానం నిర్ణయించింది. అయితే ఇందులో బీసీ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కేబినెట్ బెర్త్ వరించింది. రాష్ట్రంలోనే బలమైన ముదిరాజ్ సామాజికవర్గం నుంచి గెలిచిన వాకిటి శ్రీహరి.. తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ తరపున ముదిరాజు సామాజికవర్గం నుంచి గెలిచిన ఒక్కగానొక్క ఎమ్మెల్యే కావడం ఆయనకు వరంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీసీల్లో ముదిరాజ్ సామాజికవర్గం చాలా బలంగా ఉంది. ఉమ్మడి పాలమూరు జిల్లాలో అయితే ప్రజాప్రతినిధుల విజయావకాశాలను డిసైడ్ చేసే స్థాయిలో ఉన్నారు. దీంతో ఆ సామాజిక వర్గానికి కేబినెట్‌లో చోటు కల్పించడం తప్పనిసరిగా మారింది.అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి కేబినెట్‌లో మంత్రి పదవి కోసం పెద్దగా ఆశలు పెట్టుకోలేదు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. కానీ విస్తరణలో మాత్రం మంత్రి పదవి కోసం భారీ ఆశలు పెట్టుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల వేళ మక్తల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచార సభ నిర్వహించిన సందర్భంగా ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే ముదిరాజ్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే శ్రీహరిని మంత్రిని చేస్తానని హామీ ఇచ్చారు. దీనికి తోడు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆశీస్సులు వాకిటి శ్రీహరికి మెండుగా ఉన్నాయి. మరోవైపు మంత్రివర్గంలో స్థానం దక్కడంపై ధర్మపురి కాంగ్రెస్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. ఆదివారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మంత్రివర్గంలో స్థానం దక్కడం సంతోషంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేశారు. ఇది జీవితంలో మరిచిపోలేని రోజుగా భావిస్తున్నానని.. తన లాంటి సామాన్య కార్యకర్తకు కేబినెట్‌లో అవకాశం ఇవ్వడం అదృష్టం అన్నారు. సీఎం రేవంత్ సారథ్యంలో అన్ని వర్గాలకు అవకాశాలు దక్కుతున్నాయని చెప్పారు.. మాదిగ సామాజికవర్గం తరపున కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అడ్లూరి లక్ష్మణ్. మరోవైపు కాంగ్రెస్ పార్టీ దిగ్గజ నేతల్లో కాకా వెంకటస్వామి కుమారుడు గడ్డం వివేక్ ఒకరు. మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఏడుసార్లు ఎంపీగా, మూడుసార్లు కేంద్ర మంత్రిగా పనిచేశారు వెంకటస్వామి. ఆయన కుమారుడు వివేక్ ప్రస్తుతం చెన్నూరు ఎమ్మెల్యేగా వివేక్ సేవలు అందిస్తున్నారు. %వీదీదీూ% చదివిన నేత విశాఖ ఇండస్ట్రీస్ ను స్థాపించారు. ఓ మీడియా సంస్థను ఆయన రన్ చేస్తున్నారు. 15వ లోక్‌సభలో మాజీ పార్లమెంటు సభ్యుడు . పెద్దపల్లి ఎంపీగా సేవలందించారు. బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేసి, హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కాలేజీ నుండి ఎం.బి.బి.ఎస్. డిగ్రీని పొందారు. ౖ జి. సరోజను వివాహం చేసుకున్నారు, వివేక్ కుమారుడు వంశీ కృష్ణ ఉన్నారు. వంశీ 2023లో వివేక్‌తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించారు. 2023లో మంచిర్యాల జిల్లా, చెన్నూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గతంలో పెద్దపల్లి నియోజకవర్గం నుండి 15వ లోక్‌సభకు (2009%-%2014) ఎన్నికయ్యారు. తన తండ్రి కాకా తర్వాత బొగ్గు, ఉక్కు కమిటీలలో పనిచేశారు. తెలంగాణ ప్రభుత్వానికి అంతర్రాష్ట్ర సంబంధాల కోసం మాజీ సలహాదారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు, ఆంధ్రప్రదేశ్ విభజన కోసం తన ఎంపీ పదవిని పదవిని త్యాగం చేసి. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిన నేత. ఇటీవలి విజయాలు: 2023 ఎన్నికల తర్వాత 15 రోజుల్లోనే సింగరేణి కాలరీస్‌లో స్థానిక ఉపాధికి ప్రాధాన్యత ఇవ్వడం కోసం ప్రయత్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగీకరించినట్లుగా తన ప్రచార వాగ్దానాన్ని నెరవేర్చారు.

విశాఖ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య, సామాజిక సేవ, సమాజ సాధికారత కోసం రూ.100 కోట్లకు పైగా వెచ్చించారు. వివేక్ సోదరుడు గెడ్డం వినోద్ ఎమ్మెల్యేగా ఉన్నారు. వివేక్ కాంగ్రెస్ నుంచి మొదలుపెట్టి బీఆర్ఎస్, బీజేపీలలో చేరి.. చివరికి 2023లో తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. చెన్నూరు ఎమ్మెల్యేగా నెగ్గిన ఆయన తెలంగాణ మంత్రివర్గంలో చోటు దక్కించుకున్నారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో తన కుటుంబం స్థాపించిన కళాశాలకు సహకారం అందిస్తున్నారు. ఏటా 5,000 మందికి పైగా నిరుపేద విద్యార్థులకు విరాళాలు లేకుండా విద్యను అందిస్తున్నారు. పూర్వ విద్యార్థులలో %ఖూూ, ఖూూ% అధికారులు, ఇతర ప్రముఖులు ఉన్నారు. 2024లో "మాలల సింహగర్జన సభ" నిర్వహించారు. దళితుల హక్కులు, రిజర్వేషన్లు, ఆత్మగౌరవం కోసం నినదించే విజయవంతమైన ర్యాలీ ఇది. లక్షలాది మంది మద్దతుదారులు హాజరై సామాజిక సమానత్వం పట్ల తమ నిబద్ధతను బలోపేతం చేశారు. వీ6 న్యూస్ తెలుగు ఛానల్ ద్వారా ఉద్యమ సమయంలో తెలంగాణ గొంతు వినిపించేలా చేశారు. ఆ తరువాత వెలుగు న్యూస్ డైలీ న్యూస్ పేపర్ 2018లో తీసుకొచ్చారు. 2017 లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితుడయ్యారు.



## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపప్రసాదం పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

చేపప్రసాదాన్ని పంపిణీ చేస్తున్న బత్తిని కుటుంబాన్ని పద్మశ్రీ అవార్డుకు సిఫారసు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చేపప్రసాదాన్ని తీసుకుంటే అస్తమా తగ్గిపోతుందని తరతరాలుగా ప్రజల ప్రగాఢ విశ్వాసం. అందులో భాగంగానే ఏటా మృగశిర కార్తె రోజున హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో బత్తిని సోదరులు ఈ చేప ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి పొన్నం, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఫిషరీస్



కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ హాజరై ప్రారంభించారు. ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. చేప ప్రసాదం కోసం వచ్చిన వారికోసం 42 క్యూలైన్లు ఏర్పాట్లు చేశారు. 13 కౌంటర్ల ద్వారా 2 రోజుల పాటు బత్తిని కుటుంబం చేపమందు పంపిణీ చేయనుంది. దేశ నలుమూలల నుంచి ప్రజలు వస్తారన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు కల్పించారు. 70 సీసీ కెమెరాలతో నిరంతర నిఘాను అధికారులు ఏర్పాటు చేశారు. చేపప్రసాదం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం లక్ష చేపపిల్లలను సిద్ధం చేసింది. ప్రజల రావడానికి అనుకూలంగా రవాణా సౌకర్యాలను కల్పించింది.గతంలో తనకు అస్తమా ఉండేదని చేపప్రసాదాన్ని తీసుకోవడం వల్ల ఆ సమస్యకు స్వస్తి పలికానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బత్తిని కుటుంబం చేపప్రసాదాన్ని అందించింది. నిస్వార్థంగా బత్తిని కుటుంబం చేస్తున్న సేవకు పద్మశ్రీ గుర్తింపునకు సైతం రాష్ట్ర ప్రభుత్వం తరఫున సిఫారసు చేస్తామని మంత్రి పొన్నం అన్నారు. చేప ప్రసాదం పంపిణీలో అపశ్రుతి చోటు చేసుకుంది. ప్రసాదం తీసుకునేందుకు క్యూలైన్‌లో నిలబడిన మెదక్ జిల్లాకు చెందిన ఓ వృద్ధుడు గుండెపోటుతో మృతి చెందాడు.

## లాస్ ఏంజెలెస్‌లో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. అయితే, కాలిఫోర్నియా నేషనల్ గార్డ్‌ను ఫెడరల్ ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవడం, నగరానికి 2,000 మంది సైనికులను పంపడం హింసను ప్రేరేపించడానికి పన్నిన రాజకీయ స్టంట్ అని కాలిఫోర్నియా గవర్నర్ గేవిన్ న్యూసమ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు."కాలిఫోర్నియా గవర్నర్ గేవిన్ న్యూస్కమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్‌కు తమ పనులు చేతకాకపోతే అప్పుడు ఫెడరల్ ప్రభుత్వం రంగంలోకి దిగి అల్లర్లు, దోపిడీదారుల సమస్యను పరిష్కరించాల్సిన విధంగా పరిష్కరిస్తుంది!" అని ట్రంప్ హెచ్చరించారు. దీనిపై గవర్నర్ న్యూసమ్ కూడా అంతే తీవ్రంగా స్పందించారు. ఫెడరల్ ప్రభుత్వం కాలిఫోర్నియా నేషనల్ గార్డ్‌ను తమ నియంత్రణలోకి తీసుకుని, 2,000 మంది సైనికులను లాస్ ఏంజెలెస్‌లో మోహరించడం ప్రమాదకరమని, రాజకీయ ప్రేరేపిత చర్య అని ఆరోపించారు. "క్షేత్రస్థాయిలో పోలీసుల కొరత లేకపోయినా ఫెడరల్ ప్రభుత్వం ఇలా చేయడం కేవలం ప్రదర్శన కోసమే. వారికి ఆ అవకాశం ఇవ్వకండి. హింసను ఎప్పుడూ ఆశ్రయించవద్దు. శాంతియుతంగా మీ గళం వినిపించండి" అని న్యూసమ్ 'ఎక్స్' ద్వారా ప్రజలకు పిలుపునిచ్చారు.ఫెడరల్ ప్రభుత్వ చర్య ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టేలా ఉందని, ఇది ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేస్తుందని గవర్నర్ న్యూసమ్ అంతకుముందు హెచ్చరించారు. "లాస్ ఏంజెలెస్ అధికారులకు అవసరమైన వెంటనే పోలీసు



సహాయం అందుబాటులో ఉంది. మేము నగరం, కౌంటీ అధికారులతో నిరంతర సమన్వయంతో ఉన్నాం. ప్రస్తుతం తీర్చలేని అవసరం ఏదీ లేదు. నేషనల్ గార్డ్ ఇప్పటివరకు లాస్ ఏంజెలెస్‌కు అద్భుతంగా సేవలు అందించింది. ఇది తప్పుడు చర్య, ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.దేశవ్యాప్తంగా ఫెడరల్ ప్రభుత్వం అస్తవ్యస్తంగా ఇమిగ్రేషన్ తనిఖీలు నిర్వహిస్తోందని, ఈ నేపథ్యంలో లాస్ ఏంజెలెస్ హైవేలపై శాంతి భద్రతలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు సీహెచ్‌పీ (కాలిఫోర్నియా హైవే పెట్రోల్) బలగాలను మోహరిస్తోందని న్యూసమ్ తెలిపారు. "ఫెడరల్ ఇమిగ్రేషన్ దాడులకు సాయం చేయడం వారి పని కాదు. ఫెడరల్ ప్రభుత్వం ఉద్రిక్తతలను పెంచడానికి గందరగోళాన్ని సృష్టిస్తోంది. ఏ నాగరిక దేశం ఇలా ప్రవర్తించదు" అని ఆయన విమర్శించారు.లాస్ ఏంజెలెస్‌లోని అనేక ప్రాంతాల్లో పత్రాలు లేని నివాసితులను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున చేపట్టిన ఇమిగ్రేషన్ దాడులకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ దాడులు జాతి వివక్షతో కూడుకున్నవని, అనవసరంగా దూకుడుగా వ్యవహరిస్తున్నారని పౌర హక్కుల సంఘాలు, వలసదారుల మద్దతుదారులు తీవ్రంగా ఖండించారు. ఫెడరల్ ఏజెంట్లతో జరిగిన ఘర్షణల్లో పలువురు గాయపడినట్లు వార్తలు వస్తుండగా, డజన్ల కొద్దీ నిరసనకారులను అరెస్టు చేశారు. నగరంలో పోలీసు బలగాల కొరత లేదని, ఫెడరల్ జోక్యం అనవసరమని, రెచ్చగొట్టేదిగా ఉందని స్థానిక అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన రోగుల పరామర్శించి,
# చికిత్స తీసుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్





**ఖానాపూర్ జూన్ 8(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సందర్శించి అక్కడి రోగులను పరామర్శించారు. అనంతరం తాను సైతం చికిత్స పొం దారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను అందిస్తుందని అన్నారు. అన్ని రకాల సౌక ర్యాలు కల్పించడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసు పత్రులలో చికిత్సలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యేబొజ్జు పటేల్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అం దించాలని డాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ ఖయ్యూం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ నరమేధాన్ని ఆపాలి

**– మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి – కొండు బానేష్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు**




**బెల్లంపల్లి, జూన్ 08(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపి వేయాలి 2026 మార్చి నాటికి మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఫాసిస్టు చర్యల్లో భాగమేనని ఆపరేషన్ కగా ర్ పేరుతో ఇప్పటివరకు 540 మందిని చట్ట విరుద్ధంగా హత్య చేశారని ఆపరేషన్ కగార్ మూలంగా మృతుల్లో ఆదివాసీ లు ఎక్కువగా ఉన్నారని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అక్కడి ప్రజలు భయానక స్థితిలో జీవనం కొనసాగించాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడ్డాయని ప్రాథమిక హక్కులు కోల్పోతున్నారని తక్షణమే న్యాయ విచారణ చేపట్టాలని ఈ చట్ట విరుద్ధ హత్యలను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని మావోయిస్టులు కాల్పుల విరమణ ప్రకటించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కొనసాగించడం దుర్మార్గమని రాజ్యాంగ బద్ధంగా పరిపాలన చేయాలని ఆ ప్రజాస్వామిక పద్ధతుల్లో పాలన సాగుతుందని శత్రు దేశాలపై యుద్ధం చేసినట్లు మధ్య భారతంలో భారత పౌరులపై యుద్ధం చేయడం సరికాదని ఉగ్రవాద సంస్థలలో గత ప్రభుత్వాలు చర్యలు జరిపాయని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపాలని వామపక్ష. లౌకిక. ప్రజాతంత్ర ప్రజాస్వామ్య శక్తులు. ప్రజా సంఘాలు ప్రజలు చర్చలు చేయాలని కోరుతున్నారని. ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేయలేకపోవడం విచారకరమని శాంతి చర్చల కమిటీ 10 వామపక్ష పార్టీలు. లౌకిక శక్తుల ఆధ్వర్యంలో అన్ని జిల్లాలలో వివిధ రూపాలలో సభలు. సమావేశాలు జరపాలని. ఈనెల 14న హైదరాబాదులో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని. వీటన్నింటిని జయప్రదం చేయాలని మేధావులు బుద్ధి జీవులు పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి. మలిశెట్టి సత్యనారాయణ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి. ఇందారపు రాజేష్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి. కంబాల చందు. మీసాల సన్యాసి. గజ్జల వెంకన్న. చీకటి భీమేష్. శాలి గామ రాగులయ్య. కొండు సాయికుమార్. తదితరులు పాల్గొన్నారు.

# తగరం అనూష పుట్టినరోజు సందర్భంగా సాయి భోజన్ పంపిణీ

**– బెల్లంపల్లిలో పలుచోట్ల అన్నార్తులకు అన్నదానం పంపిణీ – బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ**




**బెల్లంపల్లి, జూన్ 08(ప్రజాజ్యోతి) :** తగరం అనూష పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్, కాల్ టెక్స్, బజార్ ఏరియాలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు తగరం శ్రీకాంత్ ఆర్థిక సహకారంతో ఆదివారం మధ్యాహ్నం అన్నార్తులకు సాయిభోజన్ అన్నదానం పంచినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా అన్నార్తులు సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయి జమ్మ సాయి సేవా ట్రస్ట్ వారిక, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

**అన్నదానం చేద్దాం రండి :** ట్రస్ట్ ద్వారా "ఆకలితో ఉన్న వారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం–అన్నదానంతో తృప్తి పరుద్దాం" అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్–రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు సేవకులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 ఈ నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

# కుల మతాలు బంధు పక్షపాతం ఉండరాదు

**– రాష్ట్ర మానవ హక్కుల సంఘు అధ్యక్షులు అత్రం భుజంగరావు**
**– హెచ్ఆర్ఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం**





**ఖానాపూర్ జూన్ 8 (ప్రజాజ్యోతి) :** కుల మతాల బంధు ప్రీతి పక్షపాతం లేకుండా బాధితుల పక్షాన నిలబడాలని రాష్ట్ర శాఖ అధ్యక్షులు అత్రం భుజంగరావు అన్నారు ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మానవ హక్కుల వేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలో ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు అత్రం భుజంగరావుముఖ్య అతిథిగా హాజరయ్యారు హక్కులకు భంగం కలిగినప్పుడు స్పందించటమే మానవ హక్కుల కార్యకర్తల ధ్యేయంగా ఉండాలని,ఏదైనా సమస్యపై నిజానిర్ధారణ చేశాకే మాట్లాడాలని కోరారు వక్తలు పలు విషయాలపై సభ్యులకు అవగాహన కల్పించారు.భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులపై న్యాయవాది, ఉమ్మడి కరీంనగర్ జిల్లా హెచ్ఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పందిళ్ళ రంజిత్ కుమార్ వివరించారు. మానవ హక్కుల వేదిక అవగాహన–ఆచరణ రూపాలు. అనే అంశంపాయి ఉమ్మడి వరంగల్ జిల్లా హెచ్ఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి.దిలీప్ అవగాహన కల్పించారు. సామాజిక జీవితం పౌర బాధ్యత..టి హరికృష్ణ,మానవ హక్కుల భావన, చరిత్ర అంశంపై రాష్ట్ర అధ్యక్ష ఆత్రం భుజంగరావు,ప్రధాన కార్యదర్శులు డా.ఎస్ తిరుపతయ్యలు వివరించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్,సంవిధాన్ బచావో ప్రోగ్రామ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆత్రం సుగుణక్క ప్రత్యేక ఆహ్వానితురాలుగా హాజరై భారత రాజ్యాంగం, మహిళల హక్కులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన హెచ్ఆర్ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, సుజిత్ ఖాన్, వెంకటేశ్వర్, అవినాష్, సిడం తిరుపతి, నగేష్, శ్యామ్ రావ్, జ్ఞానేశ్వర్, జ్యోతిరాం, రంగయ్య, జగన్ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు నేతవత్ రాందాస్, సిడం జంగు దేవ్, గేడం గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# కలం యోధుడికి కన్నీటి జోహార్లు..




**మందమర్రి, జూన్ 08 ( ప్రజాజ్యోతి) :** ఉద్యమకారులు మునీర్ మృతి రాష్ట్రానికి తీరని లోటు – అల్లం నారాయణ. మంచిర్యాల జిల్లా కేంద్రంలోనీ సుచిత్ర ఫంక్షన్ హాల్ వేదికగా ఆదివారం మధ్యాహ్నం సీనియర్ పాత్రికేయులు, జేఏసీ అధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారులు మునీర్ సంతాప సభను నిర్వహించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మంచిర్యాల జిల్లా కన్వీనర్ దాసరి ఉమేష్, కో కన్వీనర్లు రేణుకుంట్ల శ్రీనివాస్, చట్ల రమేష్, కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ రవి నాయక్ల అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సభలో జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్, మునీర్ తనయుడు మయూర్, మునీర్ సోదరుడు సంధాని, మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, మిరియాల రాజిరెడ్డి, ఇఫ్ట్ శ్రీనివాస్, మాదాసి రాంమూర్తి ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మునీర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఫ్యూడల్ వ్యవస్థలో కలకు చెప్పులు వేసుకున్న తల ఎత్తి నడిచిన కోరడ జులిపించి చిత్రహింసలకు గురి చేసిన కాలంలో ఫ్యూడల్ వ్యవస్థను మునీర్ కూకటివేళ్లతో తొలగించారని అన్నారు. మహిళలను అత్యాచారాలు చేసి హత్యలు చేయడం అడ్డు చెప్పిన వారినీ హత్యలు చేసే ఘటనల పై తిరుగుబాటు చేసిన మునీర్ జైలు జీవితం గడిపారని అన్నారు. కనీస వసతులకు నోచుకొని ఆదివాసీల నుండి రాకాసి బొగ్గు గనులో రక్తాన్ని చమటగా మార్చి దేశానికి వెలుగులు పంచె గని కార్మికులు, కండ్లాన్ని పిండి చేసి శరీరంలో సత్తువ లేని శ్రామికులు, ప్రజలు కోసం జీవితం మొత్తం త్యాగం చేసిన త్యాగశీలి మునీర్ అని అన్నారు. ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ మాట్లాడుతూ అక్షర సూర్యుడు మునీర్ మృతి జర్నలిస్ట్ లోకానికి అంధకారంల మారిందనీ అన్నారు. గ్రామీణ ప్రాంతాల సమస్యల నుండి రాష్ట్ర, దేశ ప్రజల సమస్యల పై తనదైన శైలిలో సామాజిక స్పృహతో స్పందించే కలం యోధుడు కన్నుమూయడం అక్షరాలకు తీరని దుఃఖం కడుపుకోతను మిగిల్చింది అని అన్నారు. జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు, మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ అంపశయ్య మీద ఉన్న తెలంగాణ ఉద్యమానికి ఊపిరినీ అందించిన ఘనత నల్ల నేలకు అంకితం అని అందుకోసం అహర్నిశలు శ్రమించిన మునీర్ కాంట్రిబ్యూషన్ మరువలేనిది అని అన్నారు. ఉద్యమ సమయంలో మునీర్ పిలుపు మేరకు కోల్ బెల్ట్ వ్యాప్తంగా ఎక్కడికక్కడ రోడ్డుల మీదకు వచ్చిన వేలాది మంది కార్మికులను చూస్తే తెలంగాణ రావడం ఖాయం అని భావించాం అని అన్నారు. సింగరేణి బొగ్గు అగ్గి సెగ నల్ల నేల నుండి ఢిల్లీ నోయిడా వరకు అగ్గి రాజేసిందని ఆ అగ్గి పుట్టించింది మునీర్ అని అన్నారు. కోల్ బెల్ట్ జర్నలిస్టులు డిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన సభకు సైతం మునీర్ వెన్నుదన్నుగా నిలిచారని మునీర్ తో తనకు ఎంతో అనుబంధం ఉందని త్వరలో కోలుకుంట కలుసుకుందాం నేస్తం అంటూ కన్నుమూశారనీ కంటతడి పట్టుకుంటూ మునీర్ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. **మునీర్ విగ్రహం ఏర్పాటు, మునీర్ పేరిట అవార్డులు అందజియాలని విన్నతి..** తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్ట్ మునీర్ ప్రేరణతో ప్రారంభించిన రివల్యూషన్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అనిల్ భగత్, ఉపాధ్యక్షుడు అక్బర్ లు మునీర్ విగ్రహం ఏర్పాటు అలాగే జర్నలిస్టులకు కార్మికులకు అందించే అవార్డులను మునీర్ పేరిట అందించాలనీ అల్లం నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఫ్రీ స్వేచ్ఛలో సింగరేణి స్వేచ్ఛలో మునీర్ ఉన్నారని అందుకోసం జర్నలిస్ట్ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘం నాయకులు, ప్రజా సంఘాలు ముందుకు రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కోల్ బెల్ట్ ప్రజల విజ్ఞప్తిని తీసుకెళ్ళాలని కోరారు.

## మాలి సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం



**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూన్ 08 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని అదిలాబాద్ ఎక్స్ రోడ్ భాగ్యనగర్ గ్రామంలో మాలి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు జిల్లా కేంద్రంలో అన్ని మండల కమిటీలు వేయాలని మాలికులస్తులను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి ఉద్యమ కార్యచరణ మాలి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు లేంగురే శ్యాం రావు మరియు జిల్లా అధ్యక్షులు సెండే వాసు రాష్ట్ర కోశాధికారి మాధవి హనుమంత్ కాగజ్ నగర్ ప్రధాన కార్యదర్శి మోర్లే విజయ్ శ్రీనివాస్ నాగేష్ మాజీ సర్పంచ్ నికోరే అన్నారావు బాలాజీ మహారాజ్ సోనుర్లే సోమయ్య మోతిరావు శ్రీకాంత్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## 14న జాతీయ మెగా లోక్ అదాలత్




**బెల్లంపల్లి, జూన్ 08(ప్రజాజ్యోతి) :** రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిశోర్ జా(ఐపీఎస్) ఐజి, మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఆదేశాలతో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 14న జాతీయ మెగా లోక్అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగు తుందని ఈ అవకాశాన్ని కక్షి దారులందరూ సద్వినియోగం చేసుకోగలరు. చిన్న చిన్న కేసులకు కోర్టుల వెంబడి తిరుగుతూ తమ విలువైన సమయాన్ని డబ్బులు వృధా చేసుకోకూడదు. ఒకరినొకరు అర్థం చేసుకొని కక్షిదారులందరూ ఈ మెగా లోక్అదాలత్‌నూ సద్వినియోగం చేసుకోగలరు. మరింత సమాచారం కోసం తాండూర్ పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరు అని తెలిపారు.

## బాధిత కుటుంబాల పరమార్శ ఆర్థిక సహాయం అందజేసిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్




**ఖానాపూర్ జూన్ 8(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం శంభుగూడ, ఘన్ పూర్ గ్రామాలలో వివిధ కారణాలతో మృతి చెందిన సెడ్మాకి పూలాజీ, శశికళ కుటుంబ సభ్యులను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదివారం పరామర్శించారు.మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ సభ్యులకు 5వేల రూపాయల చొప్పున ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పటేళ్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జె.కె పేపర్ మిల్‌లో వెంటనే కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి

**– కార్మిక చట్టాలను దిక్కరిస్తూ యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు సరికాదు**
**– కార్మిక సంఘాలను ఏర్పాటు చేయకుండా జాప్యం చేస్తు కార్మికుల తో వెట్టి చాకిరి చెపిస్తున్నారు. – ఎస్పీఎం పర్మినెంట్, క్యాజువల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు హర్షద్ హుస్సేన్**



**కాగజ్ నగర్ టౌన్ జూన్ 8 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం జిల్ల కాగజ్ నగర్ ఎస్పీఎం పేపర్ మిల్లులో కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడంలో కార్మికశాఖ విఫలం అయ్యారని ఎస్పీఎం పర్మినెంట్, క్యాజువల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు హర్షద్ హుస్సేన్ అన్నారు. ఎస్పీఎం పేపర్ మిల్లు 2018 లో పునః ప్రారంభించినప్పటికీ ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పేపర్ మిల్లులో కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. 2024–2025 సంవత్సరంలో ఆదిలా బాద్ కార్మికశాఖలో కార్మిక సంఘాల ఆన్యువల్, రిటర్న్స్ తదితర పత్రాలు అధికారులకు ఇచ్చినప్పటికీ కార్మిక శాఖ నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టలేకపోవడం పలు విమర్శలకు తావిస్తుంది. జెకె పేపర్ మిల్లు యాజమాన్యం కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ వెట్టి చాకిరి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జెకె పేపర్ మిల్లులో యాజమాన్యం మరియు కార్మిక కమిటీలు కార్మికులపై కుట్ర పన్నుతు కార్మికులు ప్రశ్నిస్తే సస్పెండ్లు మరియు డిపార్ట్ నుంచి తొలగిస్తున్నారని ఆరోపించారు. వెంటనే కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలోనే వరంగల్ లో పెద్ద ఎత్తున కార్మికులతో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.

## వివాహం.. జరగడం పట్ల కుటుంబాల సంతోషం

**– బాల్య వివాహాల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించిన అధికారులు**



**ఖానాపూర్ జూన్ 8(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని మేడంపల్లి గ్రామంలో ఆదివారం బాల్య వివాహం జరగనున్నట్లు పలువురు 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి సమాచారం అందించారు. గ్రామానికి చెందిన మైనర్ యువతి వివాహం అదే గ్రామానికి చెందిన యువకుడితో జరిపిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. దీంతో ఐసీపీఎస్, ఐసీడీఎస్, పోలీస్ శాఖ అధికారులు శనివారం రాత్రి గ్రామానికి చేరుకుని మైనర్ యువతికి బాల్యవివాహాన్ని చేయవద్దని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. దీంతో కుటుంబీకులు పలు ధ్రువపత్రాలైన ఆధార్కార్డు, బోనఫైడ్ ఆధారంగా యువతి మైనర్ కాదని పెళ్లికి అర్హురాలని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఆదివారం యధావిధిగా వివాహాన్ని జరిపించారు. దీంతో నిలిచిపోతుందనుకున్న వివాహం జరగడంతో ఇరు కుటుంబాలు ఊపిరిపీల్చుకున్నారు మైనార్టీ తీరని బాలబాలికలకు వివాహాలు చేయరాదని ఇది బాల్య వివాహంతో పాటు చట్టరీత్యా తప్పు చేసిన వాళ్ళు అవుతారని ఖానాపూర్ అధికారులు మేడంపల్లి గ్రామస్తులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు బాల్య వివాహాలు చేసిన ప్రేరేపించిన శిక్షార్హులు అవుతారని వివరించారు.

## బహుజనసేన, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, సాహిత్యల వివాహ వేడుకలో పాల్గొన్న ప్రజాసంఘాల నాయకులు

- నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజా సంఘాల నాయకులు



**జూన్ 8 ఐజ పట్టణం (ప్రజా జ్యోతి)** ఐజ పట్టణంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన మేడికొండ గ్రామానికి చెందిన అశోక్ కుమార్ వెడ్స్ సాహిత్య వివాహానికి హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ చిత్రపటాన్ని బహుకరిస్తు భవిష్యత్ తరానికి భగత్ సింగ్, జార్జ్ రెడ్డి లా విప్లవ, జ్ఞాన వారసత్వాన్ని అందించాలని నూతన దంపతలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్, తెలంగాణ ప్రజాఫంట్ జిల్లా నాయకులు నాగరాజ్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు. హరీష్ కుమార్, అంబేద్కర్ రిస్ట్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి ఎడిటర్ రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలి

- ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకోవాలి
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) నాయకుల డిమాండ్





**నాగర్ కర్నూల్,జూన్ 08 ప్రజా జ్యోతి** జోగులాంబ జిల్లా రాజోలు మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా అక్కడి 12 గ్రామాల ప్రజలు నిరసన వ్యక్తం చేయగా,ఇరువర్గాల మధ్య జరిగిన ఘటనతో ఎలాంటి సంబంధం లేని జనంసాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు)నాగర్ కర్నూల్ తాలూకా అధ్యక్షుడు సందు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సాయిలు సాగర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు మాట్లాడుతూ పర్యావరణానికి,జల కాలుష్యానికి కారణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ప్రజలు చేస్తున్న పోరాటానికి జనంసాక్షి పత్రిక కవరేజీ ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన తప్పుడు పిర్యాదు తో స్థానిక పోలీసులు కక్ష పూరితంగా హైదరాబాద్ లో ఉన్న జనంసాక్షి ఎడిటర్ పై అక్రమంగా కేసును బనాయించడం సరైంది కాదని,ఇది ముమ్మాటికీ ప్రశ్నించే వారి గొంతు నొక్కడమేనని అన్నారు. రహెమాన్ పై పెట్టిన కేసును విరమించుకోవాలని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని,యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు పై సమగ్ర విచారణ జరిపించి జనంసాక్షి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## ట్రాక్టర్, పల్సర్ ఢీ: తల్లి, కొడుకు దుర్మరణం





**జడ్చర్ల జూన్ 8 (ప్రజాజ్యోతి)** నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలో దేపల్లి గేట్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం పల్సర్ వాహనాన్ని ట్రాక్టర్ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో పల్సర్ వాహనాన్ని నడుపుతున్న నవాబుపేట మండల కేంద్రానికి చెందిన మరికంటి యాదగిరి (22), ఆయన తల్లి మరికంటి లక్ష్మమ్మ (50) వాహనంపై నుండి ఎగిరిపడి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కొందుర్గు మండల కేంద్రంలో జరిగిన బంధువుల వివాహ వేడుకకు హాజరై తల్లి కొడుకు పల్సర్ వాహనంపై తిరుగు ప్రయాణమై దేపల్లి గేట్ సమీపంలోకి రాగానే కాసులబాద్ కు చెందిన పిచ్చకుంట్ల శ్రీకాంత్ అతివేగంగా ట్రాక్టర్ ను నడుపుకుంటూ వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టాడు. దాంతో పల్సర్ వాహనం పైనుండి తల్లి,కొడుకు ఎగిరి క్రింద పడి అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఈ సంఘటనకు సంబంధించి మృతుడి తండ్రి,మృతురాలి భర్త అయిన నవాబుపేట మండల కేంద్రానికి చెందిన మరికంటి వెంకటయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

### శుభకార్యానికి వెళ్లి వస్తుండగా

## బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి

**జడ్చర్ల జూన్ 08 (ప్రజా జ్యోతి)** తన బంధువుల ఇంట్లో వివాహానికి హాజరై తిరుగు ప్రయాణం అవుతుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలంలో చోటుచేసుకుంది. మిడ్జిల్ ఎస్సై శివ నాగేశ్వర నాయుడు తెలిపిన వివరాల ప్రకారం బాలనగర్ మండలం పోచమ్మ గడ్డ తండా గ్రామానికి చెందిన ఉడిత్యవత్ చంద్రు భోజ్య నాయక్ 44 ఎర్రగుంట తండాలో తన బంధువుల ఇంట్లో వివాహానికి హాజరై తిరుగు ప్రయాణం అయ్యాడు ఈ క్రమంలో మిడ్జిల్ మండలం పరిధిలోని వేముల శివారులో వెల్జాల్ వెళ్లే రోడ్డుపై సాయంత్రం తన ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడడంతో భోజ్య నాయక్ కు తీవ్ర గాయాలయ్యాయని వెంటనే చికిత్స నిమిత్తం 108 వాహనంలో జడ్చర్ల ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మార్గం మధ్యలో మృతి చెందినట్లు జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారని ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడతామని ఎస్సై తెలిపారు. కాగా బంధువుల వివాహానికి హాజరై తిరుగు ప్రయాణం అవుతుండగా చంద్రు భోజ్య నాయక్ మృతి చెందడంతో వారి కుటుంబంలో రోదనలు మిన్నంటాయి ఈ విషయం తెలిసి పెళ్ళంట విషాదఛాయలు కలుగుతున్నాయి.



## ప్రతి జర్నలిస్టుకు బీమా చేయిస్తా.. జర్నలిస్టులందరూ నాకు ఆత్మీయులే

- నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం వృత్తి
- వాస్తవాలను తెలుసుకొని నిర్భయంగా రాస్తేనే సమాజానికి మేలు
- గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం
- త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం నిధులు మంజూరుపై హామీ
- జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, జూన్ 08 (ప్రజా జ్యోతి):** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తానని అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తి గా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నియంత్రుత్వ పోకడతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణం లోపరిపాలన నందిస్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులగా ఉన్న జర్నలిస్టుల నిజాలను, సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సామాన్య ప్రజలకునిత్యావసరాలను సమాకుర్చడం, రైతులకు, వ్యాపారస్తులకు మౌలిక వసతులు, సాగు నీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించడంలో విఫలమైదన్నారు. నిర్లక్ష్యానికి, నిస్పృహకు లోనైన ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారు. చాలా ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయినా వనపర్తి జిల్లా మండలాల ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం, అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారు. జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా, వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా నియోజకవర్గంలోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు. జర్నలిస్టులకు భవిష్యత్తులో ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం చేసేందుకు ఏళ్ల వేళల అందుబాటులో ఉ ంటానని భరోసా ఇచ్చారు. జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



**నాగర్ కర్నూల్ జూన్ 8 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసుకునెల రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేటమండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని లబ్ధిదారులకు లబ్ధి పొందిన అర్హులను భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలకు విడతలవారీగా ఐదు లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని నిర్మాణపు పనులను లబ్ధిదారులను తక్కువ ఖర్చుతో ఇళ్ల నిర్మాణ విధానాన్ని లబ్ధిదారులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హౌసింగ్ అధికారులను కోరారు. ఇళ్ళ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయం వెంటనే అందేలా చర్యలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ బహదూర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాధవులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మహమ్మద్ ఉస్మాన్, లక్ష్మీనారాయణ, అబ్దుల్ రావుఫ్, లింగం లీలావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్, జూన్ 08 ప్రజా జ్యోతి** తాడూరు మండల పరిధిలోని ఐతోల్ గ్రామంలో ఆదివారం న్యూ విషన్ పాఠశాల నూతన భావనాన్ని ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్,మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

- మఖ్తల్‌లో కొలువుదీరిన వేణుగోపాలుడు
- హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి కరకములచే ప్రాణ ప్రతిష్టాపన
- శ్రీ వేణుగోపాల స్వామిని దర్శించుకున్న మంత్రి వాకిటి శ్రీహరి దంపతులు





**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 08 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని స్థానిక యాదవ్ నగర్ కాలనీలో వెలిసినటువంటి అతి పురాతనమైన ఎంతో చరిత్ర గల శ్రీ శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన వేడుకలు కండలపండుగగా కొనసాగాయి. ఆదివారం ఉదయం 7:48 నిమిషాలకు శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ హంపి విరూపాక్ష, విద్యారణ్య మహాసంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి కరకములచే శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమం వైభవంగా జరిగింది. శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు తొలుత ఆలయ ఆవరణలో గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆ తర్వాత ఆంజనేయస్వామి, గరుత్మంతుడు పూజ అనంతరం శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజ నిర్వహించి ప్రతిష్ట చేశారు. శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి లలిత దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ హంపి విరూపాక్ష, విద్యారణ్య మహాసంస్థాన పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామివారి మంత్రి వాకిటి శ్రీహరి దంపతులకు శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డిని శాలువా కప్పి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తుల గోవింద నామస్మరణ మధ్య ధ్వజస్తంభ ప్రతిష్టాపన ఎంత వైభవంగా కొనసాగింది. అయితే పునః ప్రతిష్టాపన చేసినటువంటి శ్రీ వేణుగోపాల స్వామి వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వేణుగోపాల స్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో మూడు రోజులపాటు నిర్వహించినటువంటి హెూమాధి కార్యక్రమాలను స్వామివారు పూర్ణాహుతితో ముగింపు పలికారు. దీంతో గత మూడు రోజుల పాటు నిర్వహించిన శ్రీ వేణుగోపాలస్వామి విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి. ఇట్టి ప్రతిష్టాపన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శనం చేసుకొని అన్న తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బిజ్వార్ మఠాధిపతి ఆదిత్య పరాశ్రీస్వామి స్థానిక నేతలు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి,మాజీ ఎంపిపి బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య,మార్కెట్ చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ బి.గణేష్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్ ,ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ్, కోశాధికారి కట్టా సురేష్ గుప్తా, రఘు ప్రసన్నభట్, సెక్రటరీ కావలి శ్రీహరి, ఉ పాధ్యక్షులు కావలి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి వాసవి రాము, కర్ని గోపి, నాయకులు కొల్ల వెంకటేష్, కావాలి తాయప్ప,బోయ రవికుమార్, మామిళ్ళ బుగ్గప్ప, బాల్చేడ్ మల్లికార్జున్ ,బి.రాజశేఖర్ రెడ్డి, కె.సోమశేఖర్ గౌడ్ ,చీరాల సత్యనారాయణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను చేస్తాం

- పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, జూన్ 08, ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. ఆదివారం పరకాల పట్టణం లోని 8వ వార్డులోని సీతారాంపురం, 9వ వార్డు లోని బస్టాండ్ దగ్గర,13వ వార్డులోని సి ఎస్ ఐ కాలనీ లో ఇందిరమ్మ ఇళ్ళకు భూమి పూజ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంత రం కొబ్బరికాయ కొట్టి, ఇంటినిర్మాణ పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని అన్నారు. పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగ తిన పూర్తి చేయాలని అన్నారు. లబ్ధిదారులకు విడుదల వారీగా రూ 5లక్షలు అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చుని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని తెలిపారు.

## కన్నుల పండుగగా ఇందిరమ్మ ఇండ్ల ముగ్గు పోసే కార్యక్రమం

- లబ్ధిదారులకు ముగ్గు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**హసన్ పర్తి, జూన్-08(ప్రజాజ్యోతి) :** వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అనంత సాగర్, జయగిరి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఇళ్ల స్థలాలలో ఈరోజు ముగ్గు పోసి, కొబ్బరికాయ కొట్టి, పూజా కార్యక్రమా లలో పార్టీ నాయకులు పాల్గొన్నారు. తదనంతరం వర్ధన్నపేట నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లకు గాను హసన్ పర్తి మండలంలో 290. మంది అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరు పత్రం ఇవ్వడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే నాగరాజు సూచన మేరకు మొదటి విడతగా కొంతమందికి తర్వాత రెండవ విడతగా మరి కొంతమందికి ఇల్లు లేని వారికి ఇండ్లు కట్టిస్తామని, ఎవరు అధైర్య పడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి,ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,హసన్ పర్తి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు వట్టే శ్రీనివాస్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రామంచ దయాకర్,జయగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు రామంచ ప్రభాకర్, అనంతసాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు. చిలుక కుమార్ యాదవ్, రేణిగుంట్ల అశోక్, పల్లె దయాకర్,సంతోష్, గట్టు స్వామి, ప్రవీణ్, బండ చంటి రెడ్డి,వట్టే బుచ్చిరెడ్డి, నవీన్, అబ్బు సమ్మయ్య, నారాయణ, సురేందర్ రెడ్డి, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి హిందువు చేపట్టాల్సిన పుణ్యయాత్ర చార్ ధామ్

- శివయ్య ఆశీస్సులకై యాత్రకు బయలుదేరిన తొర్రూర్ భక్త బృందం
- హిందూ ధర్మ పరిరక్షణకు, భగవత్ కృపకై సంకల్పం



**తొర్రూరు, జూన్ 8 (ప్రజా జ్యోతి) :** ప్రతి హిందువు చేప ట్టాల్సిన పుణ్యయాత్ర చార్ ధామ్ యాత్ర అని నర్కుటి అబ్బుస్వామి, తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ అన్నారు. ఆదివారం తొర్రూర్ పట్టణానికి చెందిన బేడ బుడగ జంగాల శివ భక్తుల బృందం చార్ ధామ్ యాత్రకు సంకల్పించుకుని, భక్తిశ్రద్ధలతో బయలుదేరారు.నర్కుటి అబ్బ స్వామి, తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ,తూర్పాటి శివగోపాల్, నర్కుటి మద్దయ్య ఆధ్వర్యంలో ఈ యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ లతో కూడిన చార్ ధామ్ యాత్ర ప్రతి ఒక్క హిందువు తప్పక చేయవలసిన పుణ్యయాత్ర అని ఉద్ఘాటించారు.శివయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.లోక కల్యాణం కోసం ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ యాత్ర ద్వారా హిందూ ధర్మ పరిరక్షణ,ఆధ్యాత్మిక వికాసం పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. భక్తిసాగరంలో ఈ పవిత్ర యాత్రలో తూర్పాటి పున్నం వెంకన్న ఆయన ధర్మపత్ని తూర్పాటి పద్మ,మిరియాల వెంకన్న,నర్కుటి లక్ష్మీపతి,తూర్పాటి శివగోపాల్, ఆయన ధర్మపత్ని తూర్పాటి వెంకటమ్మ,తూర్పాటి శీను,ఆయన ధర్మపత్ని తూర్పాటి ఉమాదేవి, కొండపల్లి నరసింహ ఆయన ధర్మపత్ని కొండపల్లి హేమలత, నర్కుటి మద్దయ్య ఆయన ధర్మపత్ని నర్కుటి స్వాతి, పస్తం సాంబ, ఆయన ధర్మపత్ని పస్తం లక్ష్మీసార, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు పాలన మా ధ్యేయం

- ప్రజా పంపిణీ వ్యవస్థలో తెలంగాణ రోల్ మోడల్
- కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి

**మరిపెడ, జూన్ 08 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వామని,బడుగు బలహీన వర్గాల చేయుత కోసం మహనీయుల గురించి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు చేయూతనివ్వాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని రామ విలాస్ బజార్లో బోరా సరస్వతి లింగమూర్తి రేషన్ షాప్ నెంబర్ 21 ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కాంగ్రెస్ అంటే ప్రజల పక్షపాతి అని,సబ్బండ వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నాటినుంచి నేటి వరకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం అని, అన్ని వర్గాల ప్రజలు సమచితంగా లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు.అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పేరు పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. పేద ప్రజలు రేషన్ షాపుల్లో క్రమం తప్పకుండా తమ కోట బియ్యాన్ని తీసుకొని వెళ్లాలన్నారు. జనహితం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు బలపరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు,మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్,కాంగ్రెస్ నాయకులు బోర గంగయ్య,వీసారపు శ్రీపాల్ రెడ్డి,సోమయ్య,షేక్ యాకుబ్ పాషా,సయ్యద్ సర్వర్,అనంతగిరి రవి, పాష,బయ్యా లింగయ్య, మహమ్మద్ భాషిత్ ఖాన్,రేషన్ డీలర్లు అనంతగిరి శీను,అనంతగిరి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లుతో పేదింటి కళ నెరవేరింది

- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు



**గూడూరు, జూన్ 06 ప్రజాజ్యోతి :** ఇందిరమ్మ ఇళ్లతో పేదల కళలు నెరవేర యాని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లి కొండ మధు అన్నారు.మహు-బాద్ శాసన సభ్యులు డాక్టర్ మురళీ నాయక్ ఆదేశాల మేరకు గూడూరు మండలం పొనుగోడు గ్రామంలో నీల రమేష్-స్వరూప దంపతుల కుటుంబానికి ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి,భూమి పూజ చేశారు.అనంతరం బొల్లికొండ మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద వాడికి 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని, రాబోయే రోజులల్లో నిరుపేదలైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తుందని, మహబూబాబాద్ శాసనసభ్యులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమాలు చేస్తున్నారని,పార్టీలకు అతీతంగా ప్రతి లబ్ధిదారునికి సమన్వయం చేయాలనే తపనతోనే మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ, ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని వారికీ గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ పక్షనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో ముత్యం లక్ష్మీ నారాయణ, కర్రె యాకయ్య,మండల వెంకన్న,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాలే శ్రీశైలం,పోతరాజు బాల కట్టయ్య,నలమాస శ్రీను,బొల్లికొండ సుధాకర్,మంగ అశోక్,నీల కొమురయ్య,నీల కట్టయ్య,నీల మహేష్,కాలే రాంబాబు మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ 11సం.ల పాలనా ప్రగతిపై సమావేశం





**వరంగల్ సిటీ, జూన్ 8 (ప్రజాజ్యోతి) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలన ప్రగతిపై సమీక్ష సమావేశాన్ని నగరంలోని ఖిలా వరంగల్ మండలం శంభునిపేటలోని నందీశ్వర ఫంక్షన్ హాల్లో బిజెపి మండలాధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ప్రోగ్రాం కన్వీనర్ గా రామోజు మోహన చారి మరియు కో కన్వీనర్ గా క్రాంతి వ్యవహరించిన ఈ సమావేశంనకు ముఖ్యఅతిథిగా బిజెపి ముఖ్య నాయకులు సముద్రాల పరమేశ్వర్, బాకం హరిశంకర్ లు హాజరయ్యారు. సమావేశంలో 11 సంవత్సరాల మోడీ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి మోడీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం విషయం గురించి బూత్ అధ్యక్షులు మరియు ఆపై స్థాయి నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కర్నె వాసుదేవ్, గోళ్ళ రాజుకుమార్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పోలెపక జనార్దన్, మండల సీనియర్ నాయకులు అంకాల జనార్ధన్, మిట్టపెల్లి కపిల్, బక్కి రంజిత్, మండల ఉపాధ్యక్షులు గోపి, తోటకూరి రాజేశ్వరి, రేపల్లె స్వర్ణజ, చాపల నాగరాజు, సుంకరి రాజు, పిన్న నిహారిక మరియు వివిధ పదాధికారులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మ్యాపిల్ డే కేర్, ప్లే స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



**హసన్ పర్తి, జూన్-08(ప్రజాజ్యోతి) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ సమీపంలో మ్యాపిల్ డే కేర్, ప్లే స్కూల్ ను ప్రారంభించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి,రిబ్బన్ కట్ చేసి స్కూల్ ను ప్రారంభించారు. తదనంతరం స్కూల్ యాజమాన్యం డా. శ్రీకాంత్ - దీపిక లను అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు ఆట, పాటల ద్వారా విద్యా బుద్ధులు నేర్పించే ఈ ప్లే స్కూల్ అనతి కాలంలోనే వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. హన్మకొండ లాంటి నగరంలో సృజనాత్మకత జోడించిన పాఠశాలలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గల బోధన, నిబద్ధత గల అధ్యాపక బృందంతో కూడిన స్కూల్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం స్కూల్ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సిరంగి సునిల్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, సీనియర్ నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, కందుకూరి పూర్ణచందర్, మహిళా నాయకులు శనిగరపు అనిత, చింత రమేష్, చిలువేరు శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టి ఎస్ నూతన భవనం

- ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి - ఉపాధ్యాయ సంఘాలకు అండగా ఉంటా
- సంఘాలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 08, ప్రజా జ్యోతి :** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రూ.15 లక్షల నిధులతో నిర్మించిన హనుమకొండ, వరంగల్ జిల్లా పి ఆర్ టి యు టి ఎస్ భవన మొదటి అంతస్తుని శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు నన్ను ఎన్నికల్లో నిబద్ధతతో అండగా నిలిచారని ఈ వేదిక ద్వారా వారికి మనఃపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఉపాధ్యాయ వర్గం విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని అన్నారు .వారి సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ నా సహకారం అందించడానికి సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ భవనం ఉపాధ్యాయ సంఘ సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని. భవిష్యత్తులో పి ఆర్ టి యు టి ఎస్ కు సంబంధించిన ఏవైనా అవసరాలుంటే నాకు దృష్టికి తీసుకు వస్తే పూర్తి స్థాయిలో సహకరిస్తాను అని స్పష్టంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, అధికారులు, పి ఆర్ టి యు టి ఎస్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి జూన్ 8 ప్రజాజ్యోతి :** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాలా ప్రకాష్ అన్నారు. మనదేశంలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయి ప్రపంచవ్యాప్తంగా పోగుపడుతున్న ఈ వ్యర్థాల్లో ఐదో వంతు ఇండియా ఏటా ఒక్కో భారతీయుడు సగటున 11 కిలోల ప్లాస్టిక్ ను వినియోగిస్తున్నట్లు అంచనం అలా దేశంలో సంవత్సర కాలంలో 93 లక్షల టన్నుల వ్యర్థాలు పోగుపడుతుంటే అందులో సుమారు 30 లక్షల టన్నులను పర్యావరణంలోకి వదిలేస్తున్నారు .ప్లాస్టిక్ సంచులు, స్ట్రాలు, ప్యాకేజింగ్ సామాగ్రి, జెండాలు, ఇయర్ బర్డ్స్ వంటి వస్తువుల వాడటం తగ్గించాలని లేకపోతే మనుషులు ప్లాస్టిక్ వాడకం వలన క్యాన్సర్, సంతాన అభివృద్ధి కలగడం లేదని సంస్థలు చెపుతున్న తరుణంలో ఈ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఇప్పటికే ప్రమాదకర ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేలతో పాటు జల ,వాయు కాలుష్యం మితిరిపోయింది .ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రభుత్వాలు మాత్రమే అరికట్టలేవు ఇది అందరి బాధ్యతగా భావించాలని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ,వ్యాపారులు ప్రజలు కలిసికట్టుగా కృషిచేసినప్పుడే ఇది సాధ్యమవుతుంది. ప్లాస్టిక్‌కు బదులుగా వస్త్ర సంచులు, జనపనార వినియోగం పెరిగిన చోటల్లా ప్లాస్టిక్ వినియోగం గణనీయంగా తగ్గడం జరుగుతుంది. ఈ స్ఫూర్తిని అంతట కనబరిచవలసిన అవసరం ఉందని అన్నారు.

# పేదింటోడి సొంతింటి కళ నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇస్తాం
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**చెన్నారావుపేట జూన్ 8( ప్రజాజ్యోతి) :** పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందని దశాబ్ద కాలం తర్వాత పేదోడు సొంతింటి నిర్మాణాలు చేపడుతున్నాడని అర్హులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి అన్నారు..నేడు ఆదివారం రోజున మండల కేంద్రంలో మరియు అక్కల్ చెడ(కట్టాయ పెల్లి)లో ఇందిరమ్మ లబ్ధిదారులు లక్క నాగ రాణి రాజు జిడ్డి తిరుమల ప్రవీణ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజలు చేసి ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత నివాసం లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేయడం ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం హర్షనీయమని ఆయన కొనియాడారు. పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత ప్రభుత్వ పాలకుల నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని 5 లక్షల రూపాయలతో నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చే ఏకైక లక్ష్యం ఇందిరమ్మ ఇండ్ల పథకమని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ కుటుంబ పార్టీ పేదోడి ఇంటి కళను నెరవేర్చలేక నిర్వీర్యం అయిందన్నారు... గత పాలకులు నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా నిర్మించలేక పోయారన్నారు.నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారని తప్పుడు ప్రచారాలతో నేడు ప్రజలను మభ్యపెట్టాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు దశల వారీగా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుటకు సిద్ధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు..నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు..అర్హులైన లబ్ధిదారులు ఇల్లు రాలేదని బాధపడవలసిన అవసరం లేదని త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసి సభ్యులు మండల అధ్యక్షుడు జిల్లా కార్యదర్శి మాజీ ఎంపిపి మండల ఉపాధ్యక్షుడు బ్లాక్ కాంగ్రెస్ మండల కాంగ్రెస్ నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ లు మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు యువజన కాంగ్రెస్ మండల నాయకులు ఆయా గ్రామాల సీనియర్ నాయకులు కార్యకర్తలు హౌసింగ్ ఏఈ పంచాయతీ కార్యదర్శి లు గ్రామ పంచాయతీ సిబ్బంది ఇందిరమ్మ లబ్ధి దారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటోడి సొంతింటి కళ నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**భీమదేవరపల్లి జూన్ 8(ప్రజాజ్యోతి) :** పేదింటోడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందని దశాబ్ద కాలం తర్వాత పేదోడు సొంతింటి నిర్మాణాలు, అరులందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లను అందిస్తామని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం మండలంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టడం హర్షనీయమని పలువురు అన్నారు. గత ప్రభుత్వ పాలకుల నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని 5 లక్షల రూపాయలతో నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చే ఏకైక లక్ష్యం ఇందిరమ్మ ఇండ్ల పథకమని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారని తప్పుడు ప్రచారాలతో నేడు ప్రజలను మభ్యపెట్టాలని బిఆర్ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇల్లు రాలేదని బాధపడవలసిన అవసరం లేదని త్వరలోనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు , మాజీ ప్రజా ప్రతినిధులు ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు యువజన కాంగ్రెస్ మండల నాయకులు, ఆయా గ్రామాల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి లు గ్రామ పంచాయతీ సిబ్బంది ఇందిరమ్మ లబ్ధి దారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మరిపెడ ప్రెస్ క్లబ్ సభ్యులు



**మరిపెడ, జూన్ 08 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ గా నియమించబడిన డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్ ను ఆదివారం మరిపెడ ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ నాయకులు లం బాడ ప్రజల ఆకాంక్షల ప్రతీక,డోర్నకల్ నియోజకవర్గం ప్రజలకు గుండె చప్పుడు అయినా జాటోత్ రామచంద్రునాయక్ కాంగ్రెస్ అధిష్టానం డిప్యూటీ స్పీకర్ గా నియమించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎస్టీ సామాజిక వర్గం నుంచి రాష్ట్రంలో సముచిత ప్రాధాన్యత కల్పించడంపై సర్వత్ర హర్షత్రేఖాలు వ్యక్తమవుతున్నాయన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనతి కాలంలోనే రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు స్వీకరించి,మరింత ప్రజాసేవ అందించే భాగ్యం కల్పించిన కాంగ్రెస్ అధిష్టానానికి డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్టానం తనపై ఎలాంటి బాధ్యత ఉంచిన శిరసావహిస్తానని అన్నారు.తన నియోజకవర్గ ప్రజలే తనకు దేవుళ్ళని, తాను ఏ పదవిని స్వీకరించిన నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడమే తన ధ్యేయమన్నారు.రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యేను సత్కరించే వారిలో మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా,ప్రధాన కార్యదర్శి రాంపల్లి వీరాంజి,గౌరవ సలహాదారు షేక్ సత్తార్ పాషా, పసునూటి వేణుగోపాల్,సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్,ఆర్గనైజేషన్ సెక్రటరీ జిన్నా లచ్చయ్య,ప్రెస్ క్లబ్ సభ్యులు అక్తర్ పాషా, కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్,నాయకులు పెండ్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయానికి పెద్దపీట వేసిన కాంగ్రెస్ పార్టీ

- టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య



**హసన్ పర్తి, జూన్-08(ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర కేబినెట్‌లో నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రంలో రాజభద్రయ్య పత్రికా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేసి వివేక్ వెంకటస్వామి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ లకు కూడా మంత్రి పదవి,డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాజభద్రయ్య కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయానికి కొదవలేదని మరోసారి రుజువైందని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు రాజభద్రయ్య ధన్యవాదాలు తెలిపారు.

## మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటు

దేవరకొండ, జూన్ 08(ప్రజా జ్యోతి ) పార్టీ సీనియర్ నేత, బిఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు.వారి మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్



ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని ఆయన మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు.తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు సుంకె తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లో దళిత బహుజనులు భాగస్వాములు కావడం హర్షణీయం


మల్లేపల్లి, జూన్ 9,(ప్రజాజ్యోతి):



మంత్రి వర్గ విస్తరణ లో ముగ్గిరికి చోటుకల్పించిన కాంగ్రెస్ అధిష్టానం.దళితుల నుండి వివేక్ వెంకటస్వామీ అడ్లూరి లక్ష్మణ్ బహుజన వర్గం నుండి వాకిటి శ్రీహరి ఇవ్వడం హర్షనియమని కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.మంత్రి వర్గంలో మరో మూడు బెర్తులు ఖాళీగా ఉండడం తో మంత్రివర్గంలో ఎస్టీ లంబాడ వర్గానికి చెందిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ గారికి కూడా చోటు కల్పించాలని ఎస్టీ జనాభాలో లంబడాలు ఎక్కువ జనాభా కలిగి ఉన్నారని కాంగ్రెస్ గెలుపులో వారి పాత్ర ఎక్కువగా ఉందని కావున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాలు నాయక్ గారికి అవకాశం కల్పించాలని వారు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

మల్లేపల్లి,జూన్ 9, (ప్రజా జ్యోతి): దేశ్ ముఖ్ కుంటా వాస్తవ్యులు యేకుల రాజారావు, విన్యాసమ్మ దంపతుల కుమారుడు ప్రజ్ఞ సాధన్ %-% రవళి వివాహ మహోత్సవంలో పీసీసీ సభ్యులు,



పిఎసిఎస్ చైర్మన్ డా. దూదిపాల వేణుధర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయనతో కలిసి రాంరెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎర్ర కృష్ణ, యూత్ కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి యేకుల అంబేద్కర్, యేకుల సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ మొయిన్ పాషా తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

కోదాడ టౌన్, జూన్ 8 (ప్రజా జ్యోతి): కోదాడ ఈఆర్ఎస్ ఇండోర్ స్టేడియంలో ఆది వారం రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు సూర్యాపేట జిల్లా సీనియర్ మహిళల ,పురుషుల జట్లను ఎంపిక



చేసినట్లు బాల్ బ్యాడ్మింటన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి తోట రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 25 మంది క్రీడాకారులు రాష్ట్ర పోటీలకు వివిధ విభాగాల నుండి ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచింగ్ లు ఖాజా, పజిల్ నిసార్ ఖాజజలీల్, క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

నాంపల్లి,జూన్,08(ప్రజాజ్యోతి): మండలంలోని నేరళ్లపల్లికి చెందిన శివర్ల సత్తయ్య కుమారుడు శివర్ల నాగరాజు ప్రమాదవశాత్తు మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ వారి కుటుంబ



సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రమశాఖ బచ్చనబోయిన రమేష్, గునేబోయిన యాదయ్య, మల్లయ్య , మాద రమేష్,బచ్చనబోయిన కొండల్ ,వంగూరి సైదులు, ఎడ్ల వెంకన్న , శ్రీరాములు, లింగస్వామి, మేకల రాజు , కర్నాటి అంజి, పల్లె క్షత్రయ్య, చందుపాషా, సైదుసేన్, హస్సేన్, బారి యాదయ్య , టేకులపల్లి వెంకన్న,ఎడ్ల చంద్రయ్య, ఎడ్ల అంజి,శ్రీశైలం, ఆక నర్సింహా, ఆక లింగయ్య నరసమ్మ,ఎడ్ల పెద్దులు, మదగోని మారయ్య, ఉడుత యాదయ్య,పల్లె అంజనేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## జవహర్ లాల్ బాలకేంద్రం ఏర్పాటుకు కృషి

### విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి
### ముగిసిన వేసవి డాన్స్ శిక్షణ శిబిరం
### జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు
### తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల

కోదాడ టౌన్,జూన్ 8(ప్రజా జ్యోతి): కోదాడలో జవహర్ లాల్ బాలకేంద్రం ఏర్పాటుకు మంత్రి ఉత్తమ్,



ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ల సహకారంతో కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కోదాడ తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో రిషి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 45 రోజులపాటు నిర్వహించిన సమ్మర్ డాన్స్ కోచింగ్ లో శిక్షణ పొందిన 30 మంది విద్యార్థులకు డాన్స్ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావు తో కలిసి ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న భరతనాట్యం, పేరిణి నృత్యలను కోదాడ రిషి డాన్స్ లో శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో




నిర్వహించే ప్రదర్శనల్లో పాల్గొని కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని అందుకు ఎంతగానో కృషి చేస్తున్న డాన్స్ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావు ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రిషి డాన్స్ అకాడమీ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావు, లేడీ డాన్స్ కోచర్ లు ప్రవళిక, వర్షిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి చివరి వరకు జీవించిన బచ్చలకూరి జార్జి

### నిరక్షరాస్యత అంటరానితనం రూపుమాపేందుకు జార్జి విశేష కృషి
### బచ్చలకూరి జార్జి లేని లోటు తీర్చలేనిది
### విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య

కోదాడ టౌన్, జూన్ 8 (ప్రజా జ్యోతి): నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి అందరికీ ఆదర్శప్రాయంగా బచ్చలకూరి జార్జి చివరి వరకు జీవించారని విశ్రాంత ఉపాధ్యాయుల



సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, రచయిత,తెలంగాణ ఉద్యమకారుడు, హేతువాది బచ్చలకూరి జార్జి సంతాప సభలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేద దళిత కుటుంబంలో జన్మించి స్వయం శక్తితో ఎదిగి ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థానాలు చేరెందుకు కృషి చేశారని దళితుల్లో నిరక్షరాస్యత, అంటరానితనాన్ని రూపుమాపేందుకు తన భార్యతో కలిసి చదువు వెలుగు ఉద్యమంలో పని చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అణచివేత, కుల వివక్ష, అవినీతి, అక్రమాలు మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేశారని ఆయన సేవలను స్మరించారు. జార్జి మృతి సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి పందిరి రఘువర ప్రసాద్, పొట్ట జగన్మోహన్ రావు, విద్యాసాగర్, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నగూడెంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ

నిడమనూరు, జూన్ 08(ప్రజాజ్యోతి): మండలంలోని రాజన్నగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠ, దేవతల



విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా, భక్తి శ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంటా బంధుమిత్రువులతో కళా కళా.. ఊరంతా సందడి వాతావరణంలో కనులపండువగా బొడ్రాయి(నాభిశిల) ప్రతిష్ఠ, ముత్యాలమ్మ, కోటమైసమ్మ, మైసమ్మ ,ఈదమ్మ దేవత విగ్రహాలు ప్రతిష్టించారు. ప్రతిష్ఠ సందర్భంగా యజ్ఞాలు, హోమాలతో పూజాధికాలు నిర్వహించారు.సుమారు 5 వేల మందికి పైగా అన్నదానం నిర్వహించారు. మూడు రోజులుగా రాజన్నగూడెం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంలో రూ.40 లక్షల వ్యయంతో



పూజాధికాలు,హోమాలు, వ్రతాలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. దేవతల రూపంలో కళాకారుల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. దేవత విగ్రహాల ఊరేగింపు, ఆలయాల నిర్మాణంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ నిర్వహించారు. రామాలయంలో విమానకలశం, సుదర్శనచక్ర ప్రతిష్ఠ, నవగ్రహ మండపం, దేవి విగ్రహాలను ప్రతిష్టించారు.ఈ పూజ కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ ముంగిజ్యోతి శివమారయ్య, మండలి చినలింగయ్య, మజ్జిగపు లక్ష్మీ వెంకట్,మజ్జిగపు దయాకర్ రెడ్డి,నాగిరెడ్డి,రామకృష్ణ, మండలి పుల్లయ్య వినోద్, మండలి నాగేందర్,సత్యనారాయణ, ఉమ్మడి వెంకట్ రెడ్డి, మజ్జిగ నాగిరెడ్డి, బొడ్డు రవి, శ్రీనివాస్,ప్రభాకర్, రాముడు,పురోహితులు కృష్ణమాచార్యులు, కొంకపాక రాధాకృష్ణమూర్తి,మారవజుల శ్రీనివాస్ శర్మ, మోహన్ శర్మ, ,తదితరులు, పాల్గొన్నారు.

## జీరో అనుమతులతో జోరుగా మట్టి నిలువలు

### బట్టీల నిర్వహణ కోసం సర్వం సిద్ధం

చింతపల్లి జూన్ 04 (ప్రజాజ్యోతి) చింతపల్లి మండలం కాలుష్య కోరల్లో కొట్టుమిట్టాడుతుంది. రోజుకు కొత్తబట్టితో గ్రామాలు కాలుష్యంతో కొట్టుమిట్టడుతున్నాయి.మండలం



చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు 20 ఇటుక బట్టీలను నిర్వహిస్తుండడంతో పొగతో కూడిన కాలుష్యం గ్రామాలను కబలిస్తుంది. ఇప్పటికే నసర్లపల్లి గ్రామంలో ఉన్న దాదాపు ఎనిమిది ఇటుక బట్టీలను తొలగించాలని ఆ గ్రామ ప్రజలు జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేయడంతో పాటు ఇటుక బట్టీల నుండి వచ్చే సమస్యలను తెలిపారు.చింతపల్లి మండల కేంద్రంలోని బాలాజీ కాటన్ మిల్లు సమీపంలో నల్లమట్టి నిలువ గుట్టలను తలపిస్తుంది.గతంలో ఇక్కడే కొన్ని వందల తిప్పర్ల మట్టిని నిలువచేసి ఎలాంటి అనుమతులు లేక పోవడంతో బట్టి నిర్వహణ కొనసాగలేదు. మల్లి ఇప్పుడు అదే తతాంగం కొనసాగుతుంది.ఇలా పూటకో కొత్త ఇటుక బట్టీలు వెలుస్తుండటంతో గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు..ఇటుక బట్టీలు నిర్వహించాలంటే రెవెన్యూ శాఖ తో పాటు,, పొల్యూషన్,, గ్రామపంచాయతీ అనుమతి,,దీంతో పాటు మరి కొన్ని అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలు నిర్వహిస్తూ బట్టీల వద్ద తిప్పర్లతో వేల కొద్దీ నల్ల మట్టిని నిల్వ చేస్తున్నారు.దీంతో అ ప్రాంతం మొత్తం గుట్టలను తలపించేలా ఉన్నాయి.అయితే మట్టి తరలించడానికి మైనింగ్ అధికారులతో అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.ఎలాంటి



అనుమతులు లేకుండా నల్ల మట్టిని నిల్వ చేస్తున్నారు.దీంతో మట్టికి సంబంధిత అధికారులపై మండల ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమంగా మట్టిని నిల్వ చేసిన వారిమీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**మైనింగ్ ఏ.డి శ్యామ్యూల్ జాకబ్ వివరణ:**

అనుమతులు లేకుండా ఎక్కడైనా ఇటుక బట్టీల కోసం మట్టిని నిల్వ చేస్తే ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏ.డి శామ్యూల్ జాకబ్ హెచ్చరించారు.

## సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

### సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ

నడిగూడెం, జూన్ 8 ,ప్రజా జ్యోతి: నడిగూడెం: జూన్10,11,12 తేదీలలో హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న పార్టీ జిల్లా కమిటీ సభ్యులకు, మండల కమిటీ సభ్యులకు మూడు రోజులపాటు రాజకీయ చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ప్రజలపై పెనుబారం మోపుతుందన్నారు. ఆదివాసి హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులను హతం



చేస్తుందన్నారు. చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నరమేధాన్ని చేస్తుందన్నారు. మరోపక్క పాకిస్తాన్ తో చర్చలు జరుపుతూ కాల్పుల విరమణ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం మరోపక్క ఈ దేశ పౌరులైన మావోయిస్టుల పై మారణ హోమం సృష్టిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి 10 సంవత్సరాలు అవుతున్న భౌగోళిక తెలంగాణగా మాత్రమే అవతరించిందన్నారు. విద్య, వైద్యం, ఉద్యోగాలు, ఉపాధి నేటికీ తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి గారు, తదితరులు హాజరవుతున్నారని చెప్పారు.

## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాలేదని మనస్థాపంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

చండూరు జూన్ 8 (ప్రజా జ్యోతి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాలేదని మనస్థాపంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం చండూరులో వారు మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి గతంలో బిజెపి పార్టీలో చేరినప్పుడు కాంగ్రెస్ అధిష్టానం, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలంటే రాజగోపాల్ రెడ్డి లాంటి నాయకులు కాంగ్రెస్ పార్టీకి ఎంతైనా అవసరం



ఉందని, మంత్రి పదవిని ఇస్తామని నచ్చజెప్పి పార్టీలో చేర్చుకున్నారని వారు తెలిపారు. అలాగే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలవడన్న సమాచారం ఉన్నందున రాజగోపాల్ రెడ్డి కి మీరు భువనగిరి అభ్యర్థిని గెలిపించుకొని వస్తే మంత్రి పదవి ఇస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెప్పిందని వారు గుర్తు చేశారు. ఇప్పుడు రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రానందున వెనుకబడిన మునుగోడు ప్రాంతం అభివృద్ధి చెందదు అని మనస్థాపానికి గురిచేసిందని అందుకుగాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు గిరిబాబు తెలిపారు.

## కారుఢీకొని మహిళ మృతి

మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజాజ్యోతి ): రోడ్డు దాటుతున్న మహిళను కారు బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మిర్యాలగూడ మండలం కిష్టాపురం శివారులో శనివారం రాత్రి జరిగింది. రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ కు చెందిన మృతురాలు పొట్లూరి అలివేలు (35 ), తన తల్లి బొజ్జ యశోదతో కలిసి శనివారం సొంత పనుల కోసం ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరుకు వెళ్ళింది. పనులు ముగించుకొని తిరిగి సాయంత్రం గుంటూరు నుండి మిర్యాలగూడ వచ్చేందుకు లారీ ఎక్కి వస్తుండగా, మిర్యాలగూడ



సమీపంలోని కిస్టాపురం వద్దకు రాత్రి 10 గంటల సమయంలో లారీ చేరుకుంది.కాగా డ్రైవర్ లారీని రోడ్డు పక్కగా నిలిపి బహిర్భూమికి వెళ్ళగా, అదే సమయంలో మృతిరాల అలివేలు తల్లి యశోదలు మూత్ర విసర్జన కోసం రోడ్డు దాటి వెళ్లి తిరిగి లారీ వద్దకు వచ్చేందుకు రోడ్డు దాటుతుండగా, గుంటూరు నుండి మిర్యాలగూడ వైపు వెళుతున్న కారు వేగంగా వస్తూ అలివేలు ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు తల్లి యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

## మూగజీవాలను ఢీకొట్టిన టిప్పర్

### మూడు గేదెలు రెండు దూడలు మృతి

మిర్యాలగూడ, జూన్ 08,( ప్రజాజ్యోతి ): తప్పిపోయిన పాడి గేదెలను వెతికి తీసుకువస్తుండగా... డ్రైవర్ నిర్లక్ష్యం టిప్పర్ అతివేగానికి మూగజీవాలు బలైన సంఘటన శనివారం అర్ధరాత్రి మిర్యాలగూడ మండలం అవంతిపురం వద్ద జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి అవంతిపురం





గ్రామానికి చెందిన సిరికొండ వెంకటమ్మకు చెందిన మూడు గేదెలు రెండు దూడలు మేత కోసం వెళ్లి శనివారం తప్పిపోయాయి. తప్పిపోయిన గేదెలను వెతుకుతూ అనేక చోట్ల గాలింపు జరపగా చివరకు గ్రామ శివారులో దొరికాయి. వాటిని ఇంటికి తోలుకొని వస్తుండగా ఆలగడప నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న టిప్పర్ అతివేగంగా,అజాగ్రత్తగా వచ్చి మూగజీవాలను బలంగా ఢీకొట్టడంతో మూడు గేదెలు ఒక దూడ అక్కడికక్కడే చనిపోగా, మరో దూడ తీవ్రంగా గాయపడింది. జీవనాధారంగా ఉన్న పాడి గేదలు కళ్ళముందే చనిపోవడంతో, కుటుంబ సభ్యులు బోరున విలపించారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకటమ్మ ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

# ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా

## – రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 8.** చాముండేశ్వరి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి ఎప్పుడు ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో చాముండేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ గా పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, ధర్మకర్తలుగా నార్ల వెంకటేశం, నర్రాగుల ఎల్లయ్య, నిమ్మ రాజేశ్వరి, పులే బోయిన రమేష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై సందర్భంగా మాట్లాడారు. దోమకొండ చాముండేశ్వరి ఆలయం మహిమగల దేవత అని ఆలయ అభివృద్ధి కోసం గతంలో ప్రభుత్వపరంగా, సొంత నిధులను సైతం అందించి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేశానని అన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు మహంకాళి జాతరకు బోనాలు పెట్టుకునేందుకు షెడ్డు ఏర్పాటుకు కొంతమంది విరాళా ధాతల తోపాటు తాను ప్రభుత్వ సహకారంతో పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రజలు భక్తి మార్గంతో పాటు అందరికీ ఉపయోగపడే పనులను సమాజం కోసం ప్రతి ఒక్కరి కృషి చేయాలని అన్నారు. చాముండేశ్వరి ఆలయం ప్రస్తుతం ప్రభుత్వ దేవాదాయశాఖ ఆధీనంలో ఉంటుందని భక్తుల సౌకర్యం కోసం ఆలయంలో మరింత రూపురేఖలు మార్చుకోవాలని అన్నారు. అందరి కృషి ఉంటేనే ఆలయాల అభివృద్ధి తో పాటు గ్రామాల అభివృద్ధి ముందుకు సాగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు దోమకొండ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అ'పూర్వ' కలయిక కన్నుల పండగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 8.** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో కన్నుల పండగగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఇట్టి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షట్కర్ పాల్గొని ఈ అపూర్వ కలయికలో గత 35 సంవత్సరాలుగా విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు కలుసుకొని ఫరీద్ పెట్ గ్రామ%శీ% లో ఉన్న ప్రైమరీ హై స్కూల్ పాఠశాలల తరగతుల గదులు నాడు నేడు పాఠశాల ఏ విధంగా ఉండేదో దానికి రూపురేఖలు ఆహ్లాదకరమైన ఆటవస్తులు ప్రహరీ గోడ నూతన అంగులతో రంగులు సోలార్ లైట్లు కంప్యూటర్ ల్యాబ్ మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ గ్రౌండ్ ఫ్లోర్ కావలసిన మరమతులు చేసి మరియు గ్రామంలో చదువుకున్న ఉద్యోగులు వృత్తి నిపుణులు పూర్వ విద్యార్థులు సహాయ సహకారాలతో చిన్ననాటి గుర్తులను నెమరు వేసుకున్నారు. మరియు అప్పుడు బోధించిన గురువులను ఉపాధ్యాయులు సన్మానం చేసి పాదాభివందనం చేశారు. మరియు చదువుకున్న విద్యార్థులకు మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు రూపన బహుమతులు అందించారు. మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షట్కర్, కామారెడ్డి తొలి జిల్లా కలెక్టర్ సత్యనారాయణ, ప్రముఖ విద్యావేత్త వ్యాపార పారిశ్రామికవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి పాల్గొని బడికి కావలసిన అన్ని అవసరతలు ఆర్థిక వనరులు ప్రభుత్వపరంగా గాని ప్రత్యక్షంగా గాని పరోక్షంగా వ్యక్తిగతంగానే అందిస్తామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు మరియు పూర్వ ఉపాధ్యాయులకు ఘనంగా శాలువలతో సన్మానం చేసి మెమొంటోలు, పుష్ప గుచ్ఛం అందజేశారు. ఇట్టి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం లో ప్రతి ఒక్కరు పాల్గొన్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అసైన్డ్ భూములకు స్వష్థ హక్కులు కల్పించాలి

## – ప్రభుత్వ సలహాదారుకు వినతిపత్రం ఇచ్చిన జనగామ గ్రామస్తులు



**బిబిపేట ప్రజాజ్యోతి జూన్ 8.** అసైన్డ్ భూములకు శాశ్వతమైన హక్కులు కల్పించాలని కోరుతూ ఆదివారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ని బీబీపేట మండలం జనగామ గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఆదివారం పాల్వంచ మండలం పరిధి పేట గ్రామంలో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన షబ్బీర్ అలీ నీ కలిసి అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు లేకపోవడంతో భూ యజమానులు తమ భూమి ఎప్పుడు ప్రభుత్వం తీసుకుంటుందోనని మదన పడుతున్నారని అందుకోసం అసైన్మెంట్ భూములకు స్వాస్థ్యకులు కల్పించాలని కోరుతున్నామని జనగామ గ్రామానికి చెందిన పాత స్వామి, పాత రాములు, పాత గోపి తదితరులు షబ్బీర్ అలికి వినతిపత్రం అందజేశారు.

### మహనీయుల విగ్రహాలకై అనుమతి కోసం
### వినతి పత్రం ఇచ్చిన అంబేద్కర్ సంఘం నాయకులు



**బిబిపేట ప్రజాజ్యోతి జూన్ 8.** బీబీపేట మండలంలోని జనగామ మర్రి వద్ద కూడలిలో చత్రపతి శివాజీ, మహారాజ్ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్, మహాత్మ పూలే యొక్క విగ్రహాలకు అనుమతి ఇప్పించగలరని జనగామ అంబేద్కర్ సంఘం సభ్యులు బిబిపేట మండల కమిటీ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ లకు వినతి పత్రం అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భూమా గౌడ్, పరకాల రవి, అంబేద్కర్ సంఘం నాయకులు ఆకుల బాబు, బెల్లె రాజబాబు, పాత స్వామి, జనగామ గణేష్, ఆకుల దయాకర్, పాత అశోక్, దినేష్, నర్మల్ రామచంద్రం, నాని, పాత గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతోనే భవిష్యత్

## ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి

**కడప,ప్రజాజ్యోతి జూన్ 8**దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కృంచడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగా. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని పక్కన పెట్టరాదు. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ గతంలో నివేదిక ఇచ్చినా..దేశం కోసం వీటిని నిర్మించాల్సిందే. కేంద్రప్రభుత్వ దగా స్పష్టమవుతోం. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించిం. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపిం. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేకలో పేర్కొం. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాక మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించాలి. మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేకను గురించి ప్రస్తావించలేదంటేనే కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోం.. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడిం. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనలో కాలయాపన చేసిం. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోం. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిపివేసిం. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చిం. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగా. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.

# ఆర్మూర్ మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలకు అడ్డే లేదు


- ఆ కాలనీలో ఏంజరుగుతోంది? ప్రభుత్వ స్థల బోర్డు ఎక్కడ? - సెట్ బ్యాక్ లేకుండానే భారీ చిన్న కట్టడాలు
- ఇరిగేషన్ స్థలాల్లోనే బోర్లు సర్వీస్ సెంటర్లు - భూగర్భ జలశాఖఅనుమతులు లేకుండానే బోర్లు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్న కాలనీవాసులు











**ఆర్మూర్ జూన్ 8 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ ఈమధ్య చాలాసార్లు వార్తల్లో కేక్కుతుంది ఎందుకు? ప్రజా ప్రతినిధుల పాలన ముగిసి పోయిన అనంతరంఅధికారుల ఇంచార్జ్ పాలన నడుస్తుంది మున్సిపల్ కమిషనర్,బాధ్యత గా ప్రత్యేక అధికారిఅడిషనల్ కలెక్టర్,ఇన్చార్జిగా విధులలో భాగస్వాములు గా కొనసాగుతున్నారు.ప్రభుత్వం ఎన్నికలునిర్వహించకపోవడంతో మున్సిపల్ పాలన బాధ్యతలను సవ్యంగా చూసుకుంటున్నారు.ఇది అదునుగా భావించిన కొందరు.వ్యక్తులు ఆర్మూర్ మున్సిపాలిటీ పరిధిలోని కోటార్మూర్ లోని సర్వేనెంబర్202 లో ఒక ఎకరం ఏడు గుంటల భూమి ప్రభుత్వానికి చెందినదిగా గత ఎమ్మార్వో సర్వే చేసి అక్కడ బోర్డులు ఏర్పాటు చేశాడు ఇది ప్రభుత్వానికి చెందిన స్థలం అని బోర్డును ఆ స్థలంలో బిగించారు. అయితే ప్రస్తుతం ఆ బోర్డు కనబడకుండా చేసి కొందరు కబ్జా చేసి టక్టర్లు జెసిబి లతో చదును చేసి వెంచర్ ఏర్పాటుచేసి ప్లాట్లుగా మారుస్తున్నారు. ఫ్లాట్ ఫ్లాటుకు ఒకే దగ్గర పదుల సంఖ్యలో బోర్లు వేశారు.ఆ కాలనీలో అంతా జరుగుతున్న మున్సిపల్ అధికారి.అధికారులు అటువైపు చూడకుండా ఉండడం ఏంటని పలు అనుమానాలకు తవిస్తోంది ప్రభుత్వ స్థలాన్ని కాపాడవలసిన బాధ్యత అటు మున్సిపల్,ఇటు రెవెన్యూ, ఇరిగేషన్, అధికారులకులేదా? కోట్లల్లో విలువచేసే భూములపై ఎందుకుఇంత అశ్రద్ధగా వ్యవహరిస్తున్నారో తెలియడం లేదు ఆమ్యమ్యాలు ఏమైనా పుచ్చుకొని అటువైపు వెళ్లలేకుంటున్నారా?అని అనుమానాలైతే వ్యక్తమవుతున్నాయి.

**వాల్టా చట్టాన్ని ఉపయోగించారా ఉల్లంఘించరా?**

ఒకే దగ్గర పదుల సంఖ్యలో బోర్లు వేయడంలో భూగర్భ జలశాఖ అనుమతులు ఉన్నాయా? అంత అత్యవసరంగా వేయవలసిన అవసరం ఏముంది? నిబంధనలను పాటిస్తున్నారా?అధికారులకు సమాచారం ఉందా వారి ఇష్టానుసారంగానే పనులను కొనసాగిస్తున్నారా? ప్రభుత్వ అధికారులు సర్వే చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలి లేదంటే అక్కడ నిర్మాణాలు చేసుకున్న తర్వాత ఏమిచేయలేని పరిస్థితి ఎదురు కావచ్చు గతంలో అధికారుల పెట్టిన హద్దులను కొందరు. మొరం పోసి చెరిపేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి గనుక ఆ కాలనీలో ఎందరో పేదవారు.కిరాయికి అద్దె ఇళ్లల్లో ఉంటున్నారు.అలాంటి వారికి ప్రభుత్వ స్థలం ఇచ్చి ఆదుకోవాలని ఆ కాలనీవాసులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు.






# బంగారం ధరల దోబూచులాట

## స్వల్పంగా తగ్గిన ధరలు

**న్యూఢిల్లీ,జూన్8:** బంగారం ధరలు అటుఇటుగా లక్ష దగ్గర దోబూచులాడుతున్నాయి. కొనుగోళ్లు భారీగా పడిపోయాయని అంచనాలు ఉన్నా ధరల్లో మాత్రం తగ్గుదల కానరావడం లేదు. బంగారం భారత దేశ సంస్కృతిలో ఓ భాగం. మిగిలిన దేశాలతో పోల్చుకుంటే భారత్‌లోనే బంగారం వాడకం అధికంగా ఉంటుం. మరీ ముఖ్యంగా ఆడవాళ్లు బంగారం వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ ఉంటారు. అన్ని శుభకార్యాల్లో బంగారానికి పెద్దపీట వేస్తారు. ఏ పని చేసినా బంగారంతో ముడిపడి ఉంటుం. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర మళ్లీ లక్ష దగ్గరకు చేరిం. బంగారం కొనాలనుకునే వారికి షాక్ ఇచ్చిం. అయితే, గత కొన్ని రోజుల నుంచి వరుసగా పెరుగుతూ పోతున్న బంగారం ధరలు శనివారం స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,300 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,600 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,700 రూపాయల దగ్గర ట్రేడ్ అయిం. నిన్నటితో పోల్చుకుంటే ప గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గిం. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,590 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,290 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,690 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోం. ?మే నెల చివరి వారం వరకు వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, జూన్ ప్రారంభం నుంచి వెండి ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదు. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 10,700 దగ్గర ట్రేడ్ అయిం. కేజీ వెండి ధర 1,07,000 దగ్గర ట్రేడ్ అయిం. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగిం. 100 గ్రాముల వెండి ధర నేడు 10,710 దగ్గర ట్రేడ్ అవుతోం. కేజీ వెండి ధర 1,07,100 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలి ! (ఆధ్యాత్మికం )

**తిరుమల,జూన్8:** భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలామంకి ఉండదు. అలా చేస్తేనే విజయం సాధిస్తాం. ఏదైనా ప్రణాళిక, పద్ధతి అవసరం. భగవంతుడి మీద భారం వేసి మిన్నకుంటే కుదరదు. ఎందుకంటే మనం వర్తమానానికి మనమంతా బందీలం అని గుర్తించాలి. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించేదానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి. మున్ముందు అంతా మంచే జరుగుతందని ఊహించాలి. అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం– మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెవిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపే మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం– మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెవిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపే మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!

## డిబిఎఫ్ జిల్లా కార్యదర్శిగా బ్యాగరి వేణు ఎన్నిక

రాయపోల్ జూన్ 8 ప్రజా జ్యోతి
సిద్దిపేట జిల్లా కేంద్రములో ఆదివారం నిర్వహించిన డిబిఎఫ్ జిల్లా 10 మహాసభ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా డిబిఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా నిర్వహించారు జిల్లా కార్యదర్శిగా ఎకగ్రీవంగా బ్యాగరి వేణు ఎన్నికైనారు.



ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ ఈ మహాసభకు ముఖ్యాఅతిథిగా ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య హాజరై మహాసభను ప్రారంభించాగా అనంతరం జరిగిన జిల్లా కమిటిలో బ్యాగరి వేణును కార్యదర్శిగా ఎన్నికైనందున డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్,రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.
నాపై నమ్మకంతో నాకు బాద్యత అప్పిగించినందున దానిని కాపాడుకుంటూ పెద ప్రజల పక్షాన కొట్లాడుతానన్నారు.

## మా కళాశాలలో చేరండి

జగదేవపూర్: జూన్ 08(ప్రజాజ్యోతి)
మా కళాశాలలో చేరండి.. మంచి విద్య బోధన ఉంటుందని.. వసతులు బాగున్నాయని జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజన్న కోరారు. ఆదివారం మండలంలోని దౌలాపూర్, జగదేవపూర్, గొల్లపల్లి, బీజీ



వెంకటాపూర్ గ్రామాలతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా కొండేటి చెరువు, పుట్టగూడెం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పదవ తరగతి పాసైన విద్యార్థులను గుర్తించి వారికి ప్రభుత్వ కళాశాలలపై అవగాహన కల్పిస్తూ అడ్మిషన్లు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య బోధన ఉ ంటుందని అనుభవం గల అధ్యాపకులు ఉన్నారని వివరించారు. దాంతోపాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. జగదేవపూర్ కళాశాలకు మంచి చరిత్ర ఉందని ఇక్కడ చదివిన ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని వివరించారు. చుట్టుముట్టు గ్రామాలలో పదో తరగతి పాసైన విద్యార్థులు జగదేవపూర్ ప్రభుత్వ కళాశాలలో చేరాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీధర్, మోహన్ దాస్, సతీష్ పూర్వ విద్యార్థులు

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్దిదారులకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలి

**పనులవద్ద కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి**

**బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

రాయపోల్ జూన్ 8 ప్రజా జ్యోతి
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు సాకుతో నిలిపివేసిన ఉపాధి హామీ జాబ్ కార్డు ల జారీ నిర్ణయాన్ని ఉ పసంహరించుకొని జాబ్ కార్డు ల జారీ ని నిరంతరం కొనసాగించి చట్టం స్ఫూర్తి ని కొనసాగించాలని,పనుల వద్ద కూలీలైన హక్కుదారులకు కనీస సౌకర్యాలు కల్పించాలని,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పతకం లబ్ధిదారులకు అర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు సోమవారం నాడు గజ్వేల్ విలేఖరుల సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు పేరుతో ఉపాధి హామీ చట్టానికి విరుద్దంగా జాబ్ కార్డులలో పేర్ల నమోదు, నూతన జాబ్ కార్డుల జారిని నిలిపివేశారని, జాబ్ కార్డుల జారిని నిలిపివేయడమంటే ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘన లకు పాల్పడటమే అవుతుందని అన్నారు.
కనుక జాబ్ కార్డు లలో పేర్ల నమోదు, నూతన జాబ్ కార్డు ల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.
అదే విధంగా చట్టానికి విరుద్దంగా తొలగించిన జాబ్ కార్డుల ను తిరిగి యాక్టివ్ గా మార్చాలని,
పని ప్రదేశంలో కనీస వసతులైన నీరు,నీడ,మెడికల్ కిట్స్ లను అందుబాటులో వుంచాలన్నారు.రద్దు చేసిన వేసవి అలవెన్స్ ను తిరిగి చెల్లించాలని,పనిముట్లైన పార,గడ్డపార,గంపలు,
టెంట్ లు,మెడికల్ కిట్స్ పథకం ప్రారంభ దశలో పంపిణి చెసినవే తప్ప కొత్తగా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.కూలీలకు పనిముట్లను వెంటనే పంపిణీ చేయాలన్నారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోస పథకం లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలాలు ప్రైవేటు పాఠశాలలుగా మారాయి...

**- ప్రభుత్వ పాఠశాలల గోడలపై చదువుకునే విద్యార్థుల చిత్రపటాలు మాయం**

**- గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలపై చిత్రపటాలు వేయిస్తే ఇప్పటి ప్రభుత్వం చిత్రపటాల మాయం చేశారు అని పలువురు ఆరోపణ**

మనోహరాబాద్, జూన్ 08,( ప్రజా జ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం అధికార పార్టీలో ఉండి ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు



పాఠశాలలుగా మార్చారు. వేసవికాలం ముగించుకొని చిన్నపిల్లలు పలు తరగతుల వరకు చదువుకున్న విద్యార్థులు విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లాలంటే ప్రభుత్వ పాఠశాల గోడలపై చూస్తే ఇది ప్రభుత్వ పాఠశాలన ప్రైవేటు పాఠశాలన అన్న విధంగా మార్చారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల గోడలపై చిన్నపిల్లల బొమ్మలు పెన్సిల్ బుక్స్ స్కేల్స్ చిత్రపటాలు ఉండేవి కానీ ఇప్పుడు చూసేసరికి స్కూల్ మొదలయ్యే ముందట రాష్ట్ర ప్రభుత్వం చిత్రపటాలను మాయం చేశాయని పలువురు ఆవేదన చెందుతున్నారు.

ప్రభుత్వ ఉద్యోగస్తులే వారి పిల్లల ప్రైవేటు స్కూల్లో చదువుకుంటున్నారని చదువుకునే మా పిల్లల ఇష్టం కూడా లేకుండా చేస్తున్నారని మండల వ్యాప్త తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఈ ప్రభుత్వ పాఠశాలలను చూస్తుంటే రంగు మార్చగానే ప్రైవేటు పాఠశాలల ప్రైవేట్ గెస్ట్ హౌస్ల అన్న విధంగా ఉ న్నాయని కల్వరి విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల గోడలపై విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన చిత్రపటాలు వేయించాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### ఎం ఈ ఓ ని వివరణ :

ప్రభుత్వ పాఠశాలలపై చిత్రపటాలు తూర్చివేసి తెల్లటి సున్నం వెయ్యడం విషయంలో మండలంలోని ఏ ప్రధానోపాధ్యాయుడు సమాచారం ఇవ్వలేదని ఎంఈఓ మల్లేశం తెలిపారు. ఇతర వివరాల ఏవైనా ఉ ంటే ప్రధాన ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోండి అని ప్రజా జ్యోతి కి వివరణ ఇచ్చారు.
ఎంఈఓ మల్లేశం,

## తునికి నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న న్యాయమూర్తి.....అర్జున్

**ఎన్.ఐ.ఏ. అధికారి విశాల్ గౌతమ్**

కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 8

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న మేడ్చల్ న్యాయమూర్తి అర్జున్, ఎన్ఐఏ అధికారి విశాల్ గౌతమ్, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ముందుగా దేవాలయ ఈ.ఓ. రంగా రావు గ్రామ పెద్దలు ఘనంగా పూర్ణ ఖుంభం తో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ పూజారులు శివప్పు,రాజేష్ లు ఆలయంలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు .
ఈ సందర్భంగా అతిథులను ఆలయ ఈవో రంగారావు తునికి గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.
న్యాయమూర్తి అర్జున్, ఎన్.ఐ.ఏ.ఆఫీసర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉ



ండాలని ఆ భగవంతుని కోరుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.
దేవస్థాన ఈ.ఓ.రంగారావు ను అడిగి న్యాయమూర్తి దేవస్థానానికి చెందిన చరిత్రను, ఆచారాలను తెలుసుకున్నారు. దేవస్థానం సమీపంలో సంప్రదాయబద్దంగా కొనసాగుతున్న ఆచారాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన దేవస్థానాన్ని సందర్శించుకోవడం సంతోషం వ్యక్తం చేస్తూ, దేవస్థాన నిర్వహణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కౌడిపల్లి %ూ×% రంజిత్ కుమార్ రెడ్డి , కోర్టు కానిస్టేబుల్ దిలీప్
మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి మాజీ సర్పంచ్ సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ స్టార్స్ క్రికెట్ లీగ్ అనేది యువ క్రికెటర్లకు ఒక వేదిక

**ఎం ఈ ఓ యాదగిరి**
**-ప్రధానోపాధ్యాయులు సాంబయ్య**

వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 8

యంగ్ స్టార్ క్రికెట్ లీగ్ నేషనల్ టోర్నమెంట్లో భాగంగా ఏ. వై. ఆర్. క్రికెట్ గ్రౌండ్ బి.యన్ రెడ్డి నగర్,హైదరాబాద్ యందు క్రికెట్ టోర్నమెంట్ గత నెలలో నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు సమయ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి లో పదవ తరగతి చదువుతున్న శశ్రీత్ గౌడ్ చర్లపల్లి గ్రామస్తుడు తెలంగాణ స్టేట్ టీం క్యాంపుకు అండర్ 14 కు ఎంపిక కావడం జరిగిందని, ఈ విద్యార్థిని ని మండల విద్యాధికారి ఏ యాదగిరి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మరియు ఉ పాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు. జీవితంలో తెలంగాణ టీం మరియు ఇండియా టీం కీ సెలక్షన్ కావాలని సూచించారు. ఈరోజు బడిబాటలో భాగంగా చర్లపల్లి గ్రామానికి సందర్శించినప్పుడు మిగతా గ్రామస్తులు అందరు కలిసి విద్యార్థిని సన్మానం చేయడం జరిగింది. విద్యార్థి



గ్రామంలో ఉన్నటువంటి మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి మరియు గ్రామస్తులు పెంటా రెడ్డి, మహిపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి జీవితంలో రాష్ట్ర స్థాయికి,నేషనల్ స్థాయికి ఎదిగి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామస్తులు కొనియాడారు.

## భార్య కాపురానికి రాదేమోనని

**- భర్త ఊరేసుకుని ఆత్మహత్య**

**- నిర్మల్ నగర్ గ్రామంలో ఘటన**


జగదేవపూర్: జూన్ 08(ప్రజాజ్యోతి)
భార్య కాపురానికి రాదేమోనని తీవ్ర మనస్తాపం చెందిన భర్త ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నిర్మల్ నగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై చంద్రమోహన్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కర్రే కిరణ్(27) గత ఐదేళ్ల క్రితం కామారెడ్డికి జిల్లాకు చెందిన నీరజ అనే అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అప్పటినుండి గ్రామంలోనే ఉంటూ వ్యవసాయ పనులతో పాటు పెయింటింగ్ పనులు నిర్వహిస్తున్నాడు. నీరజ గజ్వేల్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో పనిచేస్తుంది. కాగా ఇటీవల భార్యాభర్తల మధ్య కుటుంబ విషయాలలో వివాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో గత కొన్ని రోజుల క్రితం భార్య నిరజ ఇంట్లో చెప్పకుండానే వెళ్ళిపోయింది. అనంతరం భర్త కిరణ్ తన భార్యకు సెల్ ఫోన్ కు సమాచారం తెలుసుకోవడానికి ఫోన్ చేయగా ఫోన్ స్విచాఫ్ వచ్చింది. దీంతో బంధువులకు నీరజ కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం సేకరించగా ఆచూకీ లభించలేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి చెందిన కిరణ్ శనివారం సాయంత్రం తమ ఇంటిలోనే మంచం నవారుతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. వెంటనే 108 ద్వారా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లాగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై చంద్రమోహన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతుడికి ఇద్దరు ఐదేళ్ల లోపు కూతుర్లు ఉ న్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్ మాట్లాడుతూ భార్య భర్తల మధ్య చిన్నపాటి వివాదాలు చోటు చేసుకున్నప్పుడు సమస్యలను పరిష్కరించుకోవాలి కానీ క్షణికావేశంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటే కుటుంబ సభ్యులు పిల్లలు అనాధలుగా మారుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని ఎవరు కూడా



ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. నిర్మల్ నగర్ లో అందరితో కలిసి మెలిసి ఉ ండే కిరణ్ ఆత్మహత్యతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మృగశిర కార్తె.. రహదారిపై ఇబ్బందే

నర్సాపూర్(ప్రజాజ్యోతి)
రోహిణి కార్తె ముగియడంతో ఆదివారం మృగశిర కార్తె ప్రారంభమైంది.దీంతో గ్రామాల,పట్టణంలోని ప్రజలు మొదటి రోజున చేపలు తినడం ఆనవాయితీగా భావిస్తూ చేపలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపారు.నర్సాపూర్ పట్టణ కేంద్రంలో రోడ్డుపై చేపల విక్రయాలు జోరుగా సాగాయి.ఉదయం నుండి సాయంత్రం వరకు ఎక్కడ చూసిన చేపల కొనుగోలు సందడి ఎక్కువగా కనబరిచింది.దీంతో రోడ్డుపై చేపల విక్రయం వాహన చోదకులకు పలు ఇబ్బందులకు గురిచేశాయి.



## మురుగన్ కలెక్షన్స్ బట్టల షాప్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి

మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 08 :
మెదక్ పట్టణ నివాసి రవికిరణ్ గౌడ్ సంగారెడ్డి జిల్లా బీరంగూడలో ఏర్పాటు చేసిన మురుగన్ కలెక్షన్స్ బట్టల షాపును




ఆదివారం రోజు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే. యం. పద్మ దేవేందర్ రెడ్డి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం. మహిపాల్ రెడ్డి, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ కలసి ప్రారంభించారు. అనంతరం మురుగన్ కలెక్షన్స్ నిర్వాహకులు రవి కిరణ్ గౌడ్ పద్మ దేవేందర్ రెడ్డి, గూడెం. మహిపాల్ రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పట్టణ కొకన్వీనర్ గడ్డమీది.కృష్ణ గౌడ్, మెదక్ మండలం పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## అర్ధరాత్రి వేళల్లో అక్రమ మట్టి దందా...

**- మూడు పువ్వులు ఆరు కాయలుగా అర్ధరాత్రి పూట అక్రమ మట్టి దందా జరుగుతున్న పట్టించుకోని మైనింగ్ అధికారులు**

మనోహరాబాద్, జూన్ 08,( ప్రజా జ్యోతి)
మండలంలోని అర్ధరాత్రి వేళలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న సంబంధిత మైనింగ్ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. మూడు పూవులు ఆరు కాయలుగా అక్రమార్కులు వాల్టా చట్టానికి గండికొడుతూ యదేచ్ఛగా అర్ధరాత్రి వేళలో అక్రమంగా మట్టి తరలిస్తూ లక్షల రూపాయల సొమ్ము చేసుకుంటున్నారు. ఆదివారం, తెల్లవారుజామున 44 జాతీయ రహదారిపై మట్టి లారీ వెళు తున్న అధికారులకు మాత్రం చీమకుట్టినట్లయినా లేకుండా ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా చూడాల్సిన అధికారులే బాధ్యత మరుస్తున్నారని పలువురు ఆపోతున్నారు



## పంచాయతీ కార్మికుడికి నిత్యవసర సరుకులు అందజేత

కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 8
మండల పరిధిలోని కన్నారం గ్రామానికి చెందిన పానుగంటి శాఖయ్య గ్రామంలో పంచాయతీ కార్మికునిగా విధులను



నిర్వహిస్తున్నాడు. ఇటీవల శాఖయ్య ఊపిరితిత్తుల సమస్యతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పూర్తిగా ఆక్సిజన్ పై ఆధారపడడంతో విషయాన్ని తెలుసుకున్న హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు శాఖయ్య ఇంటికి ఆదివారం చేరుకుని శాఖయ్య కుటుంబ సభ్యులకు మూడు నెలల సరిపడా నిత్యవసర సరుకులు అలాగే రెండు వేల రూపాయల నగదును అందజేశారు ఈ కార్యక్రమంలో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు రాజశేఖర్ గౌడ్ , ట్రెజరర్ బెస్తా నరేష్ ,గ్రామ యువకులు ,తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల సంఖ్యను పెంచేందుకే బడిబాట కార్యక్రమం

**-ప్రధానోపాధ్యాయులు సాంబయ్య**

వెల్దుర్తి ప్రజా జ్యోతి జూన్ 7
బడిబాట కార్యక్రమంలో లో భాగంగా ఈరోజు చర్లపల్లి, శంషిరెడ్డిపల్లి తాండ, ఆరెగూడెం మరియు ఎల్కపల్లి గ్రామాలను వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉ పాధ్యాయ బృందం సందర్శించడం జరిగింది. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడుల్లో చేర్పించితే వచ్చే లాభాల గురించి తెలియజేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులచే మాట్లాడి మా పాఠశాలలో చేర్పించుకునే విధంగా ప్రయత్నం చేయడం జరిగిందని, ఈ గ్రామాల నుంచి వచ్చే ఒక్కొక్క విద్యార్థికి గత విద్యా సంవత్సరం 6000 రూపాయలు చొప్పున మంజూరు చేసి వారి సొంత అకౌంట్లో వేయడం జరిగింది మరియు ప్రతి సంవత్సరం కూడా 6000 రూపాయలు చొప్పున రవాణా భత్యం ఇవ్వబడుతుంది, పియం శ్రీ కింద మంజూరైన వసతుల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అర్చన, దివ్య,శైలజ,వెంకటరెడ్డి,రాము, రాజు, యాదగిరి, వాణిశ్రీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్‌లో వివాహ వేడుకలో పాల్గొన్న బీజేపీ నాయకులు రావుల శేషగిరి



కుత్బుల్లాపూర్ జూన్ 8 (ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రావుల శేషగిరి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ ఈస్ట్ వాస్తవ్యులు కంఠం రాధా కుమార్తె వివాహంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి మరియు కాలనీవాసులు మురళీకృష్ణ భాస్కర్ సోమేశ్ తిరుపతి చిన్న మురళి ఎ.శ్రీను దాసు వెంక రెడ్డి కృష్ణ అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అధ్యాపకుడికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేత

**- క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కెఐటిఎస్ కళాశాల అధ్యాపకుడు బి.కమలాకర్ రెడ్డి**



హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) : గత కొన్ని రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కెఐటిఎస్ ఇంజనీరింగ్ కళాశాల వరంగల్ అధ్యాపకుడు బి.కమలాకర్ రెడ్డిని నాగోలులో ఆదివారం అధ్యాపకులు అందించిన ఆర్థిక సహాయాన్ని కలిసి రూ.50,000/-ల చెక్కును వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ చేతులమీదుగా అందజేశారు. వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయినేని సంతోష్ కుమార్, బి.అనంతరామ్, డి.శ్రీనివాస్, కే.రాజు తదితరులు పాల్గొన్నారు.

## యూపిఎస్ సి విజేతల సన్మాన కార్యక్రమం

**హాజరైనా అడిషనల్ డిజి మహేష్ భగవత్**





హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) : కృష్ణ ప్రదీప్ 21%రీశి% సెంచరీ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో %ఏఆఖ్రు% 2024 సివిల్ సేవల పరీక్షల్లో విజయం సాధించిన అభ్యర్థులను ఘనంగా సన్మానించే కార్యక్ర మం జూన్ 8న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడింది. ఈ సందర్భం గా కృష్ణప్రదీప్ మాట్లాడుతూ అకాడమీ రజతోత్సవ సంవత్సరం (2028) నాటికి రెండు తెలుగు రాష్ట్రాలనుండి కనీసం 100 మంది అభ్యర్థులను %ఏఆఖ్రు% సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక చేయడం తమ ముఖ్యమైన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేష్ భగవత్ (అదనపు డీజీపీ, లా %ఇ% ఆర్డర్ %--% తెలంగాణ) విద్యార్థులను ఉద్దేశించి సమగ్ర దిశానిర్దేశం చేశారు. మాజీ గవర్నర్ చె.విద్యాసాగర్ రావు గారు మాట్లాడుతూ భారతదేశం సాంస్కృతికంగా వైవిధ్యభరితమైన దేశం. సివిల్ సర్వెంట్లు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన వెన్నెముకలవలె ఉండాలి. ఈ వ్యవస్థను డా. బి.ఆర్. అంబేద్కర్ మరియు సర్దార్ వల్లభభాయి పటేల్ ఆశయాలను అనుసరించేలా నిర్మించాలి" అని చెప్పారు.

## నేడు తాండూర్ డీస్పీ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేద్దాం

**- కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య**



తాండూర్ జూన్ 08 ప్రజాజ్యోతి : తాండూరు మండలం బెల్కటూరు గ్రామంలో దళితులకు జరిగిన అవమానానికి నిరసనగా నేడు తాండూరు డిఎస్పి కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని కెవిపిఎస్, ప్రజా సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ దళితుల పెళ్లి వేడుకలలో రోడ్డుపై వెళ్ళే క్రమంలో దళితులను అడ్డుకొని తీవ్ర అవమానానికి గురిచేసిన మద్దూరు ప్రవీణ్,మద్దూర్ అశోక్,ఈడిగి శివకుమార్, కోడంగంటి చరణ్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రోజు తాండూరు పట్టణం బస్ స్టేషన్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం నుండి తాండూర్ డీఎస్పీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామని చెప్పారు. అంతే కాకుండా డిఎస్పి కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని పూర్తిచేసి కార్యాలయం ముందర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.అలాగే జిల్లా కలెక్టర్,ఎస్పి ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులకు అండగా నిలవాలన్నారు. ఇప్పటికైనా తాండూర్ డిఎస్పి స్పందించి దళితులను అవమానించిన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేయకపోతే కేవీపీస్, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

## ఇసుక డంప్ స్వాధీనం



యాలాల్ జూన్ 8 ప్రజా జ్యోతి : ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంపులను ఆర్ ఐ.వేణు, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి ఎస్ హెచ్ ఓ గిరి ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.... యాలాల్ మండలం కోకట్ శివారులోని వైష్ణవి మోటర్ వెనుక ఇసుక డంపులను సీజ్ చేసినట్టు ఎస్ హెచ్ ఓ గిరి పేర్కొన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా పోచమ్మ తల్లి శిఖర ప్రతిష్టాపన మహోత్సవం

**- బోనమెత్తి అమ్మవారికి నైవేద్యం సమర్పించిన గ్రామస్తులు**



వికారాబాద్ ప్రతినిధి, జూన్8( ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో పోచమ్మ తల్లి శిఖర ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.మహిళలు బోనం ఎత్తుకొని, అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా పెద్ద ఎత్తున పాల్గొని డప్పు చప్పుళ్లతో పోతరాజుల విన్యాసాల మధ్యన బోనాలతో వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. వివిధ రకాల పిండి వంటలు చేసి శ్రద్ధలతో అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఆవరణలో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి ఆనందంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భూ పోరాటాలతో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీకే దక్కుతుంది

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి**

అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 08 (ప్రజాజ్యోతి) : నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని సిపిఐ పార్టీ స్వాగతిస్తుందని,ఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలందరికీ 100 గజాల ఖాళీ స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం అబ్దుల్లాపూర్మెట్ మండలం రావి నారాయణరెడ్డి కాలనీ ఫేస్ టూ లో సిపిఐ పార్టీ శాఖ సమావేశం చిరా.శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ 100 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ పేదల పక్షాన పోరాటాలు కొనసాగించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిందన్నారు.భూ పోరాటాలు కొనసాగించి ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత సిపిఐ పార్టీ అన్నారు.నిరుపేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్య వైద్యం అందించాలన్నారు.భూదాన భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న ప్రతి నిరుపేదకు ఇళ్ల పట్టాలు అందించాలని,తక్షణమే లు వేసుకున్న పేదలకు విద్యుత్ సౌకర్యం మంచినీటి వసతి కల్పించాలని డిమాండ్ చేశారు.అనంతరం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ టు శాఖ 16 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు.కార్యదర్శిగా చిర్రా శేఖర్ సహాయ కార్యదర్శులుగా వేటూరి ఈశ్వరయ్య మహేందర్ ఇతర కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్ ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వేణుగోపాల చారి ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆమనగంటి వెంకన్న చిలుకూరి పుల్లయ్య కాటి అరుణ వట్టి నవనీత ధూపం నిరంజన్ జట్టి కాశి దేవమ్మ సుజాత చిరా కవిత తదితరులు పాల్గొన్నారు.





# రూ.16 లక్షలకు శిఖర్ సింగ్‌ను కొనుగోలు చేసిన హైదరాబాద్ బ్లాక్‌హాక్స్

**పీవీఎల్ నాలుగో సీజన్ వేలం**

బంజారాహిల్స్, జూన్ 8 (ప్రజాజ్యోతి) : ప్రైమ్ వాలీబాల్ (పీవీఎల్) నాలుగో సీజన్ వేలంలో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ జట్టు ప్లాటినం కేటగిరీ నుంచి శిఖర్ సింగ్‌ను రూ.16 లక్షలకు దక్కించుకుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమన్ కుమార్, దీపు వేణుగోపాల్‌ను వరుసగా రూ.11.5 లక్షలు, రూ.5.75 లక్షలకు కొనుగోలు చేసింది. వేలంలో జెరోమ్ వినీత్ సి అందరి దృష్టిని ఆకర్షించాడు. చెన్నై బ్లిట్జ్ అతడిని ప్లాటినం కేటగిరీలో రూ. 22.5 లక్షలకు కొనుగోలు చేసింది.

దాంతో లీగ్‌లో తను అత్యంత ఖరీదైన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. కాలికట్ హీరోస్ స్థానిక ఆటగాడు షమీముద్దీన్‌ను రూ.22.5 లక్షలకు దక్కించుకుంది. కొచ్చి బ్లూ స్పైకర్స్ వినీత్ కుమార్‌ను అదే మొత్తానికి కొనుగోలు చేసిందన్నారు. ఆలస్యంగా వేలంలోకి వచ్చిన బెంగళూరు టార్పెడోస్ గోల్డ్ కేటగిరీ నుంచి జిష్ణు పీవీని రూ.14 లక్షల భారీ మొత్తానికి దక్కించుకుంది.

అలాగే జోయెల్ బెంజమిన్. జె ని రూ.6.5 లక్షలకు కొనుగోలు చేసింది. ఇబిన్ జోస్, రోహిత్ కుమార్ చెరో రూ.5 లక్షలతో అదే జట్టులో చేరారన్నారు. చెన్నై బ్లిట్జ్, బెంగళూరు టార్పెడోస్, కోల్‌కతా థండర్ బోల్ట్స్ మధ్య జరిగిన బిడ్డింగ్ వార్ తర్వాత గతంలో కాలికట్ హీరోస్ తరపున ఆడిన వినీత్‌ను చెన్నై రూ.22.5 లక్షలకు కొనుగోలు చేసింది. ప్లాటినం కేటగిరీ నుంచి చెన్నై ఎం.అశ్విన్ రాజ్, సమీర్ చౌదరి (రైట్ టు మ్యాచ్) ఒక్కొక్కరిని రూ.8 లక్షలకు తమ జట్టులో చేర్చుకుందన్నారు. షమీముద్దీన్‌తో పాటు, కాలికట్ హీరోస్ అనుభవజ్ఞుడైన సెట్టర్ మోహన్ ఉక్రపాండియన్ (రైట్ టు మ్యాచ్) , సంతోష్ ఎస్ లను వరుసగా రూ.8 లక్షలకు దక్కించుకుందన్నారు. అమల్ కె థామస్ రూ.6.5 లక్షలకు కొచ్చి బ్లూ స్పైకర్స్ జట్టులో చేరగా, జస్‌జోధ్ సింగ్‌ను గోల్డ్ కేటగిరీ నుంచి రూ.14.75 లక్షలు పలికాడు.

అహ్మదాబాద్ డిఫెండర్స్ షాన్ టి జాన్‌ను (రైట్ టు మ్యాచ్) అట్టిపెట్టుకోవడానికి రూ.11.5 లక్షలు వెచ్చించగా, అంగముత్తు, అఖిన్ జీఎస్ వరుసగా రూ.11 లక్షలు, రూ.10.5 లక్షలకు అదే జట్టులో చేరారు. ఢిల్లీ తూఫాన్స్ జట్టు ప్లాటినం కేటగిరీలో రూ.9 లక్షలకు ఆయుష్‌ను దక్కించుకుంది. గోల్డ్ కేటగిరీలో జార్జ్ ఆంటోనీ రూ.5 లక్షలకు ఢిల్లీ జట్టులో చేరగా, మన్నత్ చౌదరి రూ.6.5 లక్షలకు ఆ టీమ్ సొంతమయ్యాడు.





## గ్రాండ్‌గా కాస్మో డెంటల్ గ్రూప్ ఫ్రాంచైజీ ప్రారంభోత్సవం



అమీర్ పేట్,జూన్8(ప్రజాజ్యోతి) : భారతదేశంలో ప్రైవేట్ ప్రాక్టీస్ డెంటిస్ట్రీని విప్లవాత్మకంగా మార్చాలనే దృష్టితో వేగంగా విస్తరిస్తున్న డెంటల్ కేర్ నెట్‌వర్క్‌లలో ఒకటైన కాస్మో డెంటల్ గ్రూప్.. హైదరాబాద్‌లో ఈ రోజు తన కొత్త ఫ్రాంచైజీని ప్రారంభించినాట్లు ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాస్మో డెంటల్ గ్రూప్ తన ప్రత్యేకమైన (ఫ్రాంచైజీ-ఓన్డ్, ఫ్రాంచైజీ-ఆపరేటెడ్) మోడల్ కింద హైదరాబాద్‌లో 5 కొత్త ఫ్రాంచైజీ క్లినిక్‌లను అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రముఖ డెంటల్ వైద్యులు ఇప్పుడు కాస్మో డెంటల్ గ్రూప్‌లో భాగమయ్యారు డాక్టర్ అరవింద్ యూడీ, అమీర్‌పేట-వేలకొద్దీ విజయవంతమైన ఇంప్లాంట్‌లతో ప్రసిద్ధి చెందిన ఇంప్లాంటాలజిస్ట్. వీరితో పాటు ప్రొఫెసర్ డాక్టర్ భద్ర రావు, మైక్రోఎండోడాంటిస్ట్ మరియు విద్యావేత్త, డాక్టర్ అజయ్ మోహన్, పిల్లల డెంటల్ కేర్‌లో పేరొందిన పీడోడాంటిస్ట్, డాక్టర్ సునీల్ మంగళం, ప్రసిద్ధ క్లినికల్ ప్రాక్టీస్ ఉన్న సీనియర్ మైక్రోఎండోడాంటిస్ట్, డాక్టర్ అర్చన, డిజిటల్ డెంటిస్ట్రీ పట్ల అభిరుచి ఉన్న ఉత్సాహవంతమైన క్లినిషియన్. ఈ సందర్భంగా కాస్మో డెంటల్ గ్రూప్ డైరెక్టర్ మాట్లాడుతూ "కాస్మో కేవలం ఒక ఫ్రాంచైజీ కాదు, ఇది భారతదేశంలోని అత్యుత్తమ క్లినికల్ నిపుణులను ఒక చోట చేర్చే బ్రాండ్. అత్యాధునిక టెక్నాలజీతో పేషెంట్స్‌కు ఉత్తమ సౌకర్యాలను అందించడమే మా లక్ష్యం. ఇండియన్ డెంటిస్ట్రీలో ఇది కొత్త అధ్యాయానికి దారి తీస్తుంది' అని అన్నారు.

## శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ జూన్ 8(ప్రజా జ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ సూరారం విలేజ్ పరిధిలోని అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు అమ్మవారి ప్రత్యేక పూజలో ముఖ్య అతిథులుగా పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ:సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.జంగారెడ్డి, కె. హనుమంత్ రెడ్డి, కె.హనుమంతరావు, మల్లికార్జున్, నిఖిల్ రెడ్డి, అంజి రెడ్డి, శివకుమార్ మరియు న్ ఎం సి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాబన్, నదీమ్, సురేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మరియు అయ్యప్ప కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి





కుత్బుల్లాపూర్ జూన్ 8(ప్రజా జ్యోతి) : 125 గాజులరామారం డివిజన్ పరిధి చిత్తారమ్మ దేవాలయంలో ఎస్.ఎస్.కె పట్కార్ ఖాత్రి సమాజ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మాస్ ఉపనయనం (మంజ్) 130 మంది పిల్లల ఉపనయన కార్యక్రమంలో పాల్గొని 128 చింతల్ డివిజన్ పరిధి భగత్ సింగ్ నగర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో ప్రాణధార సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొని.. 129 సూరారం డివిజన్ పరిధి షాపూర్ నగర్ లో కృష్ణ లైఫ్ క్యూర్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని తదుపరి..130 సుభాష్ నగర్ డివిజన్ పరిధి లో డా.ఆర్గానిక్ క్లినిక్ %ఇ%ఫార్మసీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి క్లినిక్ ని ప్రారంభించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో వీరారెడ్డి,నార్లకంటి ప్రతాప్,పెద్దింటి సాయిలు,సందీప్ గౌడ్,శ్రీనాథ్,శ్రీకాంత్ రెడ్డి,మహేష్ గౌడ్,మహేష్,ఈశ్వర్,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు మూడే మంత్రి పదవులు

**- బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**



హైదరాబాద్, జూన్ 08 (ప్రజా జ్యోతి) : రాష్ట్రంలో బీసీల ఓట్ల ద్వారా గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ బీసీ జనాభా దామాషా ప్రకారం 9 మంత్రి పదవులు ఇవ్వకుండా మూడు మంత్రి పదవులు ఇచ్చి మరోసారి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీలకు ఇస్తానన్న హామీలను నేటి వరకు ఒకటి కూడా అమలు చేయకుండా నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో బీసీలకు మూడు మంత్రి పదవులు ఇవ్వడం బీసీల దురదృష్టకరం అన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కపట ప్రేమ ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలు కనిపించకపోవడం బాధాకరం అన్నారు. బీసీ జనాభా ప్రకారం రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు 9 మంత్రి పదవులు ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ముగ్గురు బీసీలకు మంత్రి పదవి ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేతులు దులుపుకుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతారని అజయ్ కుమార్ యాదవ్ అన్నారు.

## మంత్రి వర్యులు శ్రీ హరి ముదిరాజ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కావలి చెంద్రశేఖర్



షాబాద్ జూన్ 8(ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రమంత్రివర్యులుగా ప్రమాణస్వీకారం చేసిన గౌరవ శ్రీ వాకిటి శ్రీహరి ముదిరాజ్, వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూధన్ రెడ్డి, గుడిమల్కా పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్, వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, శంషాబాద్ మాజీ జడ్పిటిసి సభ్యులు నీరటిరాజు, మహేందర్, సాయి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## స్నేహాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా గంగిడి రాంరెడ్డి ఎన్నిక

**- 21 ఓట్ల మెజారిటీతో కాలనీ ఎన్నికల్లో గెలుపొందిన గంగిడి రాంరెడ్డి**

**- కాలనీని అన్ని రంగాల్లో మరింతగా తీర్చిదిద్దేందుకు కృషి**

**- సహకరించిన ఎమ్మెల్యే, కాలనీ వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు**



యాచారం జూన్ 08 (ప్రజా జ్యోతి) : కాలనీలో తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన స్నేహాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి అన్నారు. ఇంజాపూర్‌లో స్నేహాపురి కాలనీలో కాలనీ పెద్దల సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో స్నేహాపురి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల్లో గంగిడి రాంరెడ్డి తమ సమీప ప్రత్యర్థి కట్టా అచ్చుతా రెడ్డిపై విజయం సాధించారు. మొత్తం సుమారు కాలనీలో 125 ఓట్లకు గంగిడి రాంరెడ్డికి 73, కట్టా అచ్చుతా రెడ్డికి 52 ఓట్లు వచ్చాయి. 21 ఓట్ల మెజారిటీతో గంగిడి రాంరెడ్డి విజయం సాధించాడు. ఆదివారం కాలనీలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం నిర్వహించారు. గౌరవ సలహదారులు వడ్ల భాస్కరాచారి అధ్యక్షతన నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కాలనీ ప్రెసిడెంట్ గా గంగిడి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తంగెల్ల సతీష్ రాజు, గౌరవ సలహాదారులుగా వడ్ల భాస్కరాచారి, చీఫ్ కోఆర్డినేటర్ గా ఆలేటి మల్లేశం, ఉపాధ్యక్షులుగా ఎడ్ల గౌరిశంకర్, పి.శ్రీపాల్, పి.తిరుపతయ్య, కార్యదర్శులుగా సీహెచ్ శ్రీనివాసచారి, యాదగిరి, వి.మురళీ మోహన్, కోశాధికారిగా ఎన్.శ్రావణ్ కుమార్, సహాకోశాధికారిగా సీహెచ్ మహిపాల్ రెడ్డి, కార్యానిర్వాహక కార్యదర్శులుగా ఎస్.రాజు గౌడ్, బి.శ్రీనివాస్, ఐలయ్య, ఎం.శాంతకుమారి ఇతర కార్యానిర్వాహక సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతనంగా 3వ సారి ఎన్నికైన ప్రెసిడెంట్ గంగిడి రాంరెడ్డి మాట్లాడుతూ... గత 3 ఏళ్లుగా కాలనీ అభివృద్ధికి శక్తి వంచన కృషి చేశానని, ఎన్నో రకాల సేవలను కాలనీకి అందించానని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో స్నేహపురి కాలనీ అన్ని రంగాల్లో నెంబర్ వన్ గా అభివృద్ధి చేశామని అన్నారు. ఇతర కాలనీలకు స్నేహపురి కాలనీ ఆదర్శం అన్నారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి సహకారంతో కాలనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. కాలనీలో ఎలాంటి ఇబ్బందులూ ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. కాలనీ సంక్షేమానికి అహర్నిశలు పాటుపడతానన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో నిధులు రాబట్టి, కాలనీని అన్ని రంగాల్లో మరింతగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. మరోసారి నమ్మకముంచి ఓట్లు వేసి 3వ సారి గెలిపించిన కాలనీ వాసులుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, వివిధ కాలనీల ప్రెసిడెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి ఆలయంలో మిరుగు మందు పంపిణీ

జగిత్యాల, జూన్ 08,(ప్రజాజ్యోతి:
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము లో ఆదివారం రోజున జగిత్యాల చింత కుంట చెరువు దగ్గర, గత 15 సంవత్సరముల నుండి మృగశిర కార్తె సంధర్భంగా ప్రతి



సంవత్సరము మిరుగు మందు మృగశిర ఆయుర్వేద ఔషధం ఎప్పటిలాగే ఈ సంవత్సరము 2025 జూన్ 08 ఆదివారం రోజున ఉచితంగా వితరణ చేశారు ఈ మృగశిర ఆయుర్వేద ఔషధము సేవించిన వారికి శ్వాసకోశ వ్యాధులైన జలుబు, దగ్గు, అస్థమా, ఇసినోఫైలియా మొదలైన అలర్జీ సంభందించిన వ్యాదులను నయం చేస్తూ మరియు రోగ నిరోధంగా ఉపయోగం కలుగుతుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతుందని నిర్వహకులు తేలి యజేసారు., దాదాపు 1000 మంది వరకు ఈ ఔషదాని వినియెగించుకున్నారని ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, , ఆర్గనైజింగ్ సెక్రటరీ వొడ్నాల శ్రీనివాస్, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్, అధ్యక్షులు పాల్తేపు శంకర్, సహాయ కార్యదర్శి ధనుంజయ, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్, ఉపాధ్యక్షులు డాక్టర్ గుడిసె వెంకట్రా జం, ధర్మ కర్త భారతాల రాజసాగర్, వొడ్నాల లత, వడ్ల గట్ట స్వాతి, లత, తవు ట్టు రామచంద్రం, పెద్ది శ్రీనివాస్, తేలియజేసారు..

# ప్రెస్ క్లబ్ లో యానాం రాకేష్ జన్మదిన వేడుకలు

మెట్ పల్లి ప్రతి నిధి, జూన్ 8, ప్రజా జ్యోతి:

టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి కార్యవర్గ సభ్యులు యానాం రాకేష్ పుట్టినరోజు వేడుకలు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా



నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పానుగంటి మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్,ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరం

కోనరావుపేట:జూన్. 8(ప్రజా జ్యోతి)
కరీంనగర్ మెడి కవర్ ఆసుపత్రి మరియు మున్నూరు కాపు సంఘం



ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని మండలంలోని మల్కపేట్ లో నిర్వహించారు ఈ శిబిరంలో 100 మందికి బిపి, షుగర్, సి బి పి, ఈసీజీ, మొదలగు సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు చేశారు. మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ రాంపాల్ జనరల్ ఫిజీషియన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ. స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు. అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా 24/7 సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు ఆస్పత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ , లక్ష్మి రాజం,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటు

## మాజీ ఎమ్మెల్యేసుంకె రవిశంకర్

చొప్పదండి ,జూన్ 8 ( ప్రజా జ్యోతి):
పార్టీ సీనియర్ నేత, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం పట్ల చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ ఆదివారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.గోపీనాథ్ మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. తన మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని సుంకె రవిశంకర్ మాగంటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు సుంకె తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# మారుతున్న కాలం భారతీయ కుటుంబాల్లో మారుతున్న బంధాల నైజం

జగిత్యాల, జూన్ 08,(ప్రజాజ్యోతి:
"పెద్దల ఆశీర్వాదంతో కాపురం... చిన్నల ఆటపాటలతో ఉత్సాహం... మధ్యతరానికి బాధ్యతల భారం... ఇదే భారతీయ కుటుంబ వ్యవస్థ" అని ఒకప్పుడు చెప్పుకోవచ్చింది. కానీ నేటి పరిస్థితుల్లో ఈ మాటలు మెల్లగాఘోషలకేపరిమితమవుతున్నాయి. ఆధునికత, ప్రైవసీ, వృత్తి జీవితాల్లో ఒత్తిడులు, మరియు ప్రపంచీకరణ ప్రభావం వల్లకుటుంబ సంబంధాల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.భారతీయ కుటుంబ వ్యవస్థ %-% ఒక నిన్నటి చిత్రం ఒకప్పుడు సంయుక్త కుటుంబ వ్యవస్థ భారతదేశాన్ని ప్రత్యేకంగా నిలబెట్టింది. తాతయ్య, అమ్మమ్మ, తల్లి, తండ్రి, మామ, బావ... ఇలా రకరకాల బంధాలు ఒకే ఇంట్లో గాఢమైన ప్రేమతో కలిసి ఉండేవారు. పెద్దలు చెప్పేది శాసనంగా పాటించేవారు. పండుగలు, శుభకార్యాలు, అన్నీ కుటుంబ సమేతంగా జరుపుకోవడం ఆనందానికి మారుపేరుగా ఉండేది. మారుతున్నరోజులు%- %సంబంధాల్లో సున్నితమైన దూరం ఇప్పటి యువత వ్యక్తిగత స్వేచ్ఛను ఎక్కువగా కోరుకుంటోంది. వ్యక్తిగత అభిప్రాయాలు, ప్రైవసీకి విలువ పెరిగింది. వృత్తి అవసరాల నిమిత్తం వేరే నగరాలకు, విదేశాలకు వెళ్లే సందర్భాలు పెరిగాయి. ఫలితంగా, మాతృపితృ బంధం లాగ్ అవుతోంది. కొంతమంది తల్లిదండ్రులు వారసుల ఫోన్లకే ఆశలతో ఎదురుచూస్తున్నారు. డిజిటల్ ప్రపంచ ప్రభావం పెరిగిన టెక్నాలజీ, సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ల వాడకం మనుషులను దగ్గర చేస్తున్నట్లుగా కనిపించినా, మనసుల మధ్య దూరం పెంచుతోంది. అదే ఇంట్లో ఉండి మాటలకంటే మెసేజ్‌లకే ఆధారపడే పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఇది నైతిక విలువలకు, ప్రేమాభిమానాలకు పాక్షికంగా ముప్పుగా మారింది.
కుటుంబ సంబంధాల్లో కనిపిస్తున్న మార్పులు పెద్దల పట్ల గౌరవం తగ్గడం తరం మారుతోంది, దానికి తోడు సంప్రదాయాల పట్ల అభిమానం తగ్గుతోంది. పెద్దల సలహాలను పట్టించుకోకపోవడం, ఆధునిక జీవనశైలికి వారిని అనుసంధానం చేయకపోవడం గమనించవచ్చు . పిల్లలపై ప్రేమ కాదు %-% పనివేళ చూడటమే పరమం దంపతులు ఇద్దరూ ఉద్యోగులవుతుండడంతో పిల్లల పెంపకంలో జాగ్రత్త తగ్గుతోంది. వారిని మనస్ఫూర్తిగా ప్రేమించడానికి క్షణం కూడా దొరకడం లేదు. అనుబంధం కన్నా యంత్రంలా పెంపకమే జరుగుతోంది.సమాజంతో అనుబంధాలు తగ్గిపోవడం పక్కింటి వారు ఎవరో తెలియని పరిస్థితి ఏర్పడుతోంది. నిత్య జీవనంలో వ్యస్తతలు సమాజంలో ఉన్న అనుబంధ బంధాలను గాలికి వదిలేశాయి. మార్పు అవసరమా? లేక సర్దుబాటు కావాలా? కాలం మారడం సహజం. కానీ, ప్రేమ, అనురాగం, మానవీయత వంటి విలువలు మారకూడదు. సంబంధాలు మనసు కలిసినప్పుడే బలపడతాయి. పాతకాలం విధానాలను పూర్తిగా వదిలేయకుండా, నూతన జీవనశైలిలో వాటిని సమన్వయం చేయగలిగితేనే బంధాలు బలపడతాయి. తల్లిదండ్రులకు %-% మనసును అలరించండి, ఆదేశించకండి పిల్లలతో మమకారంతో మమేకమవ్వండి. వారి అభిప్రాయాలను గౌరవించండి. జ్ఞానం కోసం మార్గదర్శకులుగా ఉండండి, ఆజ్ఞాపకులుగా కాదు. యువతకు %-% తల్లిదండ్రుల్ని అర్థం చేసుకోండి వారు వెనుకబడ్డారని కాదు, మీరు ముందుకు పోతున్నారని భావించండి. వారివల్లే మీరు ఈ స్థాయికి వచ్చారని గుర్తుపెట్టుకోండి. మనసుల మధ్య దూరాన్ని తగ్గించుకోవడానికి ఒక చిరునవ్వు చాలొచ్చు... ఒక చిన్న క్షమాపణ, ఒక ప్రేమతో పలికిన మాట, ఒక ఆప్యాయ స్పర్శ... ఇవన్నీ మన భారతీయ కుటుంబ వ్యవస్థను మళ్ళీ పునరుజ్జీవింపచేసే అద్భుత ఔషధాలు కావొచ్చు. మారుతున్న కాలంలో, బంధాలు నిలుపుకోవాలంటే మనిషి మనిషికి తగినంత సమయం కేటాయించాల్సిందే

# ప్రమాదంలో గాయపడిన నిరుపేద ఆర్యవైశ్యుడు కి జగిత్యాల అవోప ఆర్థిక సహాయం

జగిత్యాల, జూన్ 08, ప్రజాజ్యోతి:
రైలు ప్రమాద బాధితుడు నిరుపేద ఆర్యవైశ్యుడు ముత్యపు అభిలాష్ కి జగిత్యాల జిల్లా అవోప అధ్యక్షుడు రాజేశుని శ్రీనివాస్ ఆర్థిక చేయూత శ్రీనివాస్ మాట్లాడుతూ మనం చేసే గోరంత సహాయం ఆపదలో వున్నవారికి కొండంత అండగా ఉంటుందని అని అన్నారు తాను స్పెషల్ బ్రాంచ్ జగిత్యాల లో ఏఎస్ఐ గా పని చేస్తూ తాను చేస్తున్న సేవలుఅభినందనీయమని ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్ కొనియాడారు మామిడిపల్లి గ్రామం దండేపల్లి మండలం మంచిర్యాల జిల్లా వాస్తవ్యుడైన, నిరుపేద ఆర్యవైశ్యుడు ముత్యపు అభిలాష్ రైల్లో ప్రయాణం చేస్తూ మంచిర్యాల స్టేజి వచ్చిందని దిగడానికి ప్రయత్నం చేస్తుండగా తన అదృష్టం బాగా లేక అదే సమయంలో అతనికి ఫిట్స్ వచ్చి, పట్టు సడలి ప్రమాదవశాత్తు రైలు నుండి ప్లాట్ఫారం పై పడిపోయాడు. తలకి తీవ్రంగా గాయాలు తగలగా ఆసుపత్రిలో చికిత్స చేయగా 18 నుంచి 20 కుట్లు పడ్డవి చేతులు కాళ్లు కూడా విరిగిపోయినవి. ఆర్థిక సహాయం అందించాలని వేడుకోగా తను నిర్వహిస్తున్న వాసవి సేవా దళ్ జగిత్యాల మూడు గ్రూపు ల ద్వారా ఆదివారం రోజున అందచేశారు నిరుపేదలకు తోచిన రీతిలో సహాయం



దాతలు వారి తమ్ముడు అజయ్ కుమార్ కి ఫోన్ పే, గూగుల్ పే ల ద్వారా సెల్ నెంబర్ 76759 25227 కు రూపాయలు 63,639/- సహాయం అందించగా వాటిని ఇన్స్పెక్టర్ డిస్ట్రిక్ట్ స్పెషల్ బ్రాంచ్ జగిత్యాల కార్యాలయంలో అరిఫ్ అలీ ఖాన్ చేతులమీదుగా బాధితుని తమ్ముడు అజయ్ కుమార్ దంపతులకు అందించాలని వారి కుటుంబాలను అదుకోవాలని, స్పెషల్ బ్రాంచ్, జగిత్యాల లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు తను చేస్తున్న సేవలుఅభినందనీయమని ఇన్స్పెక్టర్ అరిఫ్ అలి ఖాన్ కొనియాడారు.

# కొండగట్టులో యువకుడు దారుణ హత్య

## గుంతలో పూడ్చి పెట్టిన వైనం
## వారం క్రితం హత్య తాజాగా వెలుగులోకి
## పోలీసుల అదుపులో అనుమానితులు
## మద్యం మత్తులో హతమార్చారా? పాత కక్షలు ఏమైనా ఉన్నాయా?

మల్యాల ,మే 8, ప్రజా జ్యోతి :
జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టులో గత వారం రోజుల క్రితం జరిగిన హత్య తాజాగా కొండగట్టులో కలకలం రేపింది. కొండగట్టుకు చెందిన ఉప్పు రమణారెడ్డి (30) ఈ నెల రెండవ తారీకు సోమవారం రోజున కొండగట్టు బస్టాండ్ సమీపంలో ఓ ఫంక్షన్ కు హాజరైన కొంతమంది యువకులతో వాగ్వాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. అయితే గొడవ కాస్త హత్యకు దారి తీసినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రమణారెడ్డి హత్యకు గురైనట్లు గ్రామంలో జోరుగా చర్చ నడుస్తుండగా తాను మూడు రోజులగా కనబడకపోవడంతో మృతుడి అన్న ఉప్పు నిరంజన్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేయగా ఉప్పు రమణారెడ్డి కి కొంతమంది యువకులకు గొడవ జరిగినట్లు ప్రాథమికంగా తెలియ వచ్చింది. ఆ యువకులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా కొంతమంది యువకులు కలిసి రమణ రెడ్డి తలపై బండరాయితో మోదడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపినట్లు సమాచారం. ఆ మృతదేహాన్ని కొండగట్టు మెట్ల దారి వెంబడ ఉన్న 100 రోజుల ఉపాధి హామీ పథకంలో తవ్విన గుంతల్లో పూడ్చిపెట్టినట్లు





తెలుపగా సీఐ నీలం రవి మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ శనివారం సాయంత్రం ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఆదివారం ఉదయం ఘటన స్థలంలో గుంతను తవ్వి చూడగా మృతదేహం కనిపించినట్లు తెలిపారు. మృతదేహాన్ని బయటకు తీసి అక్కడే తాసిల్దార్ పంచుల సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.
- విచారణ అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తాం
మల్యాల సిఐ నీలం రవి
కొండగట్టు మెట్ల దారి మార్గంలో హత్యకు గురైన మృతుడి మృతదేహాన్ని ఆదివారం పోలీసులు బయటకు తీశారు. మృతుడి అన్న ఉప్పు నిరంజన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా ఉప్పు రమణారెడ్డిని కొంతమంది యువకులు హత్య చేసినట్లు నిర్ధారకు వచ్చినట్లు తెలిపారు. కొండగట్టు మెట్ల దారిలో పూడ్చిన మృతదేహాన్ని పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్యలో ఎనిమిది మంది యువకులు ఉన్నట్లుగా ప్రాథమికంగా తెలిసినట్లు సీఐ తెలిపారు. మధ్యమత్తులో హతమార్చారా? లేక ఏవైనా పాత కక్షలు ఉన్నాయా? అనే కోణంలో నిందితులను విచారిస్తున్నట్లు విచారణ పూర్తి అయిన తర్వాత వివరాలను వెల్లడిస్తామని మల్యాల సిఐ నీలం రవి తెలిపారు.

# బడిబాట భవితకు బంగారు బాట

కొనరావుపేట:జూన్. 8(ప్రజా జ్యోతి)
బడిబాట భవితకు బంగారు బాట అని మండల విద్యాధికారి మురళి నాయక్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ అన్నారు మండలంలోని బావు సాయి పేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గోవిందరావుపేట తండాలో తల్లిదండ్రులతో గ్రామ ప్రజా ప్రతినిధులతో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్ద ఎత్తున ప్రభుత్వం నిధులను వెచ్చించి అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. మండల విద్యాధికారి మురళి నాయక్, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మన ఊరు బి మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాల లో సకల సదుపాయాలు కల్పించామని, పూర్తిస్థాయి ఇంగ్లీష్ మీడియం ప్రతి తరగతికి ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని, తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. నాణ్యతతో కూడిన విలువల విద్య కోసం ప్రైవేటు వద్దు బి ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదంతో ముందుకు వెళ్లాలని సూచించారు. నాణ్యమైన విద్య ఉచితంగా పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, ఎల్లవేళలా పర్యవేక్షణ, ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ, విద్యార్థుల మౌలిక సదుపాయాల కల్పన నిష్ణాతులైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో కార్పొరేట్ స్కూల్ స్థాయిలో విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్తున్నారు అని మాట్లాడారూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే వస్తాయని వాటిని అవకాశం ఉన్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు
అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల పట్ల అవగాహన కల్పించడం సంతోషకరం అని పేర్కొంటూ ఈ విద్యా సంవత్సరం నుండి తమ పిల్లలను చేర్పిస్తామని గ్రామ సభలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, కవిత,





అంగన్వాడి టీచర్ తో పాటు గోవిందరావుపేట మాజీ సర్పంచ్ జగన్ నాయక్, తల్లిదండ్రులు రమేష్, వసీలాల్, సంతోష్ ,తిరుపతి, మహేష్, వెంకటేష్, సరిత, మౌనిక, రాజేశ్వరి ,సునీత, జ్యోతి, గోవిందరావుపేట యువకులు, తదితరులు హాజరయ్యారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లో వేగం పేదల సొంతింటి కల సాకారం

కోనరావుపేట: జూన్. 8(ప్రజా జ్యోతి)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా ముందుకు సాగుతుంది మండల





కేంద్రంలోని కొలనూరు గ్రామంలో లబ్ధిదారులు సుధమల్ల సరూప పల్లె మౌనిక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరు సకలంలో ఇల్లు నిర్మించుకోవాలని తెలిపారు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్క హామీని నెరవేస్తుందని తెలిపారు పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్దుల్ రషీద్ సీనియర్ నాయకులు వీరబోయిన తిరుపతి యాదవ్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# చొప్పదండి కి నేడు కేంద్ర మంత్రి బండి సంజయ్ రాక

చొప్పదండి ,జూన్ 8 (ప్రజా జ్యోతి):
చొప్పదండి మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం చొప్పదండికి రానున్నట్లు బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 2015లో ప్రారంభించిన అమృత్ (ఆటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్పరేషన్) పథకం ద్వారా పట్టణాల్లో పునరుజ్జీవన ప్రాజెక్టులను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా నీటి సరఫరాను నిర్ధారించగల మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయడమే ఆ పథకం ఉద్దేశమని అన్నారు. 2015లో ప్రారంభించిన దానినే "అమృత్ 2.0" పేరున కేంద్ర నిధులు 36 కోట్లతో పట్టణంలోని శనిగకుంట లో పౌండేషన్ స్టోన్ నిర్మాణం కార్యక్రమం చేస్తున్నట్లు వివరించారు. పట్టణ ప్రజలు, బిజెపి శ్రేణులు తరలి రావాలని ఆయన కోరారు.

# మంత్రివర్గ విస్తరణలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి నియమించాలి.

వీణవంక జూన్ 8:(ప్రజా జ్యోతి)
ణవంక మండల కేంద్రంలో %దీ=ాం% విద్యార్థి విభాగం తరఫున మంత్రివర్గంలో విద్యాశాఖకు మంత్రి నియమించాలని డిమాండ్ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా %దీ=ాం% రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర గడుస్తున్న విద్యాశాఖకు మంత్రి నియమించకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా ఈ మంత్రివర్గ విస్తరణ లో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి ని నియమించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని అధికారంలోకి రావడం కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో లోపే మొదటి సంతకం పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం కోసం సంతకం పెడతానని చెప్పి నేటికీ కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా పెండింగ్లో ఉన్నటువంటి 6,000వేల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాదు ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసే దిశగా పాలన కొనసాగుతుందని విద్య హక్కు చట్టాన్ని అమలు చేసి నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రవేట్ విద్యాసంస్థలలో 25% నిరుపేద విద్యార్థులకు విద్యను అందించే విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్ టిఆర్ఎస్వి నాయకులు వోలాల శ్రీకాంత్ గౌడ్,చింతల కౌశిక్,కాట్రేవుల అజయ్,తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి జూన్08 (ప్రజా జ్యోతి).

నిరుపేదల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 22 వ వార్డు లో ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు





నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి పేదవాడి సొంత ఇంటి కల నెరవేరలేదని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలన ఏర్పడిన తర్వాత నిరుపేదలు అభివృద్ధి చెందుతున్నారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు నిరుపేదలు అభివృద్ధి చెందాలని సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసి,తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడుపుతున్నారని వారికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమంలో భాగంగా జై బాపూ,జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ తీసినారు. అదే వారిలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పత్రాలు మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,సామేలు, గఫర్, దూదిపాళ్ల రాంబాబు, రఫీ, యూనిస్ కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు మట్టా ఆశీర్వాదం

సత్తుపల్లి జూన్08(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని రామానగరం గ్రామానికి చెందిన యలమర్తి భాస్కరరావు సునంద



గారి కుమార్తె లావణ్య వెంకటేష్ వివాహ వేడుకలను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. ఆశీర్వదించిన వారిలో ఒంటెద్దు సాయిలు,బల్లి దిలీప్ కుమార్,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## నెల 27 న సత్తుపల్లి నుండి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సు



సత్తుపల్లి జూన్08(ప్రజా జ్యోతి).

ఈ నెల 27 న సత్తుపల్లి నుండి 5 పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక డీలక్స్ బస్సు ను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27 శుక్రవారం తెల్లవారుజామున 4:00 గంటలకు సత్తుపల్లి నుండి డీలక్స్ బస్సు బయలుదేరి 5 పుణ్యక్షేత్రాలను దర్శింపచేసుకుని,అదే రోజు రాత్రి 10 గంటలకు తిరిగి సత్తుపల్లి చేరుకుంటుంది అని అన్నారు. ముందుగా సత్తుపల్లి నుండి బయలుదేరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మద్ది ఆంజనేయస్వామి ఆలయం, తరువాత ద్రాక్షారామంలో వెలసిన భీమేశ్వర స్వామి ఆలయం, అదేవిధంగా కోనసీమ తిరుపతిగా పేరుందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తో పాటు, పెనుగొండలోని కన్యకాపరమేశ్వర మాత ఆలయం మరియు చిన్న తిరుపతిగా పేరుందిన దివ్య పుణ్యక్షేత్రం ద్వారక తిరుమల పుణ్యక్షేత్రాలను దర్శింప చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ 5 పుణ్యక్షేత్రాలు దర్శించుకునేందుకు డీలక్స్ బస్సు చార్జీ పెద్దలకు రూ..1000 రూపాయలుగా, పిల్లలకు రూ..700 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె వివరించారు. దేవాలయాలలోని ఇతర టికెట్లు మరియు ఇతర ఖర్చులు భక్తులే భరించాలి అని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. మరిన్ని వివరాలకు 9866619189, 9542698518 ఫోన్ నెంబర్లను సంప్రదించ గలరని అన్నారు. డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## గోదావరి నదిలో ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



స్థానిక గోదావరి నదిలో ఆరుగురు విద్యార్థులు గల్లంతై ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాధకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంబటిపల్లికి చెందిన విద్యార్థులు ఆరుగురు మేడిగడ్డ బ్యారేజీ వద్ద గోదావరిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతి చెందడం పట్ల ఎంపీ రవిచంద్ర తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గోదావరిలో గల్లంతై ప్రాణాలు కోల్పోయిన మధుసూదన్,శివ మనోజ్, రక్షిత్,సాగర్,పండు, రాహూల్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

## రాము వ్యక్తిగత ఘటనకు, పార్టీకి ఎటువంటి సంబంధం లేదు

### ఎమ్మెల్యేపై అవాకులు, చవాకులు పేలితే ఊరుకోం

### విలేకర్ల సమావేశంలో తల్లాడ మండల కాంగ్రెస్ నాయకులు హెచ్చరిక

తల్లాడ, జూన్ 8 (ప్రజా జ్యోతి న్యూస్):

పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ కార్యకర్తలపై తప్పుడు కేసులు, నాన్ బెయిల్ బుల్, ఎస్సీ ఎస్టీ కేసులు



పెట్టించింది మీరు కాదా.. మేము తలచుకుంటే మీరు బయట కూడా తిరగరని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఆదివారం తల్లాడ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, యువజన నాయకులు తుమ్మలపల్లి రమేష్, అడపా అనిల్ చౌదరి, జక్కంపూడి కిషోర్ విలేకరులతో మాట్లాడారు. కల్లూరు చౌదరి హోటల్ లో జరిగిన ఘర్షణకు, పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. పదేళ్లు సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఆనాడు అనేక తప్పుడు కేసులు బనాయించారని, ఈ వ్యక్తిగత ఘటనకు, ఎమ్మెల్యేకు, పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఎమ్మెల్యే సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని గుర్తు చేశారు. ఏడాదిన్నర పాలనలోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించారని అన్నారు. కల్లూరు ఘటనలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఈ విషయాన్ని తాము కూడా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేపై మరోసారి తప్పుడు వ్యాఖ్యలు, అవాకులు, చవాకులు పేలితే ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గిదేవర రవీంద్ర, వారాల అజయ్, రావుల గోపి గౌడ్, భూక్య అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాగంటి గోపీనాథ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు, హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాగంటి గోపినాథ్ పార్థివ దేహాన్ని మాజీ సీఎం



కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సందర్శించి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లో అంచలంచెలు గా ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న నాటి నుండి నేటి వరకు గోపీనాథ్ తో ఉన్న సుదీర్ఘ అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. హాస్పిటల్ లో చేరిన రోజు వెంటనే వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగిందని అనారోగ్యం నుండి కోలుకొని త్వరలోనే తిరిగి మన ముందుకు వస్తారని అనుకున్నానని కానీ ఇలా జరుగుతుందని ఊహించలేదన్నారు. గోపినాథ్ మృతితో మంచి మిత్రుడని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన మృతి పార్టీకి, హైదరాబాద్ జిల్లా ప్రజలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని నామ ఆకాంక్షించారు.

## కలెక్షన్ ఫుల్ పార్కింగ్ ప్లేస్ నిల్

### రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు పార్కింగ్ కష్టాలు

### రామయ్య కాస్త కనికరించవయ్యా అంటున్న రామ భక్తులు.

భద్రాచలం టౌన్, జూన్ 8(ప్రజాజ్యోతి):

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఎక్కువ శాతం భద్రాచలం వచ్చే భక్తులు



రాముడి దర్శనం అనంతరం పర్ణశాల, పాపికొండలు, మారేడుమిల్లి లాంటి ప్రదేశాలు కూడా చూడటానికి ప్లాన్ చేసుకొని వస్తూ ఉంటారు. దీంతో చాలామంది సొంత వాహనం వాడితే మరి కొంతమంది ప్రైవేట్ ట్రావెల్స్ బుక్ చేసుకుని వస్తూ ఉంటారు. ఇక్కడ సమస్యల్ల పార్కింగ్ ఆలయానికి మూడు దిక్కులు ఆసీలు వసూలు చేస్తున్నారు. అయితే గ్రామపంచాయతీ వారు నిర్ణయించిన ధరలు కాకుండా తమ ఇష్టానుసారంగా భక్తుల నుండి ముక్కు పిండి మరి చిన్న కారుకు 50రూ తీసుకోవలసిన కారుకి 100 రూపాయలు. 100రూ తీసుకోవలసిన పెద్దకారుకి 150 రూపాయలు వసూల్ చేస్తున్నారు. ఏమన్నా అంటే దురుసు ప్రవర్తన చేసేది ఏమీ లేక అంత దూరం నుంచి వచ్చాము కాబట్టి తప్పదు అని భక్తులు వాపోతున్నారు. ఆలయం చుట్టుపక్కల పార్కింగ్ ప్లేస్ చాలక రోడ్ల పైన పార్కింగ్ చేస్తున్నారు. దీంతో సామాన్య భక్తులు నడవడానికి కూడా వీలు లేని పరిస్థితి నెలకొంది. చుట్టుపక్కల రోజు వారి పనులకు వెళ్లే భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున భద్రాచలం దర్శనానికి వచ్చే రామ భక్తులకు సరైన పార్కింగ్ సదుపాయం దేవస్థానం వారు ఏర్పాటు చేయాలని రామభక్తులు కోరుకుంటున్నారు.



## భద్రాచలం సమస్యలను ప్రజా ప్రతినిధులు విస్మరిస్తున్నరు

### కరకట్ట పనులు వేగంగా పూర్తి చేయాలి

### అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాచలం టౌన్, జూన్ 8(ప్రజాజ్యోతి):

భద్రాచలం సమస్యలను విస్మరిస్తున్న ప్రజా ప్రతినిధులు ఎంపీ, మంత్రులు, యంమ్మెల్యే లు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించ్చారు. భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్



కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనుల జాప్యం తో మరోసారి భద్రాచలం పట్టణ ప్రజలకు ముంపు భయం పట్టుకున్నదని. వెంటనే కరకట్ట పనులకు కావలసిన నిధులను కేటాయించి పనులను వేగవంతం చేయడంతో పాటు పట్టణ వ్యాప్తంగా ఉన్న స్లూ ఈజ్ ల మరమ్మతులు చేపట్టి భద్రాచలం పట్టణాన్ని గోదారి ముంపు నుండి కాపాడాలని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చంద్రరావు భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశానికి మచ్చ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరటం లేదని ప్రతి సంక్షేమ పథకంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అత్యంత గందరగోళంగా తయారైందని అధికారులు ప్రకటించిన పేర్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న పేర్లకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని ఎవరిష్టం వచ్చినట్టు వారు లబ్ధిదారుల పేర్లు ప్రకటిస్తూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ పార్టీల జోక్యాన్ని సహించేది లేదని అధికారులు చిత్తశుద్ధితో సర్వే నిర్వహించి అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మచ్చ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హడావుడిగా శంకుస్థాపన చేసిన కర్కట పనులను నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న తుమ్మల పొంగి రెడ్డి నిధులు మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకోవటం తప్ప ఇష్టంగా కరకట్ట నిర్మాణానికి ఎంత నిధులు అవుతాయో కనీస అంచనా కూడా వేయటం లేదని అన్నారు. ఇరిగేషన్ అధికారులు అంచనా ప్రకారం కరకట్ట నిర్మాణానికి 100 కోట్లు ఖర్చు అవుతాయని నివేదికిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం 30 కోట్ల అంచనా తోనే పనులు చేస్తుందని దాని ఫలితంగా మరోసారి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ కూనవరం రోడ్డు శాంతినగర్ రామాలయ పరిసర ప్రాంతాలు ముంపుకి గురికాక తప్పదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మంత్రులు జోక్యం చేసుకొని కరకట్ట నిర్మాణానికి కావలసిన విధులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా స్థానిక సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని సర్వేల సందర్భంగా వచ్చిన సమస్యలపై దశల వారి ఉద్యమాలకు పార్టీ శ్రీకారం చుడుతుందని అన్నారు. ఈ సమావేశం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు,సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు,పారేలి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ఉస్తెల జ్యోతి కొలకాని రమేష్ ధనకొండ రాఘవయ్య కుంజా శ్రీనివాస్ కొరాడా శ్రీనివాస్ సంద్ర భూపేంద్ర ఎస్ అజయ్ కుమార్ అంబుజీరత్నం, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు

## నేత్రదానం చేసిన వనమారెడ్డి భారతికి నివాళులు

సత్తుపల్లి జూన్08(ప్రజా జ్యోతి).

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వనమారెడ్డి చెంచు రెడ్డి సతీమణి భారతి ఇటీవల మృతిచెందగా వారి నేత్రాలను లయన్స్ క్లబ్ సత్తుపల్లి ద్వారా ఖమ్మం నేత్రనిధికి దానం చేసారు. ఈ సందర్భంగా ఆదివారం సత్తుపల్లిలో జరిగిన భారతి సంతాప



కార్యక్రమంలో టి ఎస్ గ్రే ఖమ్మం జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య,రాష్ట్ర కార్యదర్శి పి.శరత్ బాబు పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రదానం చేయడం ద్వారా భారతి మరో ఇద్దరికి కంటి చూపు ప్రసాదించి తన జీవితాన్ని సార్ధకం చేసుకున్నారని అన్నారు. మన సంఘం ద్వారా నేత్రదానం,అవయవ దానాలను చేసే దాతలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ సంతాప కార్యక్రమంలో టి ఎస్ గ్రే సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్,సంఘ నాయకులు రామిశెట్టి సుబ్బారావు,డి.కృష్ణయ్య, ప్రకాశరావు,మురళి, బోడేపూడి బాబు,దాసరి వెంకట్రామిరెడ్డి, పూర్ణచంద్రరావు, మధుసూదన రాజు తదితరాలు పాల్గొన్నారు.

## కోటమర్తి అక్కమ్మ మృతికి మట్టా నివాళి

సత్తుపల్లి జూన్08(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన కోటమర్తి అక్కమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినారు. విషయం



తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. మృతి కి గల కారణాలు తెలుసుకొనికుటుంబ సభ్యులకు సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు,కోటమర్తి రమేష్, గాదె చెన్నారావు తదితరులు ఉన్నారు.

## తొలకరి ఆరంభం మృగశిర కార్తె ప్రారంభం

### మృగశిర కార్తె తో చేపలకు ఎగబడ్డ జనం

### రోజువారి అమ్మకం ధర 150 మృగశిర కార్తె అవ్వడం వలన కేజీ చేపల ధర 200 రూపాయలు

టేకులపల్లి,జూన్08,ప్రజాజ్యోతి : మృగశిర కార్తెకు ఎలాగైనా చేపలు తినాలి అనేది నానుడి చరిత్ర ఆదివారం మృగశిర కార్తె ప్రారంభం కావడంతో టేకులపల్లి





మండలంలోని పలు గ్రామాలలో చెరువులు, వాగులు పై చేపల కోసం జనం ఎగబడ్డారు. ఉదయం 5 గంటల నుండి వివిధ ప్రాంతాల నుండి ఆటోలలో, ట్రాలీల్లో ,బైకుల మీద చేపలను తీసుకువచ్చి రోడ్ల పై పోసి అమ్మకాలు జరుపుతున్నారు. ఒక్కొక్క రకం చేపలు రవ్వలు, బొచ్చలు, కొర్రమేను, పాము చేపలు, రొయ్యలు ఇలా ఒక్కోరకం కేజీ 200 నుండి 250 వరకు విక్రయాలు జరుపుతున్నారు. ధర ఎంతైనా పర్వాలేదు కానీ మృగశిర కార్తె రోజు మాత్రం చేప ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లు జనం చేపల కోసం ఎగబడుతున్నారు. రోజువారీగా 150 ఉండే ధర ఒక్కసారిగా 50 నుండి 100రూపాయలు పెంచి అమ్ముతున్నారు. మృగశిర కార్తెను మాత్రం జనాలు చేపల సందడితో ఘనంగా నిర్వహించుకుంటున్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఇల్లందు, జూన్ 8, ప్రజాజ్యోతి:

పట్టణంలోని మార్గదర్శిని స్కూల్ లో 2001-02 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివి 23 సంవత్సరాలు పూర్తిచేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం ఏర్పాటు చేశారు. గతంలో వారు చదువుకున్న రోజులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగ, ఉపాధి, కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. అలాగే వారికి విద్య నేర్పిన గురువులను శాలువా, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ముందుగా తమతో పాటు విద్యనభ్యసించి మృతి చెందిన స్నేహితులకు ఆత్మ శాంతి కోసం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్, మార్గదర్శిని గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు బాలగాని గోపికృష్ణ, సతీష్, రాము, శ్రీనివాస్, సందీప్, సరస్వతి, స్రవంతి, నిర్మల, రమ, హైమావతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## మిరుగుతో మెరుగైన చేపల వ్యాపారం

### ఎగబడి కొంటున్న జనం

ఖానాపూర్ జూన్ 8( ప్రజా జ్యోతి )
ప్రతి సంవత్సరం జూన్ మాసంలో వచ్చే మిరుగు నాడు (మృగశిర కార్తె) చేపలు తింటే ఆరోగ్యం మెరుగుపడుతుందన్న ఆనవాయితీతో ఆదివారం నిర్మల్ జిల్లా తో పాటు





ఖానాపూర్ మార్కెట్లో చేపల కొనుగోళ్లకై జనాలు ఎగబడి నారు ప్రత్యేకంగా చేపలు తినాలన్న తలంపుతో మిరుగు మాసంలో తింటే ఆరోగ్యం మెరుగవుతుందని పూర్వీకులు చెప్పిన మాటల్ని తూచా తప్పకుండా ప్రతి ఏడు చేపలను వండుకొని తినడంతో పాటు చేప పిల్లల్ని ఆరోగ్యపరంగా ఉచితంగా మింగిస్తారు రుతుపవనాల ప్రవేశంతో వాతావరణం లో పలు మార్పులు రాగా ఈ ప్రభావం ఆరోగ్యం పై పడుతుందని దీంతో జనాలకు జలుబు దగ్గు శ్వాసకోశ సమస్యలు వస్తాయని చేపల్లో ఉండే ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్లు విటమిన్ డి వంటి పోషకాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి చేపల్లో ఉండే ప్రోటీన్లు మన శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి అన్నది దీంతో ఎముకలు దంతాలు బలపడ డానికి తోడ్పడతాయని పెద్దలతో పాటు వైద్య పరంగా వాతావరణ మార్పుల వల్ల వచ్చే ఈ సీజన్లో తప్పకుండా చేపలు తినాలన్న భావం ప్రజల్లో ఉంది దింతో మిరుగు (మృగశిర కార్తె )రోజు చేపల కోసం ఉదయం నుండి సాయంత్రం వరకు బారులు తీరి చేపలు కొనడం వల్ల ఈరోజు రేట్లను కూడా భారీగానే పెంచుతారు సాధారణ చేపలు వంద వంద యాభై రూపాయలు కిలో ఉండగా ఆదివారం మిరుగు కావడంతో 200 రూపాయలకు కిలోపైన అమ్మకాలు జరిగాయి అయినా అధిక ధరను లెక్కచేయకుండా ప్రజలు చేపలు కొనుక్కున్నారు నిజానికి మాంసకృతుల్లో చికెన్ మటన్ కన్నా, చేపల కన్నా రుచికరమైనది ఏది లేదని పైగా ధర కూడా తక్కువేనని ప్రజలు వ్యాఖ్యానించారు.

## ప్రధానమంత్రి మోడీ, బిజెపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ఇల్లందు, జూన్ 8, ప్రజాజ్యోతి:
ప్రధానమంత్రి మోడీతోనే అభివృద్ధి సాధ్యమని ఇల్లందు రూరల్ బిజెపి మండల అధ్యక్షుడు భట్టు రమేష్ అన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో అన్ని రాష్ట్రాలు అభివృద్ధిలో ముందజలో ఉన్నాయని పేర్కొన్నారు. మోడీ పాలన అనేది ఎంతో పారదర్శకంగా సాగుతుందన్నారు. 11 ఏళ్ల మోడీ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. అనంతరం సీనియర్ బిజెపి నాయకుడు పుణ్యానాయక్ మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి మోడీ 11 సంవత్సరాల నుండి చేసిన అభివృద్ధి గురించి ప్రతి కార్యకర్త ప్రజలకు వివరిస్తూ మోడీ అందించే పథకాల గురించి వివరించాలని పేర్కొన్నారు. ఉగ్రవాద రహిత దేశంగా చేసేందుకు మోడీ చర్యలు తీసుకుంటున్నారని ఉగ్రవాద స్థావరాలను ఎలా ధ్వంసం చేశారో ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు చూశాయని తెలిపారు. బిజెపి మహిళ పక్షపాతి పార్టీ అని కుల మతాల అతీతంగా పనిచేస్తుందని బీసీ కమిషన్ చట్టబద్ధత కల్పించామని కాంగ్రెస్ ప్రభుత్వానికి బిజెపి ప్రభుత్వానికి నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందని, బిజెపి ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆదరిస్తున్నారన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ముగిసిన ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు

మొదటిపేజీ తరువాయి..

తీసుకొచ్చిన మాగంటి భౌతిక కాయానికి రాయదుర్గంలోని మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలో పాల్గొన్న కేటీఆర్, హరీశ్‌రావు పాడె మోశారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన అంతిమ సంస్కారాల్లో తండ్రి చితికి కుమారుడు వాత్సల్య నిప్పటించారు.



కుటుంబసభ్యులు, బంధువులు, పార్టీ నేతలు, కార్యకర్తల అశ్రునయనాల మధ్య మాగంటికి తుది వీడ్కోలు పలికారు. ఈనెల 5న గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చేరిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తుదిశ్వాస విడిచారు. గుండెపోటుతో ఉదయం 5.45 నిమిషాలకు కన్నుమూశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి మూడుసార్లు గెలుపొందిన గోపీనాథ్ మరణ వార్తతో మాదాపూర్‌లోని స్వగృహానికి వచ్చిన ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు, కార్యకర్తలు గోపినాథ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

# ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ ప్రారంభం

### చిన్నారుల భవిష్యత్తుకు మంచి పాఠశాలను ఎంచుకోవాలి: మెదక్ అదనపు కలెక్టర్ మెంచు నగేష్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 08(ప్రజాజ్యోతి):
చిన్నారుల ఉజ్వలమైన భవిష్యత్తుకు మంచి పునాది చిన్ననాడే పడాలని అప్పుడే వారు జీవితంలో అనుకున్నది సాధించగలుగుతారని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన ఫస్ట్ క్రై కామ్ ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను ఓ ఉద్యోగిగా మాట్లాడితే 0-5 చిన్నారులను తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు పంపించమని చెబుతానన్నారు.
అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకునేలా తమ చిన్నారులను రూపుదిద్దేందుకు తల్లిదండ్రులు పోటీ పడుతున్నారని అన్నారు. అలాంటి సందర్భాల్లోనే అనేక ప్రీ ప్రైమరీ, ప్లే పాఠశాలలు వస్తున్నాయని అందులో భాగంగానే సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ



స్కూల్ చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందనే నమ్మకం తనకుందన్నారు. చిన్నారులకు చిన్నతనంలోనే సమాజం పట్ల గౌరవం, బాధ్యతను తెలిపితే భవిష్యత్తులో వారు క్రమశిక్షణ గల పౌరులుగా రూపుదిద్దబడి అనుకున్నది సాధిస్తారన్నారు. ఇంటెల్లిటోట్స్ ప్రీ స్కూల్ను సూర్యాపేట పట్టన, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెంచు రమేష్, మద్ది చంద్రయ్య, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, కనకమల్లు, అకాడమిక్ స్కూల్ మేనేజర్ కళ్యాణి, పాఠశాల డైరెక్టర్ బాలక్రిష్ణ, కరస్పాండెంట్ నామాల గురుమూర్తి,ఎఎస్ఐ భిక్షం,మాదగాని వెంకన్న, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెంచ్ ఓపెన్ విజేతగా అల్కరాజ్!

మొదటిపేజీ తరువాయి..

రెండు సెట్లు గెలిచిన తర్వాత సిన్నర్ వరుసగా 39 గ్రాండ్‌స్లామ్ మ్యాచ్‌లలో గెలుపొందగా, ఈసారి ఆ విజయపరంపరకు అల్కరాజ్ బ్రేక్ వేశాడు.మ్యాచ్‌లో నాలుగో సెట్ అత్యంత కీలకంగా మారింది. ఈ సెట్‌లో సిన్నర్ మూడు ఛాంపియన్‌షిప్ పాయింట్లను దక్కించుకున్నప్పటికీ, అల్కరాజ్ వాటిని కాపాడుకుని సెట్‌ను టైబ్రేక్‌కు తీసుకెళ్లి గెలిచాడు. ఇక నిర్ణయాత్మక ఐదో సెట్‌లో ఇరువురు ఆటగాళ్లు హెూరాహెూరీగా తలపడ్డారు. సిన్నర్ 6-5 ఆధిక్యంలో ఉన్న సమయంలో అల్కరాజ్ 12వ గేమ్‌లో ఒత్తిడిని జయించి టైబ్రేక్‌కు దారితీశాడు. ఆపై ఫస్ట్-టు-10 టైబ్రేక్‌ను 10-2 తేడాతో సునాయాసంగా గెలుచుకుని టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. అల్కరాజ్ ఆడిన అద్భుతమైన షాట్లతో మ్యాచ్ ముగిసింది.ఈ విజయంతో అల్కరాజ్ వరుసగా రెండోసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. అంతేకాకుండా 22 సంవత్సరాల 34 రోజుల వయసులో ఐదు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన మూడో పిన్న వయస్కుడిగా ఓపెన్ ఎరాలో రికార్డు సృష్టించాడు. ఇక, అల్కరాజ్ విజయంపై టెన్నిస్ ప్రపంచం ప్రశంసల వర్షం కురిపించింది. రాఫెల్ నాదల్, బిల్లీ జీన్ కింగ్ వంటి దిగ్గజాలు అభినందనలు తెలిపారు. కాగా, ఈ పరాజయంతో సిన్నర్ తన నాలుగో గ్రాండ్‌స్లామ్ టైటిల్, వరుసగా మూడో మేజర్ టైటిల్ గెలిచే అవకాశాన్ని కోల్పోయాడు.



## రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడులు

మొదటిపేజీ తరువాయి..

రోసావియత్సియా తెలిపింది. మరోవైపు రాత్రి సమయంలో మాస్కో వైపు దూసుకు వస్తున్న డ్రోన్లలో తొమ్మిదింటిని రష్యా వాయు సేన కూల్చివేసిందని మేయర్ సెర్గెల్ సొబ్యానిన్ తెలిపారు. డ్రోన్ల శిథిలాలు పడే చోటికి అత్యవసర



సేవల వాహనాలను పంపించినట్టు చెప్పారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగలేదని చెప్పారు. తులా రీజియన్‌లో ఉన్న అజోట్ రసాయనాల కర్మాగారంపై కూడా ఉక్రెయిన్ డ్రోన్ దాడి చేసింది. ఈ కారణంగా కొద్ది సేపు మంటలు వ్యాపించాయి. ఇద్దరు గాయపడ్డారు. కులుగ రీజియన్‌లో ఏడు ఉక్రెయిన్ డ్రోన్లను ధ్వంసం చేసినట్టు అక్కడి గవర్నర్ తెలిపారు. ఇవన్నీ మాస్కో నగరానికి సమీపంలో ఉన్న రీజియన్లు కావడం గమనార్హం. ఈ దాడులపై ఉక్రెయిన్ ఇంతవరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

## ఉజ్వల యోజన ద్వారా అనేక ఇళ్లకు ఫ్రీ సిలిండర్స్



మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాలు, మన నారీ శక్తిని శక్తివంతం చేయడంపై దృష్టి సారించాయి. ఉజ్వల యోజన ద్వారా అనేక ఇళ్లకు ఫ్రీ సిలిండర్స్ అందాయి. ముద్రా రుణాలు లక్షలాది మంది మహిళా వ్యవస్థాపకులు తమ కలలను సాకారం చేసుకోవడానికి వీలు కల్పించాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో మహిళల పేరుతో ఇళ్ళు.. బేటీ బచావో బేటీ పఢావో ఆడపిల్లలను రక్షించడానికి జాతీయ ఉద్యమాన్ని రగిలించింది. మన తల్లులు, సోదరీమణులు, కుమార్తెలు ప్రతి అడుగులోనూ



ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన సమయాలను చూశారు. కానీ నేడు వారు అభివృద్ధి చెందిన భారతదేశ సంకల్పంలో చురుకుగా పాల్గొనడమే కాకుండా, విద్య నుంచి వ్యాపారం వరకు ప్రతి రంగంలోనూ ఉదాహరణలుగా నిలుస్తున్నారు. గత 11 సంవత్సరాలలో మన నారీ శక్తి విజయాలు దేశ ప్రజలను గర్వపడేలా చేస్తాయి' అంటూ ఆయన ట్వీట్ చేసి ఓ వీడియోను నెటిజన్లతో పంచుకున్నారు.బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు మహిళలకు సాధికారత కల్పించడానికి ఎన్డీఏ ప్రభుత్వం జీవితచక్ర ఆధారిత వ్యూహాన్ని అవలంబించింది, చట్టపరమైన రక్షణలు, సామాజిక పథకాలు, ఆర్థిక ప్రాప్యత, విద్యను మిళితం చేసింది. బేటీ బచావో బేటీ పఢావో, మిషన్ శక్తి, నారీ శక్తి వందన్ అధినియం వంటి కార్యక్రమాలు మహిళలు ఎదగడానికి, నాయకత్వం వహించడానికి అనుకూలమైన వాతావరణాలను సృష్టించాయి. నేడు మహిళలు పాలన, రక్షణ, వ్యవస్థాపకతలో మాత్రమే పాల్గొనడం లేదు.. వారు దానిని నడిపిస్తున్నారు.మహిళా సాధికారతకు కీలకమైన అంశం ఆరోగ్యం. రూ. 1.81 లక్షల కోట్లతో కూడిన మిషన్ పోషన్ 2.0. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, కౌమారదశ బాలికలు, పిల్లలకు పోషకాహారం, ఆరోగ్యాన్ని సమగ్రపరిచింది. పోషన్ ట్రాకర్ వంటి డిజిటల్ ఆవిష్కరణలతో, ప్రభుత్వం పోషకాహార లోపాన్ని పరిష్కరించడంలో రియల్ టైం ట్రాకింగ్ పర్యవేక్షిస్తుంది. మెరుగైన ప్రారంభ విద్య, సంరక్షణను అందించడానికి సాక్ష్యం అంగన్‌వాడీ కార్యక్రమం కింద వేలాది అంగన్‌వాడీ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేశారు. జనని సురక్ష యోజన, సుమాన్, జనని శిశు సురక్ష కార్యక్రమం వంటి కార్యక్రమాలు లక్షలాది మంది మహిళలు నాణ్యమైన ప్రసూతి, నవజాత శిశువుల సంరక్షణను పొందడంలో సహాయపడ్డాయి, ముఖ్యంగా గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాలలో పారిశుధ్యం, గృహనిర్మాణం, పరిశుభ్రమైన శక్తి స్వచ్ఛ భారత్ మిషన్ కింద 12 కోట్లకుపైగా మరుగుదొడ్లను నిర్మించడం.. జల్ జీవన్ మిషన్ కింద 15.6 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటి కనెక్షన్లను నిర్ధారించడం వరకు, గతంలో మహిళల గౌరవం, భద్రతను హరించే రోజువారీ సవాళ్లను మోదీ ప్రభుత్వం పరిష్కరించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గ్రామీణ ద్వారా, 2.75 కోట్ల మంది లబ్ధిదారులలో 73 శాతం మంది మహిళలే. ఉజ్వల యోజన 10 కోట్లకు పైగా %ఖ్రా+% కనెక్షన్లను అందించింది, పొగతో కూడిన వంటశాలల ఆరోగ్య ప్రమాదాల నుంచి మహిళలను విముక్తి చేసింది. వారి కుటుంబాలకు ఆరోగ్యకరమైన ఎంపికలు చేసుకోవడానికి వారికి అధికారం ఇచ్చింది.పాఠశాలల్లో బాలికల నమోదు గణనీయంగా పెరిగింది. జనన సమయంలో లింగ నిష్పత్తి కూడా 2014-15లో 918 నుంచి 2023-24లో 930కి మెరుగుపడింది. ఇటీవల దశాబ్దం పూర్తి చేసుకున్న సుకన్య సమృద్ధి యోజన 4.2 కోట్లకు పైగా కుటుంబాలు తమ కుమార్తెల భవిష్యత్తును సురక్షితంగా ఉంచడంలో సహాయపడింది. ప్రధాన మంత్రి ముద్ర యోజన వంటి పథకాల ద్వారా ఆర్థిక సాధికారత గణనీయమైన పురోగతిని సాధించింది. ఇక్కడ 52 కోట్లకు పైగా రుణ ఖాతాలలో 68 శాతం మహిళలకు మంజూరు చేయబడ్డాయి. స్టాండ్-అప్ ఇండియా కింద, మంజూరు చేయబడిన రుణాలలో 83 శాతం మహిళా వ్యవస్థాపకులకు చేరాయి. అదే సమయంలో, దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, లఖ్పతి దీదీ చొరవ ద్వారా 1.48 కోట్లకు పైగా గ్రామీణ మహిళలు సంవత్సరానికి కనీసం రూ. 1 లక్ష సంపాదించడానికి వీలు కల్పించింది. మహిళల భద్రత, చట్టపరమైన హక్కులు, మిషన్ శక్తి కార్యక్రమం వన్ స్టాప్ సెంటర్లు, మహిళా హెల్ప్‌లైన్‌లు, కార్యాలయ వేధింపుల ఫిర్యాదుల కోసం షీ-బాక్స్ డిజిటల్ ప్లాట్‌ఫామ్ ద్వారా మహిళల భద్రతను నిర్ధారిస్తుంది. ఈ సేవల ద్వారా 10 లక్షలకు పైగా మహిళలు సహాయం పొందారు. చట్టపరమైన సంస్కరణలు మహిళలకు బలమైన రక్షణ, హక్కులను కూడా ఇచ్చాయి. ఆర్టికల్ 35%ూ% రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో ట్రిపుల్ తలాక్ రద్దు, చట్టబద్ధమైన వివాహ వయస్సును 21 సంవత్సరాలకు పెంచడం, 26 వారాల ప్రసూతి సెలవు, సమాన ఆస్తి హక్కులు అన్నీ మహిళలకు చట్టబద్ధంగా, సామాజికంగా సాధికారత కల్పించే మైలురాయి మార్పులు తీసుకొచ్చాం. రక్షణ, విజ్ఞాన శాస్త్రంలో కూడా మహిళలు అనేక విజయాలు సాధించారు. సాయుధ దళాలలో శాశ్వత కమిషన్లు, సైనిక్ పాఠశాలల్లో ప్రవేశాలు, మహిళా %చీణూ% క్యాడెట్ల మొదటి బ్యాచ్ గ్రాడ్యుయేషన్‌తో, రక్షణ రంగం మహిళలకు విస్తృతంగా అవకాశాలు తెచ్చిపెట్టాయి. సైన్స్‌లో, చంద్రయాన్-3 మిషన్‌లో భారతీయ మహిళలు ముందంజలో ఉన్నారు. %ూజువీ% రంగాలలో మహిళా గ్రాడ్యుయేట్లలో దేశం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ముందుంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లను రిజర్వ్ చేసే నారీ శక్తి వందన్ అధినియం, రాజకీయ సాధికారత కోసం ఒక కొత్త రాజ్యాంగ యుగాన్ని సూచిస్తుంది.

## కాళేశ్వరంపై విచారణ..

మొదటిపేజీ తరువాయి..

నేడు హాజరు కానున్నారు. హైదరాబాద్లోని బీఆర్కే భవన్లో ఉన్న కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ముందుకు ఉదయం 11 గంటలకు హరీశ్రావు, రానున్నారు. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగిన, అన్నారం. సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది విచారణ



కమిషను నియమించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు పలువురు అధికారులు, విశ్రాంత అధికారులను విచారించిన కమిషన్ నాటి ప్రభుత్వంలో కీలకమైన కేసీఆర్, హరీశ్రావు, ఈటల రాజేందర్లను విచారణకు హాజరు కావాలని ఇటీవల నోటీసులు జారీ చేసింది. తాజాగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ను కమిషన్ విచారించింది. 11న మాజీ సీఎం కేసీఆర్ హాజరు కావాల్సి ఉంది. సోమవారం హరీశ్రావు విచారణకు హాజరుకానున్న నేపథ్యంలో కమిషన్ కార్యాలయం ప్రాంతంలో బందోబస్తు పటిష్టం చేశారు.

## హైదరాబాద్‌కు చేరుకున్న ప్రభాకర్ రావు

మొదటిపేజీ తరువాయి..

హాజరయ్యే అవకాశం సైతం ఉంది.లుకౌట్ నోటీసులు ఉండటంతో విచారణ అధికారులకు సమాచారం అదింది. క్లియరెన్స్ రావడంతో ఇమ్మిగ్రేషన్ ప్రాసెస్ చేశారు. 15 నెలల తర్వాత స్వదేశానికి తిరిగొచ్చారు ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు. అమెరికా నుంచి రావడానికి అవసరమైన ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్ జారీ కావడంతో ఆయన హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. గత ఏడాది మార్చి 10న ప్రభాకర్ రావుపై ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు కాగా, మార్చి 11న అమెరికాకు వెళ్లి, ఇన్ని రోజులు అక్కడే ఉన్నారు.కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రభాకర్ రావు పాస్‌పోర్టు రద్దు చేసింది. అతడు భారత్‌కు తిరిగొచ్చేందుకు ట్రావెల్ డాక్యుమెంట్ జారీ, లేక పాస్ పోర్ట్ తిరిగివ్వాలని కోర్టు ఆదేశించింది. ప్రభాకర్ రావు దాఖలు చేసుకున్న పిటిషన్‌ను జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ బి.వి నాగరత్నల బెంచ్ విచారించింది. పాస్‌పోర్టు లేక సంబంధిత అనుమతి పత్రం అందిన 3 రోజుల్లో భారత్‌కు తిరిగి వస్తానని ప్రభాకర్ రావు కోర్టుకు రాతపూర్వక హామీ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఆగస్టు 5కు వాయిదా వేశారు.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967